


# సూర్య

నేటి దినపత్రిక
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సోమవారం | 5 జనవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 76
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - హేమంతరుతువు, పుష్య మాసం బహుళ పక్షం విదియ మ.12.50, పుష్యమి సా.4.45, వర్జ్యం తె.5.15 నుండి 5.55 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.27 నుంచి 1.11 వరకు తిరిగి మ.2.39 నుంచి 3.23 వరకు

## ఉత్తరాంధ్ర దశ - దిశ
# మారబోతోంది

- భోగాపురం తొలి విమాన రాకపై సీఎం చంద్రబాబు
- ఈ ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుంది
- అన్ని విధాలా సహకరించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు
- సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసిన సిఎం
- జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందన్న లోకేష్

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయంలో తొలి విమానం ప్రయోగాత్మక ల్యాం డింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసుకున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరిన విమానం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ కావడం తెలిసిందే.
ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం తొలి వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతమైన సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. రాష్ట్ర విమానయాన రంగంలో నేడు ఒక కొత్త మైలురాయి అని, ఇది ప్రాంతీయ అనుసంధానతను బలోపేతం చేయడమే కాకుండా, ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.



2లో



# ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్
- ఢిల్లీ నుంచి భోగాపురం వచ్చిన ఎయిరిండియా వ్యాలిడేషన్ ఫ్లైట్
- విమానంలో వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- జూన్‌లో విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపిన జీఎంఆర్

తొలి విమానం రన్‌వేపైకి రయ్‌మంటూ వచ్చింది. ఇది అడుగుపెట్టిన ఆరు నెలల్లో ప్రయాణికుల కోసం లోహ విహంగాలు రెక్కలు కట్టుకుని వాలనున్నాయి. కూటమి ప్రభుత్వ కృషితో నిర్దేశిత గడువుకన్నా ముందే భోగాపురం నుంచి విమానయానం అందుబాటులోకి రానుంది. నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది.



3లో

## వెనెజువెలా అయిపోయింది నెక్స్ట్ మీరే

- కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్!
- మెక్సికో, క్యూబాలపై కూడా బెదిరింపులకు దిగుతున్న అమెరికా
- అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోన్న ట్రంప్ గవర్నమెంట్



6లో

## ఫిబ్రవరి 3 వరకు స్టార్‌లింక్ ఉచిత ఇంటర్నెట్

- వెనెజువెలా ప్రజలకు మద్దతు ప్రకటించిన మస్క్
- మదురో చేతికి బేడీల వీడియో వైరల్

పాలనాపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వెనెజువెలా ప్రజలకు అపర కుబేరుడు ఎలాన్ మస్క్ నైతిక మద్దతును ప్రకటించారు.




6లో

## దివ్యాంగుల సంక్షేమానికి
# కూటమి అంకితం

- ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలో భర్తీ
- దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు
- దివ్యాంగ విద్యార్థులకు లాప్ ట్యాప్‌లు పంపిణీ చేసిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు.




2లో

## ఉద్యోగుల హక్కుల పరిరక్షణే
# మా ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు
- దేశానికి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ
- రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

కూటమి ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు.



2లో

## రెండు రోజుల్లో పూర్తిస్థాయి
# నివేదిక ఇవ్వండి

అగ్ని ప్రమాద ఘటనపై హోం మంత్రి అనిత



2లో

రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన పై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక అందజేయాలని హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను అదేశించారు. ఆదివారం ఉదయం ఎ పి ఎస్ ఇ జడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హోం మంత్రి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించారు. హోం మంత్రి అనిత ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## సంక్రాంతికి ట్రావెల్స్ టికెట్
# దోపిడీ షురూ

- ఊరెళ్లాలంటే కేవలం ప్రయాణానికే రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు ఖర్చు
- పండుగ పూట సామాన్యుడిపై టికెట్ ధరలు పెను భారం
- జేబుకు భారీ కన్నం.. ఊరెళ్లాలంటే ఇక గుండె గుభేల్
- హైదరాబాద్ - విజయవాడ టికెట్ రేట్ల ఒక్కసారిగా పెంపు

తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైలు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు దొరకని విషయం తెలుసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఒక్క సారిగా అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. సంక్రాంతి తెలుగువారికి అతిపెద్ద పండుగ అన్నది తెలిసిందే. నగరాల్లో బతుకుదెరువు కోసం స్థిరపడిన లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊర్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యే సమయం ఇది.



వివరాలు-2లో

## దేశంలో ట్రూ డౌన్‌తో
# చరిత్ర సృష్టించిన కూటమి

- ప్రజలపై ట్రూ అప్ చార్జీల భారం పడకుండా దాదాపు రూ. 4,500 కోట్లు భరిస్తున్న ప్రభుత్వం
- ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్‌కు రూ. 13 పైసలు తగ్గింపు
- డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరిస్తూ... ట్రూ అప్ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని ఏపీఈఆర్సీకి ప్రభుత్వం లేఖ
- ట్రూ అప్ ఛార్జీల పేరుతో రూ.32 వేల కోట్ల విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచిన నాటి ప్రభుత్వం

పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు, గృహ వినియోగదారులపై నూతన సంవత్సరంలో విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు ఒ భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు.. విద్యుత్ రంగంలో తీసుకుంటున్న సంస్కరణలలో భాగంగా.. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ప్రజలపై పడుతున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని భరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది.



2లో

## ఛత్తీస్ గఢ్‌లో భారీ
# ఎన్ కౌంటర్



6లో

### 12 మంది మావోలు మృతి

ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో..12 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టులు ఎదురుపడ్డి కాల్పులు జరిపారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పుల్లో మరణించిన వారిలో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు.




# అవయవాల దాన జీవన్మృతుల కుటుంబ త్యాగాలు స్ఫూర్తిదాయకం

● రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయాన్ని అందచేయాలి ● సీఎం చంద్రబాబుకు మంత్రి సత్యకుమార్ విజ్ఞప్తి ● 2025లో రికార్డు స్థాయిలో 301 అవయవాల సేకరణ ● వీటిని ఇచ్చిన వారిలో 69 మంది పురుషులు, 24 మంది మహిళలు ● ఆదర్శంగా కర్నూలు బాలుడి తలిదండ్రులు



ఏపీ సూర్య ప్రధాన ప్రతినిధి : అవయవాలను దానంచేసిన జీవన్మృతుల కుటుంబాల త్యాగాన్ని గుర్తిస్తూ లక్ష రూపాయల చొప్పున అందచేయాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్ చంద్రబాబును విజ్ఞప్తిచేశారు. దీనివల్ల బాధిత కుటుంబాలకు కాసైనా సాంత్వన చేకూరడమే కాకుండా అవయవ దానాలను మరింత ప్రోత్సహించినట్లవుతుందని వెల్లడించారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ తరఫున ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపారు. ఇప్పటికే మంత్రి శ్రీ సత్యకుమార్ చూపిన చొరవతో ప్రభుత్వ లాంఛనాలతో దాతల దహన సంస్కారాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం 8.8.2024న జారీచేసిన జీఓ 95 అనుసరించి స్థానిక జిల్లా కలెక్టర్ జాయింటు కలెక్టర్, డీఆర్ఓ ఇతర సీనియర్ అధికారుల్లో ఒకరు దాత దహన సంస్కార కార్యక్రమానికి హాజరవుతున్నారు. అంతేకాకుండా జీవన్ దాన్ తరఫున రూ 10వేలు నగదు ఆర్థిక సాయాన్ని దాత కుటుంబానికి అందచేస్తున్నారు.

**గతంలో ఎన్నడూలేని విధంగా 93 మంది నుంచి 301 అవయవాల సేకరణ**

కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన అనంతరం అవయవదానాలు పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూలేనివిధంగా కిందటేడు (2025) జనవరి నుంచి డిసెంబరు వరకు 93 మంది జీవన్మృతుల ద్వారా సేకరించిన అవయవాలను 301 మందికి అమర్చారు. తద్వారా వీరికి పునర్జన్మ లభించినట్లయింది. 2015లో 28 మంది మృతుల నుంచి సేకరించిన 91 అవయవాలను ఇతరులకు అమర్చారు. 2020లో ఇద్దరి నుంచి అవయవాలు, 2021లో 16 మంది నుంచి 67 చొప్పున సేకరించిన అవయవాలను అవసరమైన వారికి ట్రాన్స్ ప్లాంటేషన్ చేశారు. 2022 లో 26 మంది నుంచి 86, 2023లో 41 మంది నుంచి 126, 2024లో 66 మంది నుంచి సేకరించిన 210 అవయవాలను తీవ్ర అనారోగ్యంతో ఉన్న వారికి అమర్చారు.

**ఔదార్యం ఇతరులకు స్ఫూర్తి**

పుట్టెడు దుఃఖంలోనూ బాధిత కుటుంబాల వారు కనబరుస్తున్న ఔదార్యం ఇతరులకు స్ఫూర్తినిస్తోంది. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించి, అవయవ దానాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలోనే మంత్రి శ్రీ సత్యకుమార్ రూ లక్ష నగదు సాయాన్ని బాధిత కుటుంబాల వారికి అందచేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించారు. దాతల కుటుంబాల ఆర్థిక నేపథ్యాన్ని అనుసరించి ఒకరికి ప్రభుత్వం తాత్కాలిక ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తే కూడా బాగుంటుందని మంత్రి అభిప్రాయపడుతున్నారు.

**యువకులే అధికం!**

2020 నుంచి ఇప్పటి వరకు 244 మంది అవయవాలను దానంచేస్తే వీరిలో 69 మంది 30 ఏళ్లలోపు వారు ఉన్నారు. పదేళ్లలోపు వారు ఒకరు, 20 ఏళ్లలోపు వారు 21, 30 ఏళ్లలోపు వారు 47 మంది చొప్పున ఉన్నారు. అలాగే 40 ఏళ్లలోపు 40 మంది, 50 ఏళ్లలోపు 40మంది, ఆపై వయసు కలిగిన వారు 99 మంది చొప్పున ఉన్నారు. 244 మందిలో మహిళలు 69 మంది ఉన్నారు.

**ఐదుగురు జీవితాల్లో వెలుగులు నింపిన 15 ఏళ్ల బాలుడు**

కర్నూలు జిల్లా నన్నూరుకు చెందిన మద్దు కుషల్ వీర సాయికుమార్ (15) ఈనెల 02న జరిగిన ప్రమాదంలో తలలో తీవ్ర రక్తస్రావం జరగటంతో కిమ్స్ ఆస్పత్రికి తరలించారు. బాలుడిని రక్షించేందుకు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఆరోగ్యం క్షీణించటం తో బ్రెయిన్ డెడ్ అయినట్లు వైద్య బృందం ప్రకటించింది. కుటుంబ సభ్యుల అంగీకారంతో బాలుడి నుంచి నుంచి గుండె, ఊపిరితిత్తులు, లివర్, కిడ్నీలు సేకరించారు. జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ లిస్టును అనుసరించి గుండెను తిరుపతిలోని పద్మావతి చిల్డ్రన్ హాస్పిటల్ కు, ఒక కిడ్నీ కర్నూలులోని కిమ్స్ ఆస్పత్రికి, మరొక కిడ్నీను నెల్లూరులోని అపోలో ఆసుపత్రికి, లివర్ ను కర్నూల్లోని కిమ్స్ ఆస్పత్రికి, ఊపిరితిత్తులను పలు ఆసుపత్రులకు కేటాయించారు. దీనిపై రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ స్పందిస్తూ అవయవ దానానికి ముందుకు వచ్చిన బాలుడి కుటుంబ సభ్యుల స్ఫూర్తి ఆదర్శప్రాయమని కొనియాడారు.

**అత్యధికంగా కిడ్నీల దానం**

మొత్తం అవయవదానాల్లో కిడ్నీల వాటా అత్యధికంగా ఉంది. గత పదేళ్లలో జీవన్మృతుల నుంచి 703, దాతల నుంచి 3155 కిడ్నీలు సేకరించారు. కిడ్నీల తర్వాత లివర్ మార్పిడి అవయవదానంలో రెండవ స్థానంలో ఉంది జీవన్మృతుల నుండి 316, దాతల నుంచి 50, ఊపిరితిత్తులు 180 మంది నుంచి, గుండె 91 మంది నుంచి సేకరించారు.

# రెండు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వండి



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్ జనవరి 4 : రాంబిల్లి మండలం, అచ్యుతాపురం, ఎ పి ఎస్ ఇ జెడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన పై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక అందజేయాలని హోమ మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం ఎ పి ఎస్ ఇ జెడ్ లో ఎస్ వి ఎస్ కెమికల్ ఇండస్ట్రీస్ వద్ద అగ్ని ప్రమాద సంఘటన స్థలాన్ని హోం మంత్రి అనిత, ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ పరిశీలించారు. హోం మంత్రి అనిత ప్రమాదం ఎలా జరిగిందో కంపెనీ ప్రతినిధులను, అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాద సంఘటనపై కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కంపెనీలో పరిమితికి మించి కెమికల్ నిల్వ చేయడంపై కంపెనీ ప్రతినిధులను ప్రశ్నిస్తూ, ప్రమాదానికి గల కారణాలపై రెండు రోజుల్లో పూర్తిస్థాయినివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

# దివ్యాంగుల సంక్షమానికి కూటమి అంకితం

● ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులు త్వరలో భర్తీ ● దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకే ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ● దివ్యాంగ విద్యార్థులకు లాప్ ట్యాప్‌లు పంపిణీ చేసిన మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి



ప్రకాశం / ఒంగోలు, జనవరి 04 : దివ్యాంగుల సంక్షమానికి కూటమి ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక, దివ్యాంగుల సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. లూయిస్ బ్రెయిలీ 217వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కలెక్టరేట్లో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా కలెక్టరేట్ వద్ద ఉన్న బ్రెయిలీ విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కలెక్టరేట్లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ... బ్రెయిలీ స్ఫూర్తితో దృష్టిలోపం, ఇతర దివ్యాంగుల సంక్షమానికి తమ ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఇంద్రధనస్సు : లాంటి 7 వరాలను ఏకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కోసం ప్రకటించారన్నారు. ఆర్టీసీ బస్సులలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, స్థానిక సంస్థలు, ఇతర కార్పొరేషన్లలో దివ్యాంగులకు నామినేషన్ ప్రాతిపదికన ప్రాతినిధ్యం, ఆర్థిక సబ్సిడీ పథకాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర మైనార్టీలకు మాదిరిగానే దివ్యాంగులకు కూడా అందించడం, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, నైపుణ్య అభివృద్ధి పథకాలను దివ్యాంగులకు కూడా అందుబాటులోకి తేవడం, టిడ్కో వంటి బహుళ అంతస్తుల కలిగిన ప్రభుత్వ హౌసింగ్ పథకాలలో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ల కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజీతో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ఏపీ రెసిడెన్షియల్ కాలేజీల్లో చదువుకుంటున్న దివ్యాంగ విద్యార్థులకు అక్కడే భద్రత పెన్షన్ పంపిణీ చేసేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను మార్చి నెలాఖరులోగా భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేలా, సంక్షమ కార్యక్రమ ఫలాలను లబ్ధిదారులకు వేగంగా అందించేలా త్వరలోనే దివ్యాంగుల సంక్షమ శాఖ సహాయ సంచాలకుల పోస్టుల్లో ఒక జిల్లాలో చూపులేపం ఉన్న అధికారికి పోస్టింగ్ కూడా ఇస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో దివ్యాంగులకు ప్రత్యేక ఉపకరణాలను అందిస్తున్నామన్నారు. క్రీడల్లో రాణిస్తున్న దివ్యాంగులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. చూపులేపం ఉన్నప్పటికీ ఐటీఎల విశేష ప్రతిభ చూపిన క్రికెటర్లు కరుణ కుమారి, దీపికలను ఏకంగా ముఖ్యమంత్రి అభినందించి, ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. దివ్యాంగులను అవహేళన చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. జిల్లాలో దివ్యాంగుల కోసం హాస్టల్ను నిర్మించేందుకు అవసరమైన స్థలం కేటాయించాలని ఇప్పటికే కలెక్టర్ ను కోరినట్లు ఆయన చెప్పారు. విద్య, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ఉపయోగపడే యు.డి.ఐ.డి. కార్డులను దివ్యాంగులందరూ తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.దివ్యాంగుల సంక్షమ శాఖ ఆధ్వర్యంలో 8 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా మంత్రి చేతుల మీదుగా ల్యాప్ టాప్ లు పంపిణీ చేశారు. లూయిస్ బ్రెయిలీ క్యాలెండర్ ను, దివ్యాంగ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండరును కూడా ఈ కార్యక్రమంలో మంత్రి ఆవిష్కరించారు.

# ఉద్యోగుల హక్కుల పరిరక్షణే మా ప్రభుత్వ ధ్యేయం




● ప్రభుత్వ ఉద్యోగులే ప్రభుత్వానికి వారధులు ● దేశానికి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ● రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : కూటమి ప్రభుత్వం బీసీ ఉద్యోగులకు వెన్నుదన్నుగా ఉంటూ వారికి ఎంతో ప్రాముఖ్యాన్ని ఇస్తుందని రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. రాష్ట్ర బీసీ, చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్. సవిత స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ కు ఎస్. సవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ అనంతరం మంత్రి ఎస్. సవిత మాట్లాడుతూ దేశానికి మంచి సందేశం ఇచ్చేలా బీసీ, ఓబీసీ ఉద్యోగుల సదస్సు నిర్వహణ ఉందన్నారు. రాష్ట్ర ప్రజలందరూ బీసీ, ఓబీసీ ఉద్యోగుల రాష్ట్ర మహాసభ వైపు ఆశతో చూస్తున్నారని, ఒక బీసీ మంత్రిగా ఈ కార్యక్రమంలో పాల్గొనడం తనకు గర్వకారణమని తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేసిన బీసీ అసోసియేషన్ అధ్యక్షులు గుత్తుల వీరబ్రహ్మం, గౌరవ అధ్యక్షులు అప్పారావు సహా ఇతర బీసీ నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే ఆశయాలను రాష్ట్రంలో అమలు చేసిన తొలి నాయకుడు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని కొనియాడారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించి, వారు రాజకీయంగా, పారిశ్రామికంగా ఎదిగేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ ఒరవడిని కొనసాగిస్తూ బీసీ ఉద్యోగుల పక్షపాతి గా అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఉద్యోగుల భయాలకు తావులేకుండా ప్రశాంతంగా పనిచేసే పరిస్థితి ఉందని భరోసా ఇచ్చారు. బీసీ, ఓబీసీ ఉద్యోగుల అభివృద్ధికి విద్యే కీలకమని, డీఎస్సీ, సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లు, బీసీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల ఆధునికీకరణ ద్వారా ప్రభుత్వం మద్దతు ఇస్తోందని తెలిపారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో ఘనంగా నిర్వహించేలా ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. చట్టసభల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లపై తీర్మానం కేంద్రానికి పంపిన విషయాన్ని గుర్తు చేశారు. అమరావతి, పోలవరం, రాష్ట్ర సమగ్ర అభివృద్ధితో రాష్ట్ర భవిష్యత్తు ప్రభుత్వ కృషి చేస్తోందని మంత్రి ఎస్. సవిత పేర్కొన్నారు. రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ, దేశంలోనే తొలిసారిగా బీసీ, ఓబీసీ ఉద్యోగుల కోసం ప్రత్యేకంగా అమరావతిలో ఈ మహాసభ జరగడం చారిత్రాత్మకమని అన్నారు. గతంలో బీసీలపై జరిగిన అణచివేతకు ఈ సభ ధైర్యాన్ని ఇచ్చిందని, భవిష్యత్లో బీసీల వైపు చూడాలంటే భయపడేలా బీసీల రక్షణ కోసం ప్రత్యేక "బీసీ రక్షణ చట్టం" తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోందని తెలిపారు. బీసీలు కేవలం ఓటు బ్యాంకుగా కాకుండా అన్ని రంగాల్లో ఎదగాలని పిలుపునిచ్చారు. బీసీ ఉద్యోగులతో 26 జిల్లాల కమిటీలను వేయడం అభినందించాల్సిన విషయమన్నారు. గతంలో మాట్లాడితే చాలు అనేక కేసులు పెట్టి జైళ్లలో వేసారన్నారు. బీసీ ఉద్యోగులు ఒక మంచి వైతన్యంతో ముందుకు రావడం మంచి పరిణామమన్నారు. బీసీలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందన్నారు. ఏప్రిల్ 11 న మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర స్థాయిలో అమరావతిలో ఘనంగా నిర్వహించుకుందాం అని అన్నారు. ఒకప్పుడు బీసీలు అంటే ఓటర్లుగా మాత్రమే ఉండేవారు స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు వారిని ఓటర్లుగా కాకుండా రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించారు. సంక్షమ పథకాల్లో భాగస్వాముల్ని చేశారు. గతంలో నేను బీసీ సంక్షమ మంత్రిగా ఉన్నప్పుడు కూడా రాష్ట్రంలో అనేక సంక్షమ పథకాలకు రూపకల్పన చేశాం. విదేశీ విద్య లాంటి పథకాలు తీసుకొచ్చాం. కేంద్ర ప్రభుత్వం బీసీలకు అమలు చేస్తున్న పథకాలను గత జగన్ సర్కారు నిర్వీర్యం చేసిందని అన్నారు. ప్రస్తుతం ఈ పథకాలపై రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని, కేంద్రం బీసీల కోసం కేటాయించిన ప్రతి రూపాయిని సద్వినియోగం చేసుకుందామన్నారు. బీసీ ఉద్యోగుల సంఘం నేత గుత్తుల వీరబ్రహ్మం మాట్లాడుతూ, రాష్ట్రంలో అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్, రెగ్యులర్ విభాగాల్లో కలిపి 7 లక్షల మంది బీసీ ఉద్యోగులు ఉన్నారని తెలిపారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి ఏప్రిల్ 11 ను ప్రభుత్వ సెలవుగా ప్రకటించాలని, బీసీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు, క్రీమీలేయర్ తొలగింపు, బీసీ అట్రాసిటీ చట్టం అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ ముఖ్య కార్యదర్శి సత్యనారాయణ, బీసీ, ఓబీసీ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ కేదరేశ్వరరావు, జనరల్ సెక్రటరీ లు పి. శ్రీధర్, భూషణ్ రావు, ట్రెజరర్ వై. శంకర్ రావు, 26 జిల్లాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి ట్రావెల్స్ టికెట్ దోపిడీ షురూ

● ఊరెళ్లాలంటే కేవలం ప్రయాణానికే రూ. 15 వేల నుంచి రూ. 20 వేలు ఖర్చు ● పండుగ పూట సామాన్యుడిపై టికెట్ ధరలు పెను భారం ● జేబుకు భారీ కన్నం.. ఊరెళ్లాలంటే ఇక గుండె గుభేల్ ● హైదరాబాద్ - విజయవాడ టికెట్ రేట్లు ఒక్కసారిగా పెంపు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వేళ సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రైలు, ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు దొరకని విషయం తెలుసుకున్న ప్రైవేట్ ట్రావెల్స్ ఒక్క సారిగా అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. సంక్రాంతి తెలుగువారికి అతిపెద్ద పండుగ అన్నది తెలిసిందే. నగరాల్లో బతుకుదెరువు కోసం స్థిరపడిన లక్షలాది మంది ప్రజలు తమ సొంత ఊళ్లకు వెళ్లేందుకు సిద్ధమయ్యే సమయం ఇది. అయితే.. ఈ పండుగ ఆనందం కంటే ప్రయాణ కష్టాలే ప్రయాణికులను ఎక్కువగా కలవరపెడుతున్నాయి. నెల రోజుల ముందు నుండే టికెట్ల వేట మొదలు కాగా.. పరిస్థితి చూస్తుంటే సామాన్యుడికి సొంత ఊరు వెళ్లడం గగనంగా మారుతోంది.

**నెల ముందు రైల్వే రిజర్వేషన్లు పూర్తి**

సంక్రాంతి పండుగ అతి పెద్దది కావడంతో రైల్వే రిజర్వేషన్లు నెల రోజుల ముందే పూర్తయ్యాయి. ఈ విషయం తెలియక సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు వస్తున్న ప్రయాణికులకు విషయం తెలుసుకుని నిరాశే మిగులుతోంది. స్లీపర్ నుంచి ఫస్ట్ క్లాస్ ఏసీ వరకు ఏ ట్రైన్ చూసినా రిగ్రెట్ అనే బోర్డే కనిపిస్తోంది. ఇక ఆఖరి నిమిషంలో తత్కాల్ పై ఆశలు పెట్టుకుంటే.. అది కత్తి మీద సాములా మారుతోంది. . సరిగ్గా టికెట్లు బుక్ చేసే సమయానికి ఐఆర్‌సీటీసీ సర్వర్లు మొరాయించడం, పేమెంట్ ఫెయిల్ అవ్వడం సామాన్యమైపోయింది. మరోవైపు ఆర్టీసీ ఇప్పటికే ముందస్తు రిజర్వేషన్ బస్సులు కూడా ఇప్పటికే నిండిపోయాయి. అదనపు బస్సులు వేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. పెరిగిన రద్దీకి అవి ఏమాత్రం సరిపోవడం లేదు. ఇదే అదనుగా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు పండగ సీజన్‌ను ఆసరాగా చేసుకుని అధిక ధరలు వసూలు చేస్తున్నాయి. డిమాండ్‌ను బట్టి టికెట్ ధరలను మూడు నుంచి నాలుగు రెట్లు పెంచేస్తున్నాయి. సాధారణ రోజుల్లో హైదరాబాద్ నుండి విజయవాడకు రూ. 700 ఉండే టికెట్ ధర.. ప్రస్తుతం రూ. 2,700 నుండి రూ. 4 వేల వరకు పలుకుతోంది. విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతి వంటి సుదూర ప్రాంతాలకు వెళ్లాలంటే ఒక్కో సీటుకు రూ. 5 వేలకు పైనే వసూలు చేస్తున్నారు. నలుగురు సభ్యులున్న ఒక మధ్యతరగతి కుటుంబం ఊరెళ్లాలంటే కేవలం ప్రయాణానికే రూ. 15 వేల నుండి రూ. 20 వేలు ఖర్చు చేయాల్సి వస్తోంది. పండగ కోసం దాచుకున్న సంపాదన అంతా ప్రయాణానికే ధారపోయాల్సి వస్తోందని సామాన్యులు కన్నీరు పెడుతున్నారు. దీంతో సామాన్యుల ప్రయాణ ఖర్చులకే అల్లాడుతున్నారు. తక్షణమే తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు స్పందించి, ప్రైవేట్ బస్సుల ధరలపై నియంత్రణ విధించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## ఉత్తరాంధ్ర దశ - దిశ

# మారబోతోంది

● భోగాపురం తొలి విమాన రాకపై సీఎం చంద్రబాబు ● ఈ ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుంది ● అన్నివిధాలా సహకరించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు ● సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసిన సీఎం ● జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమవుతుందన్న లోకేష్



విజయనగరం: భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం లో తొలి విమాన ప్రయోగాత్మక ల్యాండింగ్ విజయవంతం కావడంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియా వేదికగా ఒక సందేశాన్ని షేర్ చేసుకున్నారు. ఆదివారం ఉదయం 11 గంటలకు ఢిల్లీ నుంచి బయలుదేరిన విమానం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ కావడం తెలిసిందే.

**ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మైలురాయి :** ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర వాసులకు భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం తొలి వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతమైన సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. రాష్ట్ర విమానయాన రంగంలో నేడు ఒక కొత్త మైలురాయి అని, ఇది ప్రాంతీయ అనుసంధానతను బలోపేతం చేయడమే కాకుండా, ఉత్తరాంధ్ర ప్రాంతం ఆర్థికంగా ఎదిగేందుకు మరింత ఊతమిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రధాని మోదీకి ధన్యవాదాలు :** ఆంధ్రప్రదేశ్ ప్రగతి, అభివృద్ధి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఉన్న దార్శనికత, నాయకత్వం, నిబద్ధతకు ఈ సందర్భంగా చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. 2014-2019 మధ్య కాలంలో ఎన్డీఏ ప్రభుత్వ హయాంలోనే ఈ విమానాశ్రయానికి ప్రణాళికలు రూపొందించి, శ్రీకారం చుట్టామని తొలి విమానం ల్యాండ్ అయిన సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అన్ని పనులను పూర్తి చేసుకుని, రాబోయే జూన్ నెల నుండి ప్రజల కోసం వాణిజ్య విమాన సర్వీసులు అందుబాటులోకి రానున్నాయని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

**ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు: మంత్రి లోకేశ్**

"భోగాపురంలో వాలిడేషన్ ఫ్లైట్ రాకతో ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు వచ్చినట్లు అయింది. ఆ ప్రాంత అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుంది. కనెక్టివిటీ పెరుగుదల సహా ఉత్తరాంధ్ర ఆర్థికాభివృద్ధికి ఇది బలమైన పునాది. ఈ ప్రాజెక్టుకు దూరదృష్టితో మార్గనిర్దేశం చేసిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు. ఈ ఏడాది జూన్ నుంచి వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధం కానుంది" అని లోకేశ్ వెల్లడించారు.

**గేమ్ ఛేంజర్: బీసీ జనార్దన్‌రెడ్డి**

"భోగాపురం విమాన ల్యాండింగ్ ఏపీ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్. వాలిడేషన్ ఫ్లైట్‌ను విజయవంతంగా పూర్తి చేయడం సంతోషకరం. రాష్ట్ర విమానయానరంగంలో ఇది చరిత్రాత్మక ఘట్టం. ఉత్తరాంధ్ర అభివృద్ధికి భోగాపురం ఎయిర్‌పోర్టు ఎంతో దోహదపడుతుంది. భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపు రేఖలు మారతాయి" అని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి వెల్లడించారు.

# దేశంలో ట్రూ డౌన్‌తో చరిత్ర సృష్టించిన కూటమి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజలు, గృహ వినియోగదారులపై నూతన సంవత్సరంలో విద్యుత్ బిల్లుల భారం తగ్గించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర రోడ్లు & భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.. విద్యుత్ రంగంలో తీసుకుంటున్న సంస్కరణలలో భాగంగా.. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం పడకుండా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. ఇందులో భాగంగా ఇప్పటి వరకు ప్రజలపై పడుతున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని భరించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది.. విద్యుత్ ఛార్జీలను పెంచేందుకు ఏపీఈఆర్సీ ప్రభుత్వం ముందు ట్రూ అప్ ప్రతిపాదనలను పెట్టడం జరిగింది.. సాధారణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణలోకి తీసుకుంటే, ట్రూ అప్ ఛార్జీలను పెంచక తప్పని పరిస్థితి కూటమి ప్రభుత్వానికి ఉంది. కానీ రాష్ట్ర ప్రజలపై ఉండగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే, విద్యుత్ ఛార్జీల భారం తగ్గిస్తామని సీఎం చంద్రబాబు ప్రజలకు హామీ ఇచ్చారు.. నేడు ఇచ్చిన మాటకు కట్టుబడి.. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, వారిపై మరింత ఆర్థిక భారం మోపడం ఇష్టం లేక గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆ ప్రతిపాదనలను తిరస్కరించడం జరిగింది.. దీంతో డిస్కంల ప్రతిపాదనలను తిరస్కరిస్తూ ఏపీఈఆర్సీకి రాష్ట్ర ప్రభుత్వం లేఖను రాయడం జరిగింది. 2019 లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారం నుంచి దిగిపోయే సమయానికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది.. అయితే అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపీ అస్తవ్యస్త విధానాలతో రాష్ట్రంలో విద్యుత్ రంగంలో అనిశ్చితి నెలకొనడంతో పాటు నిత్యం విద్యుత్ కోతలతో ప్రజలు నరకం చవిచూశారు. . దీంతో గత 5 ఏళ్లలో 9 సార్లు విద్యుత్ బిల్లులు పెంచి రూ. 32 వేల కోట్ల అదనపు భారం ప్రజలపై వేసి సామాన్యుడి నడ్డి విరిచింది నాటి వైసీపీ ప్రభుత్వం. కమీషన్లకు కక్కుర్తి పడి ఎక్కువ ధరకు విద్యుత్ కొనుగోలు చేసి, విద్యుత్ ను ఆదాయ వనరుగా మార్చుకుని తమ జేబులు నింపుకున్న వైసీపీ నేతలు విద్యుత్ రంగానికి మాత్రం రూ. 1.29 లక్షల కోట్ల అప్పులను మిగిల్చారు. ప్రజలకు అండగా నిలవాలనే ఏకైక ఆలోచనతో ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించుకోవడం జరిగింది. కాబట్టి ట్రూ అప్ ఛార్జీల మొత్తాన్ని తామే డిస్కంలకు చెల్లిస్తామని స్పష్టం చేస్తూ లేఖలో కూటమి ప్రభుత్వం పేర్కొంది. తద్వారా నేడు మొత్తంగా రూ.4,497.89 కోట్ల విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా భరించేందుకు చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సన్నద్ధమైంది. ఇందులో భాగంగా ఎస్పీడీసీఎల్ పరిధిలో రూ.1551.69 కోట్లు, సీపీడీసీఎల్ పరిధిలో రూ.1163.05 కోట్లు, ఈపీడీసీఎల్ పరిధిలో రూ.1783.15 కోట్ల మేర భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించాల్సి వస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1999లో ఏపీఈఆర్సీ ఏర్పాటైన నాటి నుంచి నేటి వరకు అధికారం చేపట్టిన ప్రతీ ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలను పెంచుతూ పోవడమే తప్ప, విద్యుత్ ఛార్జీలను ట్రూడౌన్ చేసిన చరిత్ర లేదు.. నేడు తొలిసారి రాష్ట్రంలో ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని, విద్యుత్ ఛార్జీలు ట్రూడౌన్ చేసిన చరిత్ర మాత్రం నేటి కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబుకు మాత్రమే దక్కుతుందని గర్వంగా చెప్పగలం. నేడు రాష్ట్రంలో ట్రూ డౌన్ అమలు ద్వారా విద్యుత్ ఛార్జీల్లో యూనిట్ కు 13 పైసలు మేరకు భారం తగ్గనుంది. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది.. ముఖ్యంగా వైసీపీ పాలనలో యూనిట్ విద్యుత్ రూ. 5.19 లకు కొనుగోలు చేస్తే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 4.70 లకు కొనుగోలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఖజానాపై భారం తగ్గించింది. అదే సమయంలో ఆక్వా రైతులపై యూనిట్ విద్యుత్ నాడు రూ. 3.50 వసూలు చేస్తే, నేడు కూటమి ప్రభుత్వంలో యూనిట్ రూ. 1.50 పైసలకు తగ్గించి ఆక్వా రైతులకు అండగా నిలిచింది. అలాగే రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీ అధిక ప్రాధాన్యత కల్పిస్తూ, సోలార్, పవన విద్యుత్ లకు అధిక సబ్సిడీలను అందిస్తూ, ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది.




## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం

- పాయకరావుపేట నియోజకవర్గంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శ్రీకారం
- నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని స్పష్టీకరణ



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ జనవరి 04 రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం పాయకరావుపేట నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. రాష్ట్ర హోంశాఖ మంత్రి నేతృత్వంలో నియోజకవర్గ స్థాయిలో అభివృద్ధి పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యమని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నడిపిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ రాయవరం మండలం దార్లపూడి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆమె దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆమె దార్లపూడి ఏటికొప్పాక రహదారికి శంకుస్థాపన చేశారు. అనంతరం దార్లపూడి కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో పలు భవనాలను ఆమె ప్రారంభించారు. నక్కపల్లి మండలం సారిపల్లి పాలెం రాజయ్యపేట రహదారికి శంకుస్థాపన చేసి రహదారుల నిర్మాణానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. గత ప్రభుత్వాలు రహదారులను పూర్తిగా విస్మరించాయని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న కనీసం వాటి గురించి పట్టించుకున్న దాఖలాలు కూడా లేవన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకే తమ ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని కొని ఆడారు. అనంతరం తన నివాసం వద్ద సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు ఆమె చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు.

## టెస్ట్ డ్రైవ్ విజయవంతం

- విశాఖ ఎకనమిక్ జోన్ అభివృద్ధికి దోహదం
- జగన్ రెడ్డి ద్వంద వైఖరిపై మండిపడ్డ మంత్రి సత్యకుమార్ యాదవ్



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ జనవరి4 విజయనగరం జిల్లా భోగాపురంలో నిర్మిస్తున్న అంతర్జాతీయ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయంలో ఆదివారంనాడు ఢిల్లీనుంచి వచ్చిన టెస్ట్ ఫ్లైట్ ల్యాండ్ అవడం హర్షనీయమని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేడొక ప్రకటనలో తెలిపారు. విశాఖ ఎకనమిక్ జోన్ అభివృద్ధికి భోగాపురం విమానాశ్రయం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో భోగాపురం ఎయిర్ పోర్టులో పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. విశాఖ ఎకనమిక్ జోన్ కు కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించిందని మంత్రి సత్యకుమార్ తెలిపారు. భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టును జూన్ 26న ప్రారంభించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఒకప్పుడు భోగాపురం ఎయిర్పోర్టు అనవసరమని, ఎర్రబస్సు కూడా రాదని వైకాపా అధ్యక్షుడు జగన్ ఎద్దేవా చేశారని మంత్రి మండిపడ్డారు. మళ్లీ తామే అవసరమైన అనుమతులు తెచ్చామని, కోర్టు కేసులు పరిష్కరించామని జగన్ చెప్పుకొస్తున్నారని మంత్రి దుయ్యబట్టారు. జగన్ ద్వంద వైఖరిపై విరుచుకుపడ్డారు.

## దేశంలోనే తొలిసారి విద్యుత్ ఛార్జీల తగ్గింపు

- వైకాపా పాలనలో విద్యుత్ వ్యవస్థ నిర్వీర్యం.
- విద్యుత్ భారాన్ని ప్రజలపై పడనివ్వం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఒంగోలు సూర్యప్రతినిధి, గత వైకాపా పాలనలో రాష్ట్రంలోని విద్యుత్ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు సుపరిపాలన అందిస్తూ.. విద్యుత్ వ్యవస్థను పట్టాలెక్కిస్తూ పనులు చేస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. ఆదివారం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తన ప్రమాణ స్వీకారం రోజున విద్యుత్ ఛార్జీలు పూర్తిగా తగ్గిస్తామని ప్రగల్భాలు పలికారని.. కానీ ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపారని విమర్శించారు. అరాచక పాలనతో విద్యుత్ వ్యవస్థను అప్పుల పాలు చేశారని ఆరోపించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలు పెంచకుండా.. వ్యవస్థను గాడిలో పెట్టే సంస్కరణలను ముఖ్యమంత్రి చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా రూ. వేల కోట్ల ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వమే పూర్తిగా భరించడం ద్వారా దేశంలో తొలిసారిగా విద్యుత్ ఛార్జీలు తగ్గించడం జరిగిందన్నారు. ట్రూ డౌన్ ఛార్జీలు అమలు చేయడం ద్వారా విద్యుత్ ఛార్జీలో యూనిట్కు 13 పైసలు తగ్గించడం జరిగిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా కూటమి ప్రభుత్వం తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసి రాష్ట్రంలో విద్యుత్ వ్యవస్థను పటిష్టపరుస్తున్నామని మంత్రి చెప్పారు. రాష్ట్రంలో రెన్యువబుల్ ఎనర్జీకి అధిక ప్రాధాన్యత ఇస్తూ పవన విద్యుత్ ఏర్పాటు లక్ష్యంగా చర్యలు తీసుకుంటుంటున్నామన్నారు. ఇప్పటికే సోలార్ పవర్ ను పెంచేందుకు ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా సోలార్ రూఫ్ టాప్ లు, బీసీలకు రాయితీలపై అందిస్తున్నట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సుపరిపాలన అందిస్తు ప్రజల మన్ననలను పొందుతోందన్నారు. ఆర్థిక పరిస్థితి సరిగా లేనప్పటికీ ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఇవ్వని హామీలను కూడా అమలు చేసుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. గడిచిన ఐదేళ్ల జగన్ పాలనలో ప్రజలు అనేక కష్టాలు ఎదుర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ అనిశ్చితి, ఆర్థిక ఒత్తిడి, గందరగోళం ఎదుర్కొంది. విద్యుత్ అనేది ప్రభుత్వానికి రాజకీయ అస్త్రం కాదు, ప్రజల జీవితాలతో ముడిపడిన కీలక మౌలిక రంగం. అలాంటి రంగాన్ని మూర్ఖ?పు నిర్ణయాలతో అప్పులపాలు చేశారు. 2019లో అధికారం నుంచి దిగిపోయే నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా నిలిపారు. కానీ జగన్ రెడ్డి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తానని చెప్పి, తన ఐదేళ్ల పాలనలో 9 సార్లు ఛార్జీలు పెంచి దాదాపు రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపాడు. విద్యుత్ కోతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశాడు. కమీషన్ల కోసం విద్యుత్ కొనుగోళ్లు చేసి వాటి భారం ప్రజలపై వేశాడు. ఈ తప్పుడు నిర్ణయాలతో రాష్ట్ర విద్యుత్ వ్యవస్థ ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకుని రూ.1.29 లక్షల కోట్ల అప్పులు మిగిల్చారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వీర్యమైన విద్యుత్ వ్యవస్థను గాడిన పెట్టేందుకు ప్రభుత్వం సంస్కరణలు చేపడుతోంది. ఎన్నికల సమయంలో అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం వేల కోట్ల విలువైన ట్రూఅప్ భారాన్ని ప్రభుత్వం భరించిందన్నారు. 2019 –2024 కాలానికి సంబంధించి రూ.4,498 కోట్ల ట్రూఅప్ ఛార్జీలు వసూలు చేయాలంటూ ఏపీఈఆర్సీ లేఖ రాసినా, ఈ భారాన్ని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.

# ఉత్తరాంధ్రకు కొత్త రెక్కలు

- భోగాపురం విమానాశ్రయంలో తొలి విమానం ల్యాండింగ్ ● ఢిల్లీ నుంచి భోగాపురం వచ్చిన ఎయిరిండియా వ్యాలిడేషన్ ఫ్లైట్
- విమానంలో వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు,
- జూన్లో విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపిన జీఎంఆర్




విజయనగరం : తొలి విమానం రన్వేపైకి రయ్యంటూ వచ్చింది. ఇది అడుగుపెట్టిన ఆరు నెల్లలో ప్రయాణికుల కోసం లోహ విహంగాలు రెక్కలు కట్టుకుని వాలనున్నాయి. కూటమి ప్రభుత్వ కృషితో నిర్దేశిత గడువుకన్నా ముందే భోగాపురం నుంచి విమానయానం అందుబాటులోకి రానుంది. నేడు ట్రయల్ రన్ నిర్వహించారు. భోగాపురం విమానాశ్రయం కార్యకలాపాల సంసిద్ధత దిశగా అడుగులు వేస్తూ, వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతంగా నిర్వహించింది. ఆంధ్రప్రదేశ్లో సరికొత్త గ్రీన్ ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయ అభివృద్ధిలో ఇది కీలక మైలురాయిని సూచిస్తుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎయిర్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉన్నతాధికారులు, జీఎంఆర్ గ్రూప్ నాయకత్వం సమక్షంలో ఎయిర్ ఇండియా విమానం ద్వారా ఈ వ్యాలిడేషన్ ఫ్లైట్ను నిర్వహించారు.

తొలి కమర్షియల్ వాలిడేషన్ ఫ్లైట్ ల్యాండ్: భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో చరిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. 2025 జూన్ మాసం నుంచి ఆపరేషన్ మొదలు కానున్న ఎయిర్పోర్టులో ఈరోజు(ఆదివారం) ఉదయం 11.00 గంటలకు రన్ వేపై తొలి కమర్షియల్ వాలిడేషన్ ఫ్లైట్ ల్యాండ్ అయింది. ఢిల్లీ నుంచి బయలుదేరిన ఎయిరిండియా విమానంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఏవియేషన్ అధికారులు, జీఎంఆర్ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.

వాటర్ సెల్యూట్ చేసి సాదరంగా స్వాగతం: అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవి, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్, విజయనగరం జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ నిర్వాహకులు వాటర్ సెల్యూట్ చేసి సాదరంగా స్వాగతం



పలికారు. స్వాగతం పలికిన విశాఖ ఎంపీ మతుకుమిల్లి శ్రీభరత్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, మంత్రి కొండపల్లి శ్రీనివాస్, జీఎంఆర్ గ్రూప్ ఉన్నతాధికారులున్నారు.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ నిబంధనల ప్రకారం జరిగిన ఈ విమాన ప్రయాణం విజయవంతం కావడంతో, విమానాశ్రయ రన్వే, సిగ్నల్ వ్యవస్థలు, భద్రతా ఏర్పాట్లన్నీ పక్కాగా ఉన్నాయని స్పష్టమైంది. విమానాశ్రయానికి అధికారిక ఏరోడ్రోమ్ లైసెన్స్ రావడానికి ఇది అత్యంత కీలకం. సాధారణ ప్రయాణికుల కోసం వాణిజ్య విమాన సర్వీసులు ప్రారంభించాలంటే ఈ ప్రక్రియ పూర్తికావడం తప్పనిసరి.

విశాఖ తూర్పు తీరం ఆర్థిక రాజధానిగా: ఈ సందర్భంగా పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఏపీ అభివృద్ధిలో నేడు ఒక దారిత్రాత్మక మైలురాయిగా నిలిచింది. విశాఖపట్నం తూర్పు తీరం ఆర్థిక రాజధానిగా మారనుంది. భోగాపురం విమానాశ్రయం అభివృద్ధికి ఒక శక్తివంతమైన ఇంజి పనిచేస్తుంది. ఇది ఉపాది అవకాశాలను సృష్టిస్తుంది. పరిశ్రమలను ప్రోత్సహిస్తుంది. ప్రజలకు, వ్యాపారాలకు కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఈ విమానాశ్రయం వాణిజ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎగుమతులను పెంచుతుంది. ఆంధ్రప్రదేశ్లో ఉన్న పర్యాటక సామర్థ్యాన్ని వెలికితీస్తుంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో కూడిన ఈ ప్రాజెక్ట్ ఆర్థిక వృద్ధిని వేగవంతం చేసి, పెట్టుబడులను ఆకర్షిస్తుంది. ఈ ప్రాంతాన్ని ప్రపంచ విమానయాన, వాణిజ్య పటంలో సుస్థిరంగా నిలుపుతుంది. దేశంలోని ప్రతి పౌరుడికి ప్రయోజనం చేకూర్చేలా ఆధునిక, సమగ్ర వృద్ధి ఆధారిత విమానయాన మౌలిక సదుపాయాలను నిర్మించాలనే భారత ప్రభుత్వ దార్శనికతకు ఇది నిదర్శనం. అందుకు అనుగుణంగా ఉన్న ఈ జాతీయ ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టును సకాలంలో పూర్తి చేసినందుకు, అంకితభావంతో పనిచేసిన భాగస్వాములందరినీ అభినందిస్తున్నా అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

ప్రయాణీకులకు అనుగుణంగా డిజైన్ల మార్పు: జీఎంఆర్ గ్రూప్ ఎయిర్పోర్ట్ బిజినెస్ చైర్మన్ జీబీఎస్ రాజు మాట్లాడుతూ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఆర్థిక వృద్ధి ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించే ప్రపంచ స్థాయి జాతీయ ఆస్తులను సృష్టించడంలో జీఎంఆర్ గ్రూప్కు ఉన్న నిబద్ధతకు నిదడా రెండు దశాబ్దాలకు పైగా, భారత్ సహా విదేశాలలో కొన్ని ప్రతిష్టాత్మకమైన విమానాశ్రయాలను నిర్మించడం, నిర్వహించడంలో జీఎంఆర్ గ్రూప్ అగ్రగామిగా నిలిచింది. విమానయాన మౌలిక సదుపాయాలను విస్తృత స్థాయి, ప్రయాణీకుల అవసరాలకు అనుగుణమైన డిజైన్ల ద్వారా మార్చామన్నారు.

మరో మైలురాయిగా భోగాపురం: విమానాశ్రయ అభివృద్ధి కార్యకలాపాలు, ఆధునికీకరణ అంతర్జాతీయ భాగస్వామ్యాలతో కూడిన ఎయిర్పోర్ట్ వ్యాల్యూ చైన్ మాకున్న లోతైన అనుభవం. భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ఉండే విమానయాన కేంద్రాలను అందించడంలో మమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. భోగాపురం విమానాశ్రయం ఏపీలో ఉపాది, పర్యాటకం, వాణిజ్యం అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించే ఒక శక్తివంతమైన వృద్ధి ఇంజిన్గా అభివృద్ధి చెందుతోంది. జీఎంఆర్ గ్రూప్ మేం, కాలపరీక్షకు నిలబడే జాతీయ ప్రాముఖ్యత కలిగిన ఆస్తులను నిర్మించడాన్ని గర్వంగా భావిస్తాం. భారత విమానయాన రంగంలో, మౌలిక సదుపాయాల అత్యున్నత ప్రమాణాల విషయంలో గ్రూప్ వారసత్వంలో భోగాపురం మరో మైలురాయిగా నిలుస్తుంది అని వెల్లడించారు.



90 శాతానికి పైగా పూర్తి: జీఎంఆర్ గ్రూప్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ ఐ ప్రభాకర్ రావు మాట్లాడుతూ భోగాపురం విమానాశ్రయం ప్రాజెక్టు 90 శాతానికి పైగా పూర్తి కావడమే కాకుండా, నిర్ణీత గడువు కంటే ముందే పురోగతిలో ఉంది. కీలకమైన జాతీయ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను షెడ్యూల్ కంటే ముందే పూర్తి చేసిన రికార్డు జీఎంఆర్కు ఉంది.

భోగాపురం విమానాశ్రయాన్ని అత్యున్నత ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేస్తున్నాం. ఈ వ్యాలిడేషన్ ఫ్లైట్ విజయవంతం కావడం అనేది భాగస్వాములందరి సమిష్టి కృషికి నిదర్శనం. కార్యకలాపాలు ప్రారంభమైన తర్వాత, ఈ విమానాశ్రయం ప్రపంచ స్థాయి సౌకర్యాలను, ప్రయాణీకులకు సులభతరమైన అనుభవాన్ని అందిస్తుంది. ఇది ఏపీ సహా దేశం కోసం ప్రభుత్వం ఆశిస్తున్న ఆధునిక, భవిష్యత్ అవసరాలకు తగ్గట్లుగా ఉండే విమానయాన మౌలిక సదుపాయాల దార్శనికతను మరింత బలోపేతం చేస్తుంది తెలిపారు.

అత్యాధునిక ప్రత్యేక కార్గో టర్మినల్: భోగాపురం విమానాశ్రయం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఏపీలో ఎయిర్ కనెక్టివిటీ గణనీయంగా మెరుగుపడుతుంది ప్రభుత్వం భవిస్తుంది. ఇది ఆర్థిక వృద్ధికి ఊతమిస్తుంది. పర్యాటకాన్ని ప్రోత్సహిస్తుంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. తద్వారా ఈ ప్రాంత సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందంటున్నారు.

జీవీఐఏఎల్ ఈ విమానాశ్రయాన్ని పబ్లిక్–ప్రైవేట్–పార్టనర్షిప్ నమూనాలో, డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్, ట్రాన్స్ఫర్ ( ప్రాతిపదికన అభివృద్ధి చేస్తోంది. ఈ గ్రీన్ ఫీల్డ్ విమానాశ్రయాన్ని వివిధ దశల్లో అభివృద్ధి చేస్తారు. ప్రారంభంలో ఇది ఏడాదికి 6 మిలియన్ల ప్రయాణీకులకు సేవలందించేలా నిర్మిస్తున్నారు. ప్రయాణీకుల రద్దీ పెరుగుదల ఆధారంగా దీని సామర్థ్యాన్ని మరింత విస్తరిస్తారు. ఈ విమానాశ్రయంలో ఒక ఏరోట్రోపాలిస్, ఏవియేషన్ హబ్, అత్యాధునిక ప్రత్యేక కార్గో టర్మినల్ కూడా ఉంటాయి. ఇవి సమర్థవంత కార్గో కార్యకలాపాల కోసం ప్రపంచ స్థాయి సౌకర్యాలను కలిగి ఉంటాయి.

# క్రీడాకారుల సంక్షమమే ధ్యేయం

- క్రీడాంధ్రప్రదేశ్ లక్ష్యంగా శాప్ కార్యాచరణ ● సమగ్ర క్రీడా పాలసీతో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధి చేస్తున్నాం
- 54 కోట్లతో క్రీడా మౌలిక వసతుల ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి ● తిరుపతిలో క్రీడల అభివృద్ధికి 28.30 ఎకరాల భూకేటాయింపులు
- క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 3% హారిజాంటల్ రిజర్వేషన్ ● 2026 జనవరి 15 లోపు క్రీడా యాప్లో సర్టిఫికెట్లు అప్లోడ్ చేయాలి ● శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి క్రీడాకారుల సంక్షమమే ప్రధాన లక్ష్యంగా, 2026 వ సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ను క్రీడాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ అనిమిని రవి నాయుడు స్పష్టం చేశారు.విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఛైర్మన్ అనిమిని రవి నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడలను ఉద్యమంగా మార్చి, ప్రతి జిల్లాలో మౌలిక వసతులు కల్పించి, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని శాప్ ఛైర్మన్ స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గతంలో క్రీడాకారులకు రావాల్సిన బకాయిలుగా సుమారు రూ.16 కోట్లను ఇప్పటికే విడుదల చేసినట్లు, అలాగే ఫిబ్రవరి నెలలో మరో రూ.8 కోట్లను క్రీడాకారులకు అందించనున్నట్లు తెలిపారు. ఈ సుధీర్ఘ క్రీడా అభివృద్ధి ప్రయాణంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని శ్రీ అనిమిని రవి నాయుడు పేర్కొన్నారు. 2025 సంవత్సరంలో రాష్ట్ర క్రీడా శాఖకు, ముఖ్యంగా క్రీడాకారుల సంక్షమం మరియు క్రీడా రంగ అభివృద్ధికి నిరంతర సహకారం అందించిన మీడియా వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. 2026 సంవత్సరంలో కూడా ఇదే విధంగా మీడియా మద్దతు కొనసాగాలని ఆకాంక్షంచారు. గతంలో రాష్ట్రంలో క్రీడా విభాగానికి స్పష్టమైన క్రీడా విధానం లేకుండా, సరైన మౌలిక వసతులు లేక నిద్రాణావస్థలో కొనసాగిందని తెలిపారు. తాను ఛైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన సమయంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీ లేకపోవడంతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రానికి సమగ్ర క్రీడా పాలసీని ప్రకటించడం జరిగిందన్నారు. ఈ పాలసీ రూపకల్పనలో మీడియా ప్రతినిధులు, క్రీడా సంఘాలు, ప్లేయర్స్ అసోసియేషన్ల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకున్నామని, అవసరమైన మార్పులు, సవరణలు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు.ఒలింపిక్స్, కామన్వెల్త్, ఏసియన్ గేమ్స్ను లక్ష్యంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) అమలు చేస్తున్న విధానాన్ని రాష్ట్రంలోనూ అనుసరించేందుకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. ఈ దిశగా క్రీడల్లో ముందున్న తమిళనాడు సహా దాదాపు 17 రాష్ట్రాల క్రీడా విధానాలు, పనితీరును అధ్యయనం చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి కోసం సుమారు రూ.54 కోట్ల విలువైన ప్రాజెక్టులకు టెండర్లు పూర్తి చేసి, అన్ని ప్రాంతాల్లో పారదర్శకంగా పనులు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు.

శాశ్వత క్రీడా మౌలిక వసతుల అభివృద్ధి భాగంగా శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి స్టేడియం అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, విశాఖపట్నం కొమ్మాదిలో సుమారు రూ.25 కోట్లతో ఆధునిక స్టేడియం నిర్మాణం కొనసాగుతోందని తెలిపారు. విజయనగరంలో ఈ ఏడాదే స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అలాగే అరకుఉపాడేరు ప్రాంతాల్లో క్రీడల్లో ప్రతిభ ఉన్న గిరిజన పిల్లల కోసం ఎస్టీ కంపోనెంట్ నిధులు, స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో రెసిడెన్షియల్ స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.కాకినాడలో ఖేలో ఇండియా పథకం కింద సింథటిక్ ట్రాక్ పూర్తి చేసి, అక్కడే క్రీడా అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వాటర్ గేమ్స్ తో పాటు మల్టీ పర్పస్ స్పోర్ట్స్ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు. రాజమండ్రిలో అమరావతి పుష్కరాల పేరుతో మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం ఇప్పటికే ప్రారంభమైందని, అలాగే ఏలూరులో వెయిట్లిఫ్టింగ్ తదితర క్రీడలకు అనుకూలంగా సుమారు రూ.8 నుండి రూ.10 కోట్లతో మరమ్మత్తుల పనులు త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో కీలక క్రీడా మైదానాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన తెలిపారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ (ఐజీఎంసీ) స్టేడియంను ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు



శాప్ చర్యలు చేపడుతోందని, గుంటూరులోని బీఆర్ స్టేడియంను కూడా రాష్ట్ర క్రీడా అభివృద్ధి లక్ష్యంగా సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఈ స్టేడియాలు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీలకు కేంద్రాలుగా నిలవనున్నాయని పేర్కొన్నారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం తిరుపతిలో క్రీడల అభివృద్ధి కోసం స్పోర్ట్స్ డిపార్ట్మెంట్కు 28.30 ఎకరాల భూమిని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భూమిలో ఆధునిక క్రీడా మౌలిక వసతులు, అకాడమీల ఏర్పాటు ద్వారా తిరుపతిని రాష్ట్రంలోని ప్రధాన క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా క్రీడాకారుల భవిష్యత్తు భద్రత దృష్ట్యా, రానున్న అన్ని ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అర్హత గల క్రీడాకారులకు 3 శాతం హారిజాంటల్ రిజర్వేషన్ను అమలు చేస్తున్నట్లు తెలిపారు.కబడ్డీ అసోసియేషన్లో కొంతకాలంగా వివాదాస్పద పరిస్థితి నెలకొందని, ఒక మహిళ 28 మంది క్రీడాకారుల సర్టిఫికెట్లు నకిలీవని ఆరోపణలతో ఫిర్యాదు చేయగా, శాప్ త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి సర్టిఫికెట్లను పరిశీలించిందని చెప్పారు. కమిటీ విచారణలో కొందరి డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్లు నకిలీవని నిర్ధారణ కావడంతో, వారి మీద చట్టపరమైన చర్యల నిమిత్తం పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు.క్రీడాకారులకు క్రీడా ప్రోత్సాహకాలు సక్రమంగా అందించేందుకు ప్రతి మూడు నెలలకు ఒకసారి క్రీడా యాప్లో సంబంధిత సర్టిఫికెట్లు అప్లోడ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు తెలిపారు. క్రీడాకారులు శాప్ ద్వారా గుర్తింపు పొందిన క్రీడా సంఘాలు నిర్వహించే టోర్నమెంట్లలో మాత్రమే పాల్గొనాలని సూచించారు. అలాగే రాష్ట్రంలోని అన్ని క్రీడా సంఘాలు 2026 జనవరి 15వ తేదీలోపు క్రీడా యాప్లో తమకు సంబంధించిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని కోరారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అసంబద్ధం

- రాయలసీమ లిఫ్ట్ పనులుపై ఏపీ ప్రభుత్వం వివరణ
- జగన్ హయాంలో అనుమతులు లేకుండా ప్రాజెక్టు పనులు
- ఏపీ నీటి హక్కులు, సీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో రాజీ ఉండబోదని స్పష్టీకరణ



అమరావతి : తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ సర్కార్ తప్పుబట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపివేశారని తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అని తెలిపింది.జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా నాటి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టిందని వెల్లడించింది. సీమకు రోజుకు 3 టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారని, నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేసింది.కేంద్ర ప్రభుత్వంతో పాటు ఎన్జీటి సహా పలు స్థాయిలో తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసిందని తెలిపింది. తెలంగాణ ప్రభుత్వ ఫిర్యాదులతో విచారించి అనుమతులు లేని కారణంగా పనుల నిలిపివేయాలని 2020లోనే ఎన్జీటి, కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చాయని స్పష్టం చేసింది. 2024లో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాకముందే కేంద్రం ప్రాజెక్టు పనులు నిలిపివేసిందని వెల్లడించింది.

ఏ మాత్రం రాజీ ఉండదు : చంద్రబాబు కేంద్రంగా తెలంగాణ రాజకీయాలు నడుపుతూ ఆ రాష్ట్రంలోని అధికార, విపక్షలు లబ్ధి పొందే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించింది. ఏపీ నీటి హక్కులు, రాయలసీమ సాగునీటి ప్రయోజనాల విషయంలో ఏ మాత్రం రాజీ ఉండదని కూటమి ప్రభుత్వం తేల్చిచెప్పింది. రాయలసీమ లిఫ్ట్ ప్రారంభించిన విధానం, అనుమతులు, పనుల నిలిపివేతపై ఆధారాలతో వాస్తవాలు బయటపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.వైఎస్సార్సీపీ నిర్వాకం వల్ల నిలిచిపోయిన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును పట్టాలెక్కించేందుకు ఎన్జీటీలో కూటమి ప్రభుత్వం న్యాయ పోరాటం చేస్తోంది. రాయలసీమ లిఫ్ట్ ఏర్పాటు అంశం న్యాయస్థానాల పరిధిలోకి వెళ్లినా వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎలాంటి కౌంటర్లు దాఖలు చేయని గుర్తుచేసింది. కూటమి ప్రభుత్వం కౌంటర్లు దాఖలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ వాదనలను వినిపిస్తోంది.గతేడాది మార్చిలోనే ఎన్జీటీలో ఏపీ ఇరిగేషన్ శాఖ కౌంటర్ దాఖలు చేయగా, ఈ నెల 22వ తేదీన రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్ట్ అంశం ఎన్జీటీలో విచారణకు రానుంది. సీడబ్ల్యూసీ, అపెక్స్ కౌన్సిల్ ఆమోదం లేకుంటే పనులు చేపట్టవద్దంటూ 2020 జులైలో కేఆర్ఎంబీ స్పష్టం చేయడంతో పాటు రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టుకు సంబంధించి ఎలాంటి పనులు చేపట్టవద్దని 2021లో ఆదేశించిన విషయాన్ని ప్రభుత్వం గుర్తుచేసింది.

2024లో ఎన్జీటీ ఆదేశాలు : పర్యావరణ అనుమతులు లేనందున రాయలసీమ పనులు చేపట్టవద్దంటూ 2024లో ఎన్జీటీ ఆదేశాలిచ్చింది. జగన్ హయాంలో జరిగిన తప్పిదానికి కూటమి ప్రభుత్వంపై వైఎస్సార్సీపీ ఆరోపణలు చేస్తోందని, రాయలసీమకు తీరని ద్రోహం చేసింది గత ప్రభుత్వమేనని ధ్వజమెత్తింది. వైఎస్సార్సీపీకి చిత్తశుద్ధి ఉంటే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు ఐదేళ్ల కాలంలో ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించింది.రాయలసీమలో 102 ప్రాజెక్టుల పనుల్ని ప్రీ–క్లోజర్ చేసి సీమకు తీరని ద్రోహం చేసింది జగన్ మోహన్ రెడ్డే అని ప్రభుత్వం విమర్శించింది. 2014–19 మధ్య కాలంలో సీమ ప్రాంతంలో ఇరిగేషన్ కోసం 12441 కోట్లు ఖర్చు పెట్టిందని, 2019–24 మధ్య కాలంలో కేవలం 2011 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టిందని లెక్కలతో సహా వివరించింది.2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 3870 కోట్లతో 100 రోజుల్లోనే 738 కిలో మీటర్ల మేర హంద్రీ–నీవా కాల్వ వెడల్పు పనులు చేపట్టి కుప్పం వరకు నీటిని తరలించామని గుర్తుచేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సీమ ప్రాజెక్టుల కోసం రూ.6,613 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు వెల్లడించింది. మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టులు, డ్రిప్ సబ్సిడీలతో సీమ రైతులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని స్పష్టం చేసింది.

రిజర్వాయరులలో నీటినిల్వలు సమర్థవంతంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించింది.

## త్వరలో విద్యుత్ ఛార్జీలు తగ్గించేందుకు ప్రభుత్వం కృషి

మంత్రి పార్థసారథి వెల్లడి



ఏలూరు,ఉమ్మడి ప. గో. జిల్లా సూర్య బ్యూరో : రాష్ట్రంలో రానున్న రోజులలో విద్యుత్ చార్జీలు మరింత తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు. ఏలూరు జిల్లా నూజివీడు లోని క్యాంపు కార్యాలయంలో ఆదివారం పత్రికా విలేఖరుల సమావేశంలో మంత్రి పార్థసారథి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారులకు వస్తే చార్జీలు పెంచబోమని మాటకు తాము కట్టుబడి ఉన్నామని, అంతేకాక ప్రస్తుతం ఉన్నా విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సి ఎం చర్యలు తీకుంటున్నారన్నారు. ప్రజలకు మంచి చేసే తమ ప్రభుత్వం ట్రూ డౌన్ తో 4789 కోట్ల రూపాయల విద్యుత్ చార్జీల భారాన్ని ప్రజలపై వేయకుండా తగ్గించిందన్నారు. 2019 ముందు తమ ప్రభుత్వ సమయంలో వేలాది కోట్ల రూపాయలతో సోలార్, విండ్ పవర్ ప్లాంట్లు నెలకొల్పి రూ. 2. 49 లకే విద్యుత్ అందిస్తామని కంపెనీలు ముందుకు వచ్చినా, కక్షపూరిత ధోరణితో గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. సోలార్, విండ్ విద్యుత్ సంస్థలు 2 రూపాయల 49 పైసలకే విద్యుత్ సరఫరాల చేస్తామన్నా గత ప్రభుత్వం వాటిని వ్యతిరేకించి , రూ. 5. 19, రూ.5. 50 రూపాయల అధిక రేట్లకు ఓపెన్ మార్కెట్ లో విద్యుత్ కొనుగోలుకు అగ్రిమెంట్ కుదుర్చుకుని, విద్యుత్ భారాన్ని ప్రజల నెత్తిన వేశారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న అనాలోచిత నిర్ణయం కారణంగా ట్రూ అప్ పేరుతో 4789 కోట్ల రూపాయలు ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడిందన్నారు. ఆ భారం ప్రజలపై వేయకుండా తమ ప్రభుత్వమే భరిస్తుందని , తమ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సుపరిపాలనకు ఇది నిదర్శనమన్నారు. ఒక విజనరీ కలిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వం లో ప్రజలకు సుపరిపాలన ఫలాలు అందుతున్నాయన్నారు. ప్రజలకు తమకు ఇచ్చిన అధికారాన్ని ఒక బాధ్యతగా భావించి రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి కస్టోడియన్ గా ఉన్నారన్నారు. గత నవంబర్ నుండి తమ ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలు అమలు చేస్తున్నదని, యూనిట్ కి 13 చొప్పున తగ్గించామన్నారు. 2019 నాటికి ప్రభుత్వం లక్షన్నర కోట్ల రూపాయల అప్పుతో విద్యుత్ రంగాన్ని అదోగతి పాలు చేసిందన్నారు.

'సూర్య' సాహిత్య సాంస్కృతిక వేదిక

# అక్షరం

4 సోమవారం 5 జనవరి 2026

suryaeditpage@gmail.com

# సముద్రం మధ్యలో ద్వారక నిర్మాణం, ముచుకుందుడి కథ





వనం జ్వాలా నరసింహారావు

80081 37012

**కం॥ చదివెడిది భాగవతమిది,**
**చదివించును కృష్ణు, డమృతఝురి పోతనయున్**
**చదివినను ముక్తి కలుగును,**
**చదివెద నిర్విఘ్నరీతి 'జ్వాలా' మతినై**

జరాసంధుడిని యుద్ధంలో ఓడించి, విజయులై, మధురా నగరంలో ప్రవేశించిన బలరామకృష్ణులు యుద్ధ విశేషాలను ఉగ్రసేనుడికి వివరించారు. ఇదిలా వుండగా, తన అపజయానికి ఆగ్రహించిన జరాసంధుడు, కొంతకాలం తరువాత, తన అనుకూలురైన దుష్ట స్వభావ రాజులందరినీ కలుపుకుని, పదిహేను అక్షౌహిణుల సైన్యంతో మధురా పట్టణం మీద మళ్లీ దండయాత్ర చేశాడు. అలా పదిహేడు పర్యాయాలు దండెత్తిరావడం, పరాజయం పాలుకావడం జరిగింది. మళ్లీ పద్దెనిమిదో సారి యుద్ధానికి రావడానికి ప్రయత్నించాడు.

ఈ నేపథ్యంలో నారదుడు కాలయవనుడి దగ్గరికి వెళ్లి అతడిని రెచ్చకొడుతూ, యాదవకుల వీరుడైన శ్రీకృష్ణుడి మీదికి పురికొల్పాడు. వెంటనే గర్వం అతిశయించిన కాలయవనుడు, తన బాణాలతో యాదవ వీరుడిని కాల్చి బూడిద చేస్తానని అన్నాడు. ఇలా నారదుడికి చెప్పి మూడు కోట్ల మ్లేచ్ఛ వీరులతో యుద్ధానికి బయల్దేరి మధురా పట్టణం మీద సైన్యాన్ని దించాడు.

కాలయవనుడు, జరాసంధుడు ఒకేసారి యుద్ధానికి వస్తే ఇరుపక్కలా పోరాడడం భావ్యం కాదని ఆలోచించిన కృష్ణుడు, శత్రు దుర్భేద్యమైన ఒక దుర్గాన్ని ఏర్పరచి అందులో తనవారందరినీ సురక్షితంగా వుంచాలని నిర్ణయించాడు. ఇలా ఆలోచించి, సముద్రుడిని అడిగి, సముద్రం మధ్యలో పన్నెండు యోజనాల పొడవు, అంతే వెడల్పు కల దుర్గమ ప్రదేశాన్ని సంపాదించాడు. అక్కడ అద్భుతమైన ఒక నగరాన్ని నిర్మించమని దేవశిల్పి అయిన విశ్వకర్మను పురమాయించాడు. వరుణపురం, ఇంద్రనగరం, కుబేరపురి, యదుపురి, బ్రహ్మలోకాల పట్టణాలకంటే గొప్ప పట్టణాన్ని విశ్వకర్మ నిర్మించాడు. పట్టణం మొత్తం సర్వాంగ సుందరంగా, శోభాయమానంగా, అంగరంగ వైభోగంగా, ఉద్యాన వనాలతో, వృక్షాలతో, సరస్సులతో, సకల సౌకర్యాలతో అలరారుతున్నది. విశ్వకర్మ నిర్మితమైన ఆ ద్వారకా పట్టణానికి, మధురా పురంలోని జనులందరినీ తన యోగ ప్రభావంతో చేర్చాడు కృష్ణుడు.

ఆ తరువాత కాలయవనుడి మీదికి యుద్ధానికి బయల్దేరాడు.

నిరాయుధుడై వస్తున్న శ్రీకృష్ణుడిని చూసి ఆశ్చర్యపోయాడు కాలయవనుడు. ఆయుధాలు లేని అతడిని తన సైనికులకు చూపించాడు. ఇన్నాళ్లూ యుద్ధానికి ఎవరూ రాకుండా ఈరోజున ఒక్కడే నిరాయుధుడై వస్తున్నాడేమిటా అని నివ్వెరపోయాడు కాలయవనుడు. కృష్ణుడు అప్పుడు కాలయవనుడికి అభిముఖంగా నడిచాడు. నారద మహాముని తనకు వర్ణించి చెప్పిన యదువీ-రుడు ఇతడేనని నిర్ధారించుకున్నాడు కాలయవనుడు. తనకెదురుగుగా వస్తున్న కృష్ణుడిని పట్టుకోవాలని కాలయవనుడు అశ్వాన్ని అధిరోహించి కృష్ణుడిని సమీపించాడు. అలా వస్తున్న కాలయవనుడికి చిక్కకుండా కృష్ణుడు పరుగెత్తసాగాడు. కృష్ణుడు ఎక్కడికి పరుగెత్తినా పట్టుకుంటానని వెంటబడ్డాడు కాలయవనుడు.

కాలయవనుడికి చిక్కకుండా పరుగెత్తుతున్న కృష్ణుడు వాడిని ముప్పు తిప్పలు పెట్టాడు. అడవులు, కొండలు దాటిపోయాడు. అలా చాలా దూరం తీసుకునిపోయి ఒక కొండగుహలో ప్రవేశించాడు. కృష్ణుడి వెంట కాలయవనుడు కూడా గుహలోకి పోయాడు. అక్కడ గురకలు పెట్టి నిద్రపోతున్న ఒక మహాపురుషుడిని చూసి అతడే శ్రీకృష్ణుడు అనుకున్నాడు. తన పాదంతో అతడిని తన్నాడు. తక్షణమే మహాపురుషుడు మేల్కొన్నాడు. నాలుగు దిక్కులు చూశాడు. కోపంతో ఎదురుగా వున్న కాలయవనుడిని కాల్చి బూడిద చేశాడు.

కాలయవనుడిని కాల్చి బూడిద చేసిన మహాపురుషుడి పేరు ముచుకుందుడు. పూర్వం అతడో రాజు. అతడలా గుహలోకి వచ్చి పండుకుని నిద్రపోవడానికి పూర్వ వృత్తాంతం కొంత వున్నది. ఇక్ష్వాకు వంశంలోని మాంధాత మహారాజు కొడుకు ముచుకుందుడు. అతడు దేవతలకు ఎప్పుడూ అండగా వున్నందువల్ల,

## శ్రీ మహాభాగవత కథ-67

అతడిని ఏదన్నా వరం కోరుకొమ్మని దేవతలు అడగగా, మోక్షం ప్రసాదించమని అన్నాడు. అది తప్ప తక్కినవి ఏవైనా తాము ఇవ్వగలమని,మోక్షం ఇవ్వగలవాడు ఈశ్వరుడైన శ్రీహరి ఒక్కడే అని చెప్పారు దేవతలు. అప్పుడు ముచుకుందుడు నిద్రను కోరుకున్నాడు. దాంతో పాటు తనకు నిద్రా భంగం కలిగించిన వారిని భస్మం చేయగల శక్తిని కూడా ప్రసాదించమని కోరాడు. దేవతలతడికి ఆ వరాలు ఇవ్వగా పర్వత గుహలోకి వచ్చి నిద్రపోసాగాడు. నిద్రా భంగం చేసిన కాలయవనుడిని భస్మం చేశాడు. చేసి, కృష్ణుడి ముందు నిలిచాడు. అమితమైన తేజస్సుతో ప్రకాశిస్తున్న ఆయనెవరని కృష్ణుడిని అడిగాడు.

దుష్టులను సంహరించడానికి శ్రీహరినైన తాను వసుదేవుడికి, వాసుదేవుడనే పేరుతో పుట్టాననీ, కంసుడనే రాక్షసుడిని చంపాననీ, ఇంకా చాలా మందిని చంపాలనీ, ఇప్పుడు ఆయన భస్మం చేసింది కాలయవనుడనే రాక్షసుడనీ చెప్పాడు శ్రీకృష్ణుడు. తన ఎదురుగా వున్నది సాక్షాత్తు శ్రీమన్నారాయణుడని గ్రహించి, ఆయన్ను స్తుతించాడు. తనను కాపాడమని, మోక్షాన్ని ప్రసాదించమని ప్రార్థించాడు. పూర్వజన్మలో ముచుకుందుడు చేసిన పాపకర్మ దోషాలను పోగొట్టుకోవాలని, మరికొంతకాలం రాజ్య పాలన చెయ్యమనీ, మరు జన్మలో బ్రాహ్మణ శ్రేష్టుడిగా పుట్టి తదనంతరం తనను చేరుతాడనీ చెప్పాడు కృష్ణుడు. శ్రీహరి చెప్పినట్లే చేశాడు ముచుకుందుడు. శ్రీమహావిష్ణువు మీదనే మనస్సు నిలిపి, బదరికాశ్రమానికి పోయి, హరిని ఆరాధించాడు. మోక్షాన్ని పొందాడు.

కృష్ణుడు ఆ తరువాత తిరిగి మధురా నగరానికి వచ్చాడు. అప్పుడే 23 అక్షౌహిణుల సైన్యంతో జరాసంధుడు మధురానగరం మీదికి దండెత్తి వచ్చాడు. వ్యూహాత్మకంగా బలరామకృష్ణులు జరాసంధుడి సేనను చూసి పరుగెత్తసాగారు. అది చూసి వారిని పరిహసించాడు జరాసంధుడు. చాలా దూరం పరుగెత్తిన బలరామకృష్ణులు ప్రవర్షణమనే గిరిని అధిరోహించారు. ఆ కొండ చుట్టూ సేనను మొహరించి, కొండకు నిప్పు పెట్టించాడు జరాసంధుడు. బలరామకృష్ణులు జరాసంధుడిని మభ్యపెట్టి, తమ లీలతో ఎవరికీ కనపడకుండా, శత్రుసేనలను మోసపుచ్చి, ద్వారకా పట్టణానికి చేరుకున్నారు. వారిద్దరూ మంటల్లో దగ్ధమైనారని భావించిన జరాసంధుడు తన సేనలతో మగధ దేశానికి వెళ్లిపోయాడు.

**(బమ్మెర పోతన శ్రీమహాభాగవతం, రామకృష్ణ మఠం ప్రచురణ ఆధారంగా)**

# సరికొత్త ఆశలు చిగురించాలి..!



అలసిన శరీరానికి కొత్త మురిపాలు కావాలి
మనసులో సౌందర్యపు హంగులే రావాలి
ఆశల చెట్టుకు కొత్త చిగురులు తొడగాలి
జగతి అంతా ఆనందపు నవ్వులే నిండాలి..!
ఎండిన నదులకు జీవం వచ్చి పారుతూ
వనాలన్నీ రెక్కలు విప్పి నర్తిస్తూ
కొమ్మల్లో కోకిలమ్మ స్వరాగాలు వినిపిస్తూ
నేలమ్మ జిలుగులు వసంతాన్ని నింపాలి..!
ఆశలు మోసుకొచ్చే కాలంతో మురిసి
సాధనతో స్వప్నాలను సాకారం చేసి
జీవన భావగీతి సరికొత్త తేజోవంతమై
ప్రతి ఒక్కరిలో మెరుపులేవో మెరవాలి..!
చేదు మాటలను మనసులో ఉంచక
వేడుక సందడి మొదలు పెడుతూ
సత్యపు మాటల మూటను ధరించి
సమాజంలో శుద్ధ సుద్దులు వినిపించాలి..!
నేను కాని దాని కోసం తొందర వద్దు
నీదైతే చివరి వరకు ప్రయాణం సాగించు
నిదుర గదిలో కొత్త స్వప్నం సృష్టించి
కాలపు ఆశల రవములేవో నిర్మించాలి..!
వచ్చిపోయే కాలం ఒక్కటే ఉంటుంది
కరిగిపోయేవి చరిత్రలో పేజీలు మాత్రమే
కొత్త నాటకం మొదలై పాత్రలెన్నో ఆడుతూ
ప్రపంచ రంగస్థలంలో రంగులెన్నో నిండాలి..!
విశాల విశ్వంలో పగలు రాత్రి ఎన్నెన్నో ఉ
న్నాయో
జీవ ప్రపంచం భూగ్రహంలో అల్లుకుంది
ప్రతి జీవి గుండెలో కొత్త ఊసులు మొలిచి
లేత చిగుర్లు తొడిగి ఉషోదయ కాంతులు
రావాలి..!

**కొప్పుల ప్రసాద్ – 9885066235**

# డ్రెస్ కోడ్



పసి పిల్లలపై
అఘాయిత్యాలకు
ఏ బట్టలతో కప్పేస్తావ్ ?!
ముసలి వారిని సైతం
వదలని
వాడి కామానికి
గట్టిగా ఇక ఏ కోకతో
కట్టేస్తావ్?!
స్వీయ నియంత్రన విడిచి
ఎవరి నడవడికను
శాసిస్తున్నావ్ ?!
నీ చూపు సరి అవ్వడానికి
ఎదుట వ్యక్తి
ఏదో ధరించాలా ?!
చనుబాలు ఇచ్చి పెంచే
ఆమెకే
చలువ నీతి కథలు
చెబుతున్నావా?!
నీ డర్టీ మైండ్
కప్పుకోవాడినికీ
డ్రెస్ కోడ్ విధిస్తున్నావా ??
దేనికీ చలించనదే సద్బుద్ధి
దానికెవర్రా
ఇప్పుడు గుడ్డలు
తొడుగుతున్నది ?!

**తిప్పాన హరి రెడ్డి**
**9493832412**

# అలతి పదాలు - సోమన్న గేయాలు

బాల గేయాలు పిల్లలకు భాష లయ,సంస్కృతిని పరిచయం చేయడంలో, బాలల జ్ఞాపకశక్తిని, పదజాలాన్ని పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. బాలగేయాలు సాధారణంగా చిన్నగా, సరళంగా పాడుకోవడానికి సులభంగా ఒక మంచి తాళంతో ఉంటాయి. బాల గేయాలు పిల్లలకు వినోదాన్ని అందిస్తూనే బాల్యాన్ని మరింత అందంగా, అర్థవంతంగా మారుస్తాయి.

అలతి అలతి పదాలతో నేడు పుంకానుపుంకాలుగా బాలగేయాలను వెలువరిస్తున్న గద్వాల సోమన్న గారి బడి అమ్మ ఒడి పుస్తకంలో మంచి పదసంపదతో పిల్లలకు సందేశాలిచ్చారు. నీతులను బోధించారు. ఈ పుస్తకంలో ఉన్న 51 గేయాలు బాలల మనో వికాసానికి, నైతిక విలువల పెంపుదలకు ఉపయోగపడతాయి. చిన్న చిన్న పదాలతో, అంత్యప్రాసలతో లయబద్ధంగా ఉన్న గేయాలు కాబట్టి పిల్లలు పాడుకోవడానికి అనుకూలంగా ఉన్నాయి. కొన్ని చోట్ల పదాల అల్లిక అద్భుతంగా కనబడుతుంది.

తరువు ఒకటి పెంచుము / నిలుపునోయి ప్రాణము
చెరువు ఒకటి త్రవ్వుము /తీర్చునోయి దాహము లాంటి పంక్తులు పిల్లలనే కాదు పెద్దలను సైతం ఆకర్షింప జేస్తాయి. చెట్టు విలువను, నీటి విలువలను తెలియజేస్తు న్నాయీ పంక్తులు. నేటి పిల్లలు సెల్ఫోన్ కు బానిసలుగా మారిపోతున్నారు. దానిని గ్రహించిన రచయిత సెల్ ఫోన్ ఎలా వాడాలో చిన్న చిన్న మాటల్లో చెప్పాడు.

తగినంత వాడితే / చరవాణి లాభము / లేకుంటే మాత్రము / చేకూర్చును నష్టము. సెల్ఫోన్ వదిలేసి చదువుకోమని హితవు చెప్తాడు



పుస్తకాన్ని పట్టుకో / మస్తకాన్ని వెలిగించుకో / అక్షరాల వనంలో /ఆనందం పొందుకో. మని చదువుకుంటే జ్ఞానాన్ని పొందుతారని చెబుతాడు.

కష్టేఫలి గేయంలో కష్టపడితేనే అన్ని మనదరికి వస్తాయని,ఊరికే ఏదీ రాదని చెబుతారు రచయిత.

ఉచితంగా వచ్చింది . కలకాలం ఉండదు .కష్టపడి పొందినది . వెనువెంటనే పోదు . కష్టించే తత్వము. సమకూర్చును ఫలితము పిల్లలకు మంచి మంచి సుభాషితాలను ముద్దు ముద్దుగా చెబుతారు సోమన్న గారు.

వెదక రాదు తప్పులు / పెట్టరాదు తిప్పలు / మనిషిలోని మంచిని / చూసు వారు మాన్యులు / ఎదుటి మనిషిలోని మంచినే గ్రహించమంటాడు.

అదుపు లేని కోరికలు / వృద్ధి చేయు దుఃఖము
తృప్తిలేక మనసులు / కోల్పోవును శాంతము
ఎవరైనా కోరికలను అదుపులో ఉంచుకోవాలని తృప్తిలేకపోతే అశాంతి మిగులుతుందని ఉద్బోధించారు.

సరిహద్దు సైనికులను / పారిశుద్ధ్య కార్మికులను
గుర్తించుకోవాలోయ్/ సదా గౌరవించాలోయ్ అంటూ నైతిక విలువలు క్షీణిస్తున్న ఈనాటి పిల్లలకు అందర్నీ గౌరవించాలని చెబుతుందీ గేయం. ఇలా ఈ పుస్తకం నిండా ముత్యాల లాంటి సూక్తుల గేయాలు కనిపిస్తాయి.

**రచయిత : గద్వాల సోమన్న వెల : 100/-**
**ప్రతులకు : గద్వాల సోమన్న ఇంటి నెంబర్ : 1/1583 గాంధీనగం, ఎమ్మిగనూరు కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ – 518360 9966414580సమీక్ష : అవుల చక్రపాణి యాదవ్ 9963350973**

# పుస్తకాల తోటలో (72)

## డా: అమ్మిన @ 77298 83223



ఆధునిక బాలసాహిత్యం విరివిగా వికాసం చెందుతున్న తెలుగు బాల సాహితి సువర్ణ సమయం ఇది, దీనికి కారణాలు ఒకవైపు అధ్యాపకులు, మరోవైపు వధాన్యులైన ప్రచురణకర్తలకు తోడు ఇటీవల స్వచ్ఛంద సంస్థలు సైతం చేయూతనిస్తూ భావి రచయి-తలైన బాలల సాహిత్యానికి అక్షర రూపం కల్పించి పుస్తకాలు ప్రచురిస్తున్నారు,

అందులో భాగంగానే ఎల్లారెడ్డిపేటకు చెందిన ప్రాణహిత ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చేయూతతో ప్రచురించబడింది పెద్దబడి పిల్లల కథలు కథా సంకలనం,

ఎల్లారెడ్డిపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన చిన్నారులు రాసిన 35 కథలు వేటికవే ఆసక్తిగా ఉన్నాయి,

ఆరు నుంచి పదవ తరగతి వరకు చదువుతున్నా ఈ పిల్లల సామాజిక స్పృహ సృజనాత్మకత కథలు ఆశాంతం చదివితేనె అర్థమవుతుంది,

కథలు అన్నీ నిడివి రీత్యా కురచవైన.. సందేశాలు నీతుల రీత్యా చాలా పొడవైనవి!!,

ఒకరి కోసం ఒకరు కథ మొదలు చిన్న కుక్కపిల్ల వరకు సాగిన ఈ బుల్లి కథల పయనం లో ప్రతి కథ ఓ పసందే...!!

భయం వల్ల ఏది నేర్చుకోలేము ధైర్యంతోనే దేన్నైనా సాధించగలం అది సైకిల్ అయినా చదువు అయినా అనే మంచి సందేశం చాటింది సైకిల్ అనే బుల్లి కథ దీనిని 9వ తరగతి చదివే ఎస్ వైష్ణవి అనే చిన్నారి వ్రాసింది,

సమస్య ఎదురైనప్పుడు పిరికితనంతో పారిపోకుండా ధైర్యంగా సఖ్యతతో ఎదిరించినప్పుడు ఎలాంటి సమస్యనైనా ఎదుర్కోవచ్చు అనే మంచి సందేశం పంచింది ఒకరికోసం ఒకరు కథ, ఒక ప్రతిభావంతుడు మరి కొంతమందిని ప్రతిభా వంతంగా తీర్చిదిద్ద గలరు అనే నిత్య సత్యా న్ని చాటిన చక్కని కథ ప్రతిభ, రైతు కుటుం బానికి చెందిన అమ్మాయి తాను కష్టపడి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే కాక తన గ్రామానికి చెందిన మరి కొంత మందిని ఉన్నతంగా తీర్చి దిద్దిన ఇతివృత్తం తో ఈ కథను అంజలి అనే తొమ్మిదవ తరగతి అమ్మాయి చక్కగా వ్రాసింది,

కీర్తి వ్రాసిన మరో మంచి కథ అమ్మ కోరిక తల్లి చెప్పిన మాట వినకుండా అల్లరి చిల్లరగా తిరిగిన అబ్బాయి చివరకు తల్లి చనిపోయాక అమ్మ చివరి కోరిక మేరకు కష్టపడి చదివే గురువుల సాయంతో మంచి ప్రయోజకుడుగా మారిన కథ ఈ అమ్మ కోరిక,

ప్రభుత్వ బడి చదువు విలువను చాటిన ఎంచక్కని కథ చదువు, అక్క చెల్లెలు కలిసి కట్టుగా ఉంటే కలిగే ఆనందం లాభం గురించి తెలిపిన కథ అక్క చెల్లెలు,

ప్రయత్నంలో పోటీ ఉండాలి తప్ప ఫలితాలను పోల్చుకోవడం సరైనది కాదు అనే మంచి సందేశాన్ని పంచిన కథ పరీక్షలు, చదువు విలువ చాటిన కథ పుస్తకం, చిన్నపిల్లలంటే పెద్దలతో పనులు చేయించుకోవడం కాదు అమ్మా నాన్నలకు సాయం చేయడంలోనే పిల్లలకు ఆనందం సంతృప్తి ఉంటుంది అనే మంచి నీతిని పంచిన కథ హారిక వ్రాసిన మా అమ్మ కథ,

అందరూ ఉద్యోగాలు చేస్తే మనకు అన్నం ఎవరు పెట్టాలి? అన్నం దొరకాలి అంటే వ్యవసాయంకు విలువ ఇవ్వాలి వ్యవసాయం చేసే రైతులను గౌరవించాలి అనే విలువైన సందేశం పంచిన కథ రైతు, కష్ట విలువ చెప్పడంతో పాటు వ్యవసాయం యొక్క అవసరాన్ని చాటిన మరో మంచి కథ పొలం,

మనిషి ఆలోచన తీరును మార్చే అద్భుత శక్తి ఆత్మస్థైర్యం మీద ఆధారపడి ఉందనే నిజాన్ని తెలిపిన మంచి కథ ఎం. పద్మ వ్రాసిన నమ్మకం కథ,

విద్యార్థులు నిత్యం చూసే అంశాలనే కథా వస్తువులుగా చేసుకుని బుల్లి బుల్లి కథలు ఎలా వ్రాయాలో తెలుసుకోవాలి అన్న ఆసక్తిగల పిల్లలంతా విధిగా చదవాల్సిన చక్కని పిల్లల కథల పుస్తకం పెద్దబడి పిల్లల కథలు చదువు, క్రమశిక్షణ, జంతు ప్రేమ, ప్రకృతి పరిరక్షణ, ప్రభుత్వ బడుల గొప్పతనం, గురువుల ఘనత, మొదలైన కథాంశాలతో కూడిన ఈ బాల సాహితీ కథా సంకలనం ప్రచురించిన ప్రాణహిత ఎడ్యుకేషన్ ట్రస్ట్ నిర్వాహకులు అభినందనీయులు, పుస్తక రూపకర్తలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎల్లారెడ్డిపేట వారు ఆదర్శనీయులు,

పెద్దబడి పిల్లల కథలు, పేజీలు: 60, వెల: అమూల్యం,
ప్రతులకు: ప్రధానోపాధ్యాయులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎల్లారెడ్డిపేట (మండలం) రాజన్న సిరిసిల్ల (జిల్లా)

# 'దిగులు కొంగ' కావేరి నుంచి అరుణా నదికి ప్రయాణం

తెలుగు సాహితీ వినీలాకాశంలో తన ప్రతిభతో రెక్కలు చాచి ఎగురుతున్న యువ రచయితలలో గిడ్డకింద మాణిక్యం ఒకరు. తెలుగు%-%తమిళ జన జీవన సాంస్కృతిక సువాసనలు మూటగట్టుకున్న భూమి నుంచి ఎదిగి, జంతుశాస్త్రంలో పరిశోధక విద్యను అభ్యసిస్తూ, సాహిత్య రంగంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్న ఈ యువ కవి, రచయిత తన తొలి ప్రయత్నంలోనే అత్యంత కఠినమైన అనువాద సాహిత్య విభాగాన్ని ఎంచుకోవడం విశేషం.తమిళంలో సుప్రసిద్ధులైన రచయితల మేలిమి హైకూలను తెలుగులోకి అనువదించి 'దిగులు కొంగ' అనే పేరుతో పుస్తకంగా అందించడం ఒక శుభపరిణామం మాత్రమే కాదు. ఒక సాహసోపేతమైన సృజనాత్మక ప్రయత్నం కూడా.

అనువాదం అంటే పదాలను ఒక భాష నుంచి మరో భాషకు మార్చడం మాత్రమే కాదు. అది భావాలను, అనుభూతులను, మౌనాలను కూడా మోసుకెళ్లే కళ. ఒక్కో రచయితకు ఒక్కో దృష్టి ఉంటుందిబీ ఒక్కో అక్షరం వెనుక ఒక జీవన అనుభవం దాగి ఉంటుంది. అలాంటి రచనను మరో భాషలోకి మార్చడం అంటే ఒక శిల్పి శిలను చెక్కినట్లే అపారమైన జాగ్రత్త, సున్నితత్వం, సామర్థ్యం, బాధ్యత అవసరం. ఒక పదానికి అర్థం తేడా పడినా, మూల రచయితకూ, అనువాదకుడికీ ఇబ్బందే. అలాంటి సవాలుతో కూడిన పనిని చిన్న వయసులోనే స్వీకరించి, తన ప్రతిభతో పాఠకులను మెప్పించడం మాణిక్యం గారి విశిష్టత.

ఈ పుస్తకంలో మొత్తం 55 అనువాద హైకూలు ఉన్నాయి. ప్రతి కవితకు అర్థవంతమైన, భావానుగుణమైన చిత్రాన్ని జత చేయడం వల్ల పుస్తకం





దృశ్యపరంగా కూడా ఆకర్షణీయంగా మారింది. పదం-చిత్రం కలిసి పాఠకుని హృదయాన్ని మరింత లోతుగా తాకుతాయి. 'దిగులు కొంగ' చదివితే పాఠకుని మనసు ఆవేదనతో ద్రవిస్తుంది. బడి జ్ఞాపకాల నుంచి వృద్ధాశ్రమాల్లో మగ్గుతున్న తల్లిదండ్రుల వేదన వరకు, చెరువులోని చేప భావాల నుంచి అడవిలోని వృక్షాలు పలికే మాటల వరకు, జీవితంలోని అనేక పార్శ్వాలు ఈ హైకూలలో ప్రతిబింబిస్తాయి. మనిషి వేసే ప్రతి అడుగు, ఆశావాదం, జీవన శైలి, సామాజిక మార్పులు ఇలా అనేక భావా ల సమాహారంగా ఈ సంకలనం నిలుస్తుంది. తమిళ రచయితలు రాసి న ఉత్తమ హైకూలను ఎంపిక చేసి, వాటికి న్యాయం చేస్తూ చేసిన అనువాదం మాణిక్యం గారి సాహిత్య పక్వతకు, ప్రతిభకు నిదర్శనం. 'మనలాగే/ నటిస్తోంది/ మన నీడ కూడా" –ఈ చిన్న హైకూ మనిషి ద్వంద్వ స్వరూపాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తుంది. బాహ్యంగా కనిపించే మనిషి, అంతర్లీనంగా దాచుకునే నిజ స్వరూపం ఈ మూడే పంక్తుల్లో జీవవంతంగా పలుకుతాయి.

ఇటీవల కాలంలో తల్లిదండ్రుల పట్ల పిల్లల బాధ్యత తగ్గిపోతున్న సందర్భంలో, "వృద్ధాశ్రమంలోని/ తల్లిదండ్రులు/ ఇంటికొచ్చారు చిత్రపటంలో" –అనే హైకూ పాఠకుని హృదయాన్ని కలచివేస్తుంది. మానవ బంధాలు ఎలా మసకబారుతున్నాయో చెప్పేందుకు ఇంతకంటే బలమైన ప్రతీక మరొకటి ఉండదేమో అనిపిస్తుంది.

బుడ్డలమ్మే అమ్మే బిడ్డలు, వన్యప్రాణుల ఆవేదన, పేదరికం, అమ్మ ప్రేమ ఇలా జీవితంలోని అనేక వాస్తవాలను కలగలిపి చేసిన హైకూల ఎంపిక, అనువాద తీరు అమోఘం. ఇది కేవలం కవితా సంకలనం కాదుబీ సమకాలీన సమాజానికి అద్దం పట్టే సాహిత్య పత్రంగా దిగులు కొంగ నిలుస్తుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. 'దిగులు కొంగ' ఒక పుస్తకం మాత్రమే కాదు, ఒక సందేశాత్మకమైన సాహిత్య ప్రయాణం.

గిడ్డకింద మాణిక్యం గారు ఇప్పటికే ప్రాంతీయ మాండలికాలపై చేసిన రచనలతో, విశిష్ట వ్యక్తులపై, విభిన్న విషయాలపై రాసిన వ్యాసాలతో విశేషమైన పాఠకుల ఆదరణను పొందారు. 'దిగులు కొంగ' ద్వారా అనువాదకుడిగా తన సామర్థ్యాన్ని చాటుకున్న ఆయన, స్వీయ రచనలతో కూడా భవిష్యత్తులో తెలుగు సాహిత్యాన్ని మరింత సమృద్ధిగా చేయాలని ఆకాంక్షిస్తూ...

ఈ పుస్తకం ఇప్పుడు తెలుగు బుక్స్.ఇన్ , ఆన్లైన్ , రేగి అచ్చులు స్టాల్ హైదరాబాద్ బుక్ ఫెయిర్లో మరియు అన్నీ ప్రధాన పుస్తక కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

పుస్తకం పేరు:- దిగులు కొంగ ప్రచురణ:- రేగి అచ్చులు పేజీలు:- 127 వెల:- 100/- 9492164107

**–వినాయకం ప్రకాష్ 8142512219.**

# తెలుగు అభిమానులందరికీ మంగిడీలు

అయ్యా /అమ్మా , ప్రస్తుతము మన గుంటూరు ప్రాంతంలో మనం జరుపుకుంటున్న ప్రపంచ తెలుగు మహాసభలు అభినందనీయం చాలా సంతోషదాయకము. మరుగున పడుతున్న మన మాతృభాష తెలుగు అభివృద్ధి కొరకు తెలుగుజాతి సంస్కృతి సాంప్రదాయాలు నిలబడడం కోసం ఇలాంటి తెలుగు మహాసభలు జరగడం చాలా సంతోషదా యకం. ఇంతటి మంచి సభలను నిర్వహిస్తున్న నిర్వాహకులకు మొదటగా నా కైమోడ్పులు .అయితే ఇలాంటి మహాసభలు గతంలో ఎన్నో జరిగాయి ప్రస్తుతం జరుగుతున్నాయి. ఎన్ని సభలు ఏమి జరిగినా ఏలికలకు గాని ప్రజలకు గాని తెలుగు భాష పై మమకారం లేదు. ప్రాథమిక బడులలో తెలుగు మాధ్యమాన్ని పూర్తిగా ఎత్తివేసి, ఇంటర్ మరియు డిగ్రీలలో తెలుగు బదులుగా సంస్కృతాన్ని ప్రతిపాదిస్తున్న ఈ ప్రభుత్వానికి మీరు ఎలాంటి సందేశాన్ని పంపగలుగుతున్నారు.

ఎన్నో ప్రపంచ తెలుగు మహాసభలు జరిగినాయి. పోరదు అద్దంకి వెళ్ళాదు వచ్చాదు అన్నట్టుగా, తెలుగుకి ఎలాంటి ప్రయోజనం ఏర్పడడం లేదు. తెలుగు బడులలో గాని ,పలుకుబడులలో గాని, అధికార వ్రాతలలో గాని మన తెలుగు భాషకి ఒరిగిందేమీ లేదు. తెలుగు మాధ్యమం కోసం ఒకటి నుండి 5వ తరగతి వరకు తప్పనిసరిగా ప్రభుత్వ ,ప్రైవేటు బడులలో కాన్వెంటలో తెలుగును మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలని పోరాటం చేయడం తప్ప, ఇలాంటి ప్రపంచ మహాసభలు జరిగినా, ఆ సభలలో ఒకరినొకరు పొగడం , ఏవో అమలు జరుపుకోలేని తీర్మానాలు చేయడం , గుడ్డ ముక్కలు ,చెక్క ముక్కల ప్రవాసం ఆపై ఫోటోల ఆవాసం తప్పఅని, ఎలాంటి ప్రయోజనం లేదని ఎందరో తెలుగు అభిమానుల భావన.అందరం మాతృ భాష కోసం ప్రజా ఉద్యమంలో పాల్గొనాలి. తమిలులు లాగా ,కన్నడిగులాగా, మరాఠీ వారు లాగా, మనం కూడా మాతృభాషను అమ్మగా భావించి ఉద్యమాలు చేయిస్తే తప్ప, మన భాషకు మన సంస్కృతికి మనుగడ ఉండదని నాలాంటి తెలుగు అభిమానుల ఆవేదన.

భారత రాజ్యాంగం ఆర్టికల్ 350 ప్రకారం విద్యా బోధన మాతృభాషలో జరగాలని మరియు విద్యా చట్టం 35/2009 సెక్షన్ 29 ప్రకారం ప్రాథమిక విద్య మాతృభాషలో ఉండాలన్న విషయం మన ప్రభుత్వాలకు తెలియనిది కాదు .మరి ఎందుకని తెలుగు భాష పై ఇంత నిర్లక్ష్యం అని చాలామంది తెలుగు అభిమానుల ఆందోళన, ఆవేదన. ప్రస్తుతము డిగ్రీ , ఇంజినీరింగ్ కళాశాలలో విద్య నేర్చుకుంటున్న ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను పరిశీలించినట్లయితే వారికి ఇటు తెలుగు రాదు , అటు ఇంగ్లీషు రాదు మరియు అక్కడ విద్యార్థులకు ఎక్కువ కళాశాలలో పేరుకు ఇంగ్లీష్ మీడియం అయినా తెలుగు మీడియం లోనే ఎక్కువగా బోధిస్తున్నారని సంగతి అందరికీ తెలిసిన విషయమే. ఇక ఇంగ్లీష్ మీడియం వలన ప్రయోజనం ఏమున్నది. అలాగే మరొక ముఖ్య విషయం ఇంగ్లీష్ మీడియం చదివినంత మాత్రాన ఉద్యోగాలు వస్తాయని గ్యారెంటీ ఏమైనా ఉన్నదా!?

కొన్ని లక్షల మంది ఇంగ్లీష్ మీడియంలో చదివి ఉద్యోగాలు లేక మదన పడుతున్నారు ఈ తరంలో ఉన్న వయసు మళ్ళిన వారంతా గతంలో తెలుగు మీడియం చదివిన వారే .మేమంతా తెలుగు మీడియం చదివి, ఇంగ్లీషులో పట్టు సాధించి ఉన్నత పదవులలో రాణించలేదా. మాతృభాషలో చదివిన వారికి విషయ పరిజ్ఞానం ఎక్కువగా ఉంటుంది, విషయ అవగాహన ఎక్కువగా ఉంటుంది అనే విషయం అందరికీ తెలిసినదే కదా. మరి ఎందుకు ఈ విషయాన్ని అటు ప్రభుత్వం ఇటు ప్రజలు పరిశీలించరు అనేదే మా ఆవేదన. గతంలో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభలలో అప్పుడు పాల్గొన్న ఎందరో మహానుభావులు, రాజకీయ నాయకులు, సాహితీవేత్తలు, కవులు అందరూ మూకుమ్మడిగా ఎన్నో తీర్మానాలు, విన్నపాలు చేసుకున్నారు .వాటిలో ఒక్క శాతమైన మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం నెరవేర్చినదా(ప్రభుత్వ మంత్రులు ప్రభుత్వ ప్రతినిధులు ఆనాటి ఈ మహాసభలలో పాల్గొన్న వారే కదా వారు హామీలు ఇచ్చిన వారే కదా) లేదా వాటి కోసం ఈ మహాసభలు నిర్వాహకులు ప్రభుత్వంపై ఏదైనా ఒత్తిడి తెచ్చారా అన్నది మనం ఆలోచించవలసిన విషయం.అలాగే మరొక ముఖ్యమైన విషయం రెండు తెలుగు రాష్ట్రాలలో ఎంతో విలువైన విశిష్టమైన అనేక పురాతన తెలుగు శాసనాలు కనుగొనడం అయినది. అలాగే ప్రస్తుతం కూడా కొన్ని బయలు పడుతున్నది. అవి ఇప్పటికీ ఎండకి ఎండుతూ వానలో తడుస్తూ ఎలాంటి ఆదరణకు నోచుకోకుండా నిరుపయోగంగా ఉన్నాయి. అలాగే అనేక తెలుగు విలువైన కావ్యాలు ,గ్రంధాలు, రక్షణకు ప్రచురణకు నోచుకోకుండా తంజావూరు గ్రంథాలయంలో తెలుగు తల్లి ఎదురుచూపులు చూస్తున్నది. అలాగే తెలుగు భాషకు సేవ చేసిన అనేకమంది తెలుగు సంస్కరణ వేత్తలు సాహితీవేత్తలు మహనీయులు వారికి సంబంధించిన నివాసాలను వారి పేరుట స్మారక మందిరాలుగా సాంస్కృతిక కేంద్రాలను అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రాలుగా మార్చవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇది మన తెలుగు పాలకులకు తెలుగు వారికి తెలుగు సంస్కృతిపై ,తెలుగు భాష పై ఎంత మమకారం ఉన్నదో తెలియజేస్తున్నది. అలాగే ప్రతి సంవత్సరం దాదాపు పది కోట్లు తెలుగు అభివృద్ధికి మన బడ్జెట్లో కేటాయిస్తున్నారని సమాచారం. అయితే ఆ పది కోట్లు దేనికోసం ఖర్చు పెడుతున్నారో ,ఎవరికీ తెలియదు. ఈ విషయంలో తెలుగు వారందరూ ఒకసారి ఆలోచింతురు గాక.

అలాగే మరొక విషయం నేడు మన తెలుగు రాష్ట్రాలలో విడుదలవుతున్న తెలుగు సినిమాలకు అన్ని ఇంగ్లీషు పేర్లు ఉంటున్నాయి. అసలు తెలుగు పేర్లే ఉండడం లేదు. తెలుగు పేరు పెడితే నామోషీలాగా, హీనగా భావిస్తున్నారు నిర్మాతలు .అదీకాక వాలు పోస్టర్లు అనగా గోడ పత్రికలలోపై ఆ సినిమా గురించి సమాచారం అంతా ఇంగ్లీషులోనే ఉంటుంది. ఒక్క ముక్క తెలుగు కూడా ఉండడం లేదు. అంటే తెలుగు రాష్ట్రంలో మనం ఉన్నట్లుగా లేదు. ఏదో విదేశాలలో ఉన్నట్లుగా ఉంటున్నాయి ఆ గోడపత్రికలను చూస్తున్నప్పుడు.

అలాగే వ్యాపార సంస్థల ప్రచార ప్రకటనలలో గాని ,వారి పేరు పలకలలో గాని,షాపులు పై ఉన్న బోర్డులు గాని అన్ని ఎక్కువ భాగం ఇంగ్లీష్ లోనే ఉంటున్నాయి. మాతృభాషలో అసలు చాలా తక్కువ ఉంటున్నాయి. దాని గురించి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని చాలామంది తెలుగు అభిమానుల ఆవేదన. అలాగే సినిమాలలో కూడా ఎక్కువ భాగం చాలామంది నిర్మాతలు సినిమా టైటిల్స్ లను నటీనటుల పేర్లను సాంకేతిక నిపుణుల వివరాలను పూర్తిగా తెరపై ఇంగ్లీష్ అక్షరాలే వేస్తున్నారు కానీ, ఒక్క ముక్క తెలుగు అక్షరాలు కూడా వేయడం లేదు .ఇది చాలా అవమానకరమైన





పరిస్థితి . అలాగే ప్రభుత్వ బస్సులపై కూడా ఎక్కువగా ఇంగ్లీషులోనే వివరాలు రాస్తుంటారు.ఇది చాలా బాధాకరమైన విషయము. ఇకనన్నా తెలుగు అభిమానులు ఇది గ్రహింతురు గాక. ఇలాగే తమిళనాడులో సినిమాలకు ఇంగ్లీషు పేర్లు ఉన్నట్లయితే వారు ఆ సినిమాలను రిలీజ్ కానీయరు. అది వారికి వారి మాతృభాషపై ఉన్న ప్రేమ ,వాత్సల్యము , అభిమానము.అది మన తెలుగువారికి లేదు .మనకి ఇలాంటి విషయాలలో చీమకుట్టినట్లు కూడా ఉండదన్నడంలో ఎలాంటి అతిశయోక్తి లేదని నా భావన. అలాగే ప్రస్తుతము మనము మాట్లాడుతున్న వాడుక భాషలో ఎక్కువ శాతం సంస్కృత పదాలు మరియు ఇంగ్లీషు పదాలు ఆపై తెగ్లీష్ సకర పదాలుఉన్నాయని మనలో ఎంతమందికి తెలుసు. ఆలోచింతురు గాక!?

ఇలా మాట్లాడినందుకు మిమ్ములను నొప్పిస్తే క్షమించగలరు. కనుక అయ్యలారా అమ్మలారా మన తెలుగుని కాపాడుకోవడం కోసం మనం ఏమి చేయాలో , ఏమి చేయకూడదో అన్న విషయం మీకు ఇప్పటికే పూర్తి అవగాహన అయి ఉంటుంది అని మా లాంటి తెలుగు అభిమానుల ఆవేదన ఆందోళన. మీరు మమ్ములను అపార్థం చేసుకోకుండా ఉండగలరని , తెలుగు భాష గురించి నిజా నిజాలు తెలుసుకోగలరని , మరియు మాలాంటి తెలుగు అభిమానుల ఇలాంటి తెలుగువారి నగ్నసత్యాలను, విన్నపాలను అన్యధా భావించరని మా వేడికోలు ఆపై ఇంతటితో వీడికోలు

జై మాతృభూమి ... జై మాతృభాష /// జై జై తెలుగు భాష

**మీ తెలుగు అభిమాని**
**రాఘవ మాస్టారు కేదారి 6362973252**

# చింతల చేను నవల ఆవిష్కరణ

తిరుపతి జిల్లా రచయితల సంఘం తిరసం ఆధ్వర్యంలో 11/01/2026 సాయంత్రం అయిదు గంటలకు తిరుపతి చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో ఆర్సీ కృష్ణస్వామి రాజు రచించిన చింతల చేను నవలను ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి మరియు మహిళా విశ్వవిద్యాలయం తెలుగు శాఖాధిపతి ఆచార్య కొలకలూరి మధుజ్యోతి ఆవిష్కరిస్తారు. పీలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు అధ్యాపకులు డాక్టర్ కె. శ్రీనివాసులు రెడ్డి సమీక్ష చేస్తారు. ఆత్మీయ అతిథులుగా తిరుపతి శంకరంబాడి సాహితీ పీఠం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ డి.మస్తానమ్మ, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ ఎన్.భీమన్న, పాల్గొంటారని తిరసం అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ మన్నవ గంగాధర ప్రసాద్ తెలిపారు.





పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఎక్స్ గ్రోక్‌లో అశ్లీల కంటెంట్

**వెంటనే తొలగించాలని కేంద్రం వార్నింగ్ మరోసారి వివాదంలో చిక్కుకున్న ఏఐ చాట్‌బాట్ గ్రోక్- గ్రోక్‌లో మహిళల ఫోటోలపై నడుస్తున్న అసభ్యకరమైన ట్రెండ్- ప్రమాదకరమైన ట్రెండ్‌పై ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆందోళన- వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు లేఖ**



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన ఏఐ చాట్‌బాట్ గ్రోక్ మరోసారి వివాదంలో చిక్కుకుంది. మహిళల ఫోటోలను అశ్లీలంగా మార్చాలని ప్రాంప్ట్ ఇస్తే, గ్రోక్ వాటిని అశ్లీల చిత్రాలుగా మార్చుతుండటం వివాదాస్పదమవుతోంది. దీంతో మహిళల మార్ఫింగ్ ఫొటోలు సామాజికమాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై శివసేన యూబీటీ ఎంపీ ప్రియాంక చతుర్వేది ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల గోప్యతకు సంబంధించిన ఈ అంశంపై తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు ఆమె లేఖ రాశారు.

కొందరు యూజర్లు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మహిళల ఫొటోలను అశ్లీలంగా మార్చాలని గ్రోక్‌కు ప్రాంప్ట్ ఇచ్చి, వచ్చిన ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారని వివరించారు. ఏఐని ఇలా దుర్వినియోగం చేయడం సరికాదన్న ప్రియాంక చతుర్వేది గ్రోక్ కూడా ఇలాంటి ప్రాంప్ట్‌లను అంగీకరిస్తోందని వెల్లడించారు. ఇది మహిళల భద్రతకు, వారి హక్కులకు భంగం కలిగిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేవలం అనైతికమే కాదు, నేరం కూడా అని లేఖలో పేర్కొన్నారు. ఎక్స్‌లో నడుస్తున్న అసభ్యకరమైన ట్రెండ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రికి ప్రియాంక చతుర్వేది విజ్ఞప్తి చేశారు. మరోవైపు గ్రోక్‌లో రిమూవ్ దిస్ పిక్చర్ పేరిట మరో ట్రెండ్ కూడా మొదలైంది.

**ఎక్స్‌కు వార్నింగ్**

సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. అశ్లీల, అసభ్యకరమైన, పిల్లలపై లైంగిక వేధింపులు వంటి చట్టవిరుద్ధమైన కంటెంట్‌పై చర్యలు తీసుకోవడంలో విఫలమైతే చట్టపరమైన తీవ్ర పరిణామాలు ఉంటాయని తేల్చిచెప్పారు. ఎక్స్‌లో మహిళల ఫోటోలపై నడుస్తున్న అసభ్యకర ట్రెండ్‌పై స్పందించిన కేంద్రమంత్రి, దీనిపై ఆ సంస్థే బాధ్యత వహించాలని వివరించారు. సామాజిక మాధ్యమాల్లో జవాబుదారీతనం కోసం ఇప్పటికే స్టాండింగ్ కమిటీ కఠినమైన చట్టాన్ని సిఫార్సు చేసిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

మరోవైపు ఎక్స్‌లో ప్రమాదకరమైన ట్రెండ్‌పై ఆ సంస్థకు కేంద్ర ఐటీ శాఖ నోటీసులు జారీ చేసింది. ప్రమాదకరమైన ట్రెండ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని నోటీసుల్లో పేర్కొంది. ఐటీ చట్టం 2000, ఐటీ రూల్స్ 2021 ప్రకారం, ప్లాట్‌ఫామ్‌లు పాటించాల్సిన కనీస నిబంధనలను ఉల్లంఘించినందుకుగాను కేంద్రం ఈ చర్యలు చేపట్టింది. అంతేకాదు చట్టవిరుద్ధంగా సృష్టించిన లేదా ప్రచారం అవుతున్న కంటెంట్‌ను ఎలాంటి ఆలస్యం లేకుండా తొలగించాలని స్పష్టం చేసింది. అయితే వీటికి సంబంధించిన ఆధారాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రూపుమాపకూడదని పేర్కొంది. అశ్లీల కంటెంట్‌ను, వీటిని సృష్టిస్తున్న, వ్యాపింపజేస్తున్న ఖాతాలపై తీసుకున్న చర్యల గురించిన సమగ్ర నివేదికను రానున్న 72 గంటల్లోగా సమర్పించాలని కోరింది. భవిష్యత్‌లోనూ ఇలాంటి అసభ్యకరమైన కంటెంట్ రాకుండా కఠినమైన ఫిల్టర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించింది.

**తీవ్ర పరిణామాలు తప్పవా?**

గ్రోక్ ఏఐ సేవలను దుర్వినియోగం చేస్తూ, మహిళల చిత్రాలను, వీడియోలను అసభ్యకరమైన రీతిలో సృష్టిస్తున్న ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా నకిలీ ఖాతాల ద్వారా మహిళలను కించపరిచేలా సింథటిక్ అవుట్‌పుట్‌లను సృష్టిస్తున్నారని, ఇది ఎక్స్ (ట్విట్టర్) వైఫల్యమేనని కేంద్రం మండిపడింది. ఒకవేళ కేంద్రం ఇచ్చిన నోటీసులను బేఖాతరు చేస్తే, ఐటీ చట్టం, భారతీ-య న్యాయ సంహిత (బీఎన్ఎస్), భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (బీఎన్ఎస్ఎస్) కింద ఎక్స్ ప్లాట్‌ఫామ్ అధికారులపై, సంబంధిత వినియోగదారులపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. వాస్తవానికి 2025 డిసెంబర్ 29న అన్ని సోషల్ మీడియా సంస్థలకు అశ్లీల కంటెంట్‌పై హెచ్చరికలు జారీ చేసినప్పటికీ, కంపెనీల వైఖరిలో మార్పు రాకపోవడంతో కేంద్రం ఇప్పుడు ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

# సెంట్రల్ బోర్డ్ డైరెక్ట్ టాక్స్ కొత్త చట్టం

Income Tax Department
Ministry of Finance
Government of India

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్స్ (సిబిడిటి) ఈ ఏప్రిల్ 1 నుండి కొత్త ఆదాయపు పన్ను చట్టం 2025 అమలు కోసం సక్రియంగా సిద్ధమవుతోంది. మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ కింద పనిచేసే ఈ సంస్థ, పన్ను విధానంలో ప్రధాన మార్పులను దేశవ్యాప్త పన్ను చెల్లింపుదారుడు కి ప్రయోజనకరంగా అమలు చేయడానికి అన్ని కీలక అధికారులను 'స్పష్టత మరియు లక్ష్యసాధన'తో పని చేయమని కోరుతోంది.

సిబిడిటి చైర్మన్ రవి అగ్రవాల్ 2026 ప్రారంభంలో ఉద్యోగులకు పంపిన సూత్రపూర్వక సందేశంలో కొత్త నియమాలు, ప్రక్రియలు మరియు ఫారమ్‌లు రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ మార్పు, 1961 ఆదాయపు పన్ను చట్టాన్ని స్థానంలోకి తీసుకుని కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకురావడం లక్ష్యంగా ఉంది.

అగ్రవాల్, 2026 ప్రత్యేక ప్రాముఖ్యత గల సంవత్సరం అని పేర్కొన్నారు. కొత్త చట్టాన్ని అర్థం చేసుకోవడం, ఉద్యోగులు సరైన పద్ధతిలో పన్నుదారులకు మార్గనిర్దేశం చేయడం కోసం తగిన శిక్షణ మరియు సామర్థ్య అభివృద్ధి కార్యక్రమాలు ఇప్పటికే ప్రారంభమై ఉన్నాయి.

సిబిడిటి చైర్మన్ వివరించగా, పన్ను పరిపాలనలో దృక్పథం ఇప్పుడు 'సేవ, నమ్మకాన్ని పెంపొందించడం మరియు సౌకర్యం'కు మరింత కేంద్రీకృతమవుతోంది. వాస్తవానికి, సాంకేతికత సిస్టమ్‌లలో మార్పులతో సర్దుబాటు చేసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

తరువాతి తరపు అధికారులు, సిబ్బంది, ముఖ్యంగా యువత, డేటా ప్లాట్‌ఫారమ్‌లతో పరిచయం పొందడం, ఆటోమేటెడ్ ప్రక్రియలతో పని చేయడం ద్వారా కొత్త విధానాన్ని ముందుగా నెరవేర్చగలరు. వీరి పాత్ర పన్ను విధానంలో మరింత నాణ్యతను తీసుకురావడంలో కీలకం అవుతుంది.

2025లో సిబిడిటి, సమస్యల పరిష్కారం, ఆర్డర్ల సవరణ మరియు పెండింగ్ అప్పీలు పైన "క్లోజ్ ఓవర్సైటుతో పనిచేశిందని చైర్మన్ పేర్కొన్నారు. అత్యధిక ఆశలు, గడువులు ఉన్నప్పటికీ, దేశవ్యాప్తంగా ఉద్యోగులు ప్రతిఘటనను చూపించారని, సమర్పణతో పని చేశారు అని ఆయన ప్రశంసించారు.

చైనిజ్ బిజినెస్ మరియు లావాదేవీల మోడళ్లలో మార్పులు కొత్త ఆర్థిక సంక్లిష్టతలను తెచ్చినప్పటికీ, ఇది ఉద్యోగులకు కొత్త అవగాహన మరియు సామర్థ్యాన్ని పెంచే అవకాశం అని ఆయన తెలిపారు. నిరంతర శిక్షణ మరియు అభ్యాసం అవసరమని, తద్వారా పన్ను విధానాన్ని సమ-ర్థవంతంగా అమలు చేయగలుగుతారన్నారన.

చివరగా, చైర్మన్ ఉద్యోగులను డేటా ఆధారిత, నాన్-ఇంట్రూసివ్ పద్ధతిలో పన్ను విధానాన్ని నిర్వహించాలని కోరారు. నుడ్జ్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా పన్నుదారులు స్వయంచాలకంగా ఆమోదం చూపించేలా మార్గనిర్దేశం చేయడం, విధానాన్ని మరింత పారదర్శకంగా, నాణ్యంగా చేయడంలో సహాయపడుతుంది.

ప్రతి ఉద్యోగి పన్ను వ్యవస్థలో నైతికతను బలపరుస్తూ, దేశ ఆర్థిక నిర్మాణానికి మౌనంగా కృషి చేస్తారని ఆయన వివరించారు.

# నిశ్శబ్దంగా పెరుగుతున్న కిడ్నీ వ్యాధి

**తెలియకపోతే ప్రమాదం, తెలిస్తే నివారణ**

హైదరాబాద్ : కిడ్నీ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ సీఎండీ డా.భాస్కర్‌రావు సూచించారు. కిమ్స్ హాస్పిటల్స్ గచ్చిబౌలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సైక్లోథాన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం మారుతున్న జీవన శైలిలో భాగంగా అనేక రకాలైన సమస్యలు వస్తున్నాయని తెలిపారు. ఈ మధ్య చిన్న పిల్లల్లో కూడా షుగర్ వ్యాధి వస్తుందన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా హెల్త్ చెకప్ చేసుకోవాలని సూచించారు.

అనంతరం గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీకాంత్ బత్తిని మాట్లాడుతూ, పాలీసిస్టిక్ కిడ్నీ వ్యాధి అనేది ఒక జన్యుపరమైన కిడ్నీ వ్యాధి అని పేర్కొన్నారు. ఇది ప్రతి 1000 మందిలో ఒకరికి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధిలో కిడ్నీల్లో అనేక చిన్న చిన్న ద్రవంతో నిండిన సంచులు(సిస్టులు) ఏర్పడి, కాలక్రమేణా కిడ్నీల పరిమాణం పెరిగి, వాటి సహజమైన పనితీరును దెబ్బతీస్తాయని వివరించారు. సరైన సమయంలో గుర్తించకపోతే, ఇది కిడ్నీ ఫెయిల్యూర్‌కు దారి తీయవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ వ్యాధి నిశ్శబ్దంగా పెరుగుతోందని ఆందోళన చెందారు. దీనిపై ప్రజల్లో అవగాహన రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



‹పీకేడీ వల్ల అధిక రక్తపోటు, తరచూ మూత్ర నాళ ఇన్ఫెక్షన్లు, కడుపు లేదా వెన్నునొప్పి, లివర్ లో సిస్టులు, కిడ్నీ పనితీరు క్రమంగా తగ్గిపోవడం వంటి సమస్యలు వస్తాయి. దీనిలో ఆటోసోమల్ డామినెంట్ పీకేడీ అంటే ఎక్కువగా పెద్దలలో కనిపించే రకం. కుటుంబ చరిత్ర ఉన్నవారిలో ఈ వ్యాధి వచ్చే అవకాశం ఎక్కువ. అలాగే ఆటోసోమల్ రిసెసివ్ పీకేడీ చాలా అరుదైనది. శిశువులు లేదా చిన్న పిల్లలలో కనిపిస్తుంది. ఈ వ్యాధి తెలియకపోతే చాలా ప్రమాదానికి గురవుతారు. ఒకవేళ తెలిస్తే నివారణ చేయవచ్చు.› – డాక్టర్ శ్రీకాంత్ బత్తి, సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ అండ్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్

లివర్, ప్రేగులు, గుండె, మెదడుపై ప్రభావం : ఈ వ్యాధి కిడ్నీలనే కాకుండా లివర్, గుండె కవాటాలు, ప్రేగులను, మెదడులోని రక్తనాళాలపై ప్రభావం చూపుతుందని డాక్టర్ శ్రీకాంత్ బత్తి అన్నారు. దీంతో మెదడులోని రక్తనాళాలు పగిలిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ వ్యాధి ఉన్న కుటుంబాలకోసం ప్రత్యేకమైన పీకేడీ క్లినిక్‌ను దేశంలో మొదటిసారిగా కిమ్స్ గచ్చిబౌలితో మొదలుపెట్టామని తెలిపారు. జన్యుపరమైన వ్యాధి అయినప్పటికీ, ఆధునిక సంతానోత్పత్తి విధానాలతో దీనిని తర్వాతి తరానికి సంక్రమించకుండా ఆపవచ్చన్నారు. ఈ వ్యాధిని పురోగతిని తగ్గించడానికి ఉత్తమమైన మందులు కూడా కిమ్స్ గచ్చిబౌలిలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముందు తరాలకు వ్యాపించకుండా అరికట్ట వచ్చని పేర్కొన్నారు.

రక్తపోటును నియంత్రించడం, సరైన ఆహార నియమాలు పాటించడం, నొప్పి, ఇన్‌ఫెక్షన్లకు సమయానుకూల చికిత్స, నిపుణుల పర్యవేక్షణ వంటి చర్యలతో వ్యాధి తీవ్రతను నెమ్మదింపజేయవచ్చని ఆయన వివరించారు. కిడ్నీ పూర్తిగా పని చేయకపోతే డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి అవసరం అవుతుందన్నారు. దీనికోసం ప్రజల్లో అవగాహన పెంచడానికి హైదరాబాద్ సైక్లిస్ట్ గ్రూప్ సహకారంతో కిమ్స్ ఆసుపత్రి గచ్చిబౌలి ఆధ్వర్యంలో ఈ సైక్లోథాన్ నిర్వహించామన్నారు.

అనంతరం గచ్చిబౌలి కిమ్స్ హాస్పిటల్స్ అసోసియేట్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ అంకిత చావ్లా మాట్లాడుతూ, ఆసియాలో తొలి పాలిసిస్టిక్ కిడ్నీ డిసీజ్(పీకేడీ) క్లినిక్‌గా కిమ్స్ ఆసుపత్రులు సమాజంలో అవగాహన పెంపొందించేందుకు తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. పీకేడీపై ప్రజల్లో అవగాహన కల్పించడం ద్వారా త్వరిత నిర్ధారణ సాధ్యమవుతుందని, బాధితులకు అధునాతన చికిత్సలను సబ్సిడీ ధరల్లో అందిస్తున్నామని చెప్పారు. ఈ క్లినిక్‌లో ఇప్పటికే నమోదు చేసుకున్న అనేక మంది రోగులు ఈ కార్యక్రమం ద్వారా ప్రయోజనం పొందుతున్నారని, వారి ఆరోగ్య స్థితిలో గణనీయమైన మెరుగుదల కనిపిస్తోందని ఆమె పేర్కొన్నారు.

గచ్చిబౌలి నుంచి ఖజాగూడ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు మారథాన్ : ఈ సైక్లోథాన్ కిమ్స్ హాస్పిటల్స్, గచ్చిబౌలి నుంచి ఖాజాగూడ ఓఆర్ఆర్ జంక్షన్ వరకు సాగింది. ఈ కార్యక్రమంలో కిమ్స్ ఆసుపత్రులు, గచ్చిబౌలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా.ఆదర్శ్ అన్నపురెడ్డి, మిస్టర్ గుంజన్ యూవీ(సీఓఓ, కిమ్స్ హాస్పిటల్స్, గచ్చిబౌలి), నెఫ్రాలజిస్ట్ డా.స్వర్ణలత, సీనియర్ నెఫ్రాలజిస్ట్ డా.శ్రీనివాస్ బొప్పరాజు, డా.ప్రసన్నతో పాటు నగరానికి చెందిన పలువురు ప్రముఖ వైద్యులు, హైదరాబాద్ సైక్లిస్ట్స్ గ్రూప్ సభ్యులు, కిమ్స్ ఆసుపత్రుల సిబ్బంది పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పన్ను బాదుడు...

**కార్బన్ ట్యాక్స్ తో సామాన్యుడు విలవిల**



దేశ రాజధాని ఢిల్లీ నగరంతో సహా ఉత్తర భారత దేశం మొత్తం తీవ్ర వాయు కాలుష్యంతో చిక్కుకుంది. అయితే ఈ వింటర్ సీజన్ లో చలి,, పొంగమంచుకు తోడు వాయు కాలుష్యం కూడా జత కూడడంతో అసలు ప్రజలు ఇళ్ల నుంచి కాలు బయట పెట్టలేని పరిస్థితి. చలికాలాన్ని ఎలాగూ తప్పించలేం కాబట్టి వాయు కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం మరో కొత్త పన్ను తీసుకు రాబోతోంది. ఇప్పుడు కొత్తగా తీసుకురానున్న పన్ను ‹కార్బన్ ట్యాక్స్›.

కార్బన్ ట్యాక్స్ అంటే..

కార్బన్ ట్యాక్స్ అంటే గాలిని ఎక్కువగా కలుషితం చేసే ఇంధనాలపై వేసే పన్ను. బొగ్గు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ వంటివన్నమాట. వీటిని వినియోగించినపుడు కార్బన్ డయాక్సైడ్, కార్బన్ మోనాక్సయిడ్ వంటి హానికర వాయువులు గాల్లోకి చేరతాయి. ఈ వాయువు వాతావరణాన్ని మరింత వేడిగా చేసి వాతావరణ మార్పులకు, గ్లోబల్ వార్మింగ్ కు కారణమవుతుంది. అందుకే ప్రభుత్వం ఃఎక్కువ కాలుష్యానికి ఎక్కువ పన్ను కట్టాలిః అనే ఆలోచనతో కార్బన్ ట్యాక్స్ విధించబోతోంది. అయితే ఇప్పటికే అన్ని నిత్యావసర ధరలు కొండెక్కి కూర్చోగా, మళ్ళీ ఈ పన్ను బాదుడుతో సామాన్యుడు విలవిలలాడనున్నాడు.

అయితే కార్బన్ ట్యాక్స్ వేయడానికి ప్రధాన కారణం పర్యావరణాన్ని కాపాడడం. గాలి, నీరు కలుషితం కాకుండా చూడడం, భవిష్యత్ తరాలకు కాలుష్యం లేని భూమిని అందించడం దీని లక్ష్యం. బొగ్గు, పెట్రోల్ వాడకం తగ్గి సౌర విద్యుత్, పవన విద్యుత్ వంటి వాటి వైపు ప్రజలు, కంపెనీలు మొగ్గుచూపాలని ప్రభుత్వం కోరుకుంటుంది.

ఎవరిపై ఈ పన్ను?

ఈ కార్బన్ ట్యాక్స్ ఎక్కువగా పరిశ్రమలపై పడుతుంది. ఫ్యాక్టరీలు, కరెంట్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, సిమెంట్, స్టీల్ కంపెనీలు ఎక్కువ కాలుష్యం చేస్తాయి కాబట్టి అవి ఎక్కువ పన్ను కట్టాల్సి వస్తుంది. దీంతో అవి కాలుష్యం తగ్గించే పద్ధతులను ఉపయోగించడానికి ప్రయత్నిస్తాయి. అంతేకాదు వాహనాలు నడిపే వాళ్లపై కూడా దీని ప్రభావం ఉంటుంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగవచ్చు. బస్సులు, ట్రక్కులు, విమాన ప్రయాణాల ఖర్చు కూడా పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ప్రభుత్వం ఎలక్ట్రిక్ వాహనాలు, పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ వాడాలని ప్రోత్సహిస్తోంది.

సామాన్యునిపై ఎలాంటి ఎఫెక్ట్..

ఇక సామాన్య ప్రజలపై ఈ ట్యాక్స్ పరోక్షంగా ప్రభావం చూపుతుంది. కంపెనీలు కట్టే పన్ను చివరికి వస్తువుల ధరల్లో కలుస్తుంది. అందువల్ల కరెంట్ బిల్ పెరగవచ్చు.

## పన్ను పెంపుతో అక్రమ సిగరెట్ల ప్రమాదం పెరుగుతోంది



సిగరెట్లపై పన్నులను అకస్మాత్తుగా భారీగా పెంచడం వల్ల చట్టబద్ధ మార్కెట్ నుంచి అక్రమ వ్యాపారానికి వినియోగదారులు మళ్లే ప్రమాదం ఉందని అనేక బ్రోకరేజ్ సంస్థలు హెచ్చరిస్తున్నాయిబీ వస్తు సేవల పన్ను పెంపు మరియు కొత్త ఉత్పత్తి సుంకాల కారణంగా ధరలు నాలుగు నుంచి ఐదు దశాబ్దాల శాతం వరకు ఎగబాకి, ధరకు సున్నితమైన వినియోగదారులు చౌకగా లభించే అక్రమ ఉత్పత్తుల వైపు వెళ్లే అవకాశముందని నివేదికలు చెబుతున్నాయి. గతంలో స్థిరమైన పన్ను విధానం అక్రమ వ్యాపారాన్ని అదుపులో ఉంచిందని, ఇప్పుడు ఈ పెంపుతో పన్ను ఆదాయం తగ్గి అక్రమ నెట్‌వర్క్‌లు బలపడే ముప్పు ఉందని విశ్లేషకులు పేర్కొంటున్నారుబీ అంతర్జాతీయ అనుభవాలు కూడా అధిక పన్నులు అమలు వైఫల్యాలకు దారితీసి అక్రమ మార్కెట్ విస్తరణకు కారణమవుతాయని సూచిస్తున్నాయి. భారతదేశంలో ఇప్పటికే అక్రమ పొగాకు వాటా ఎక్కువగా ఉండటంతో, ఈ మార్పులను అమలు చేసే ముందు పునఃపరిశీలన అవసరమని, ఫిబ్రవరి 1, 2026కి ముందే సవరణలు చేయాలని నిపుణుల అభిప్రాయం.

## ఎస్ బిఐ లో 1146 ఉద్యోగాలు

**రాత పరీక్షలేకుండానే ఉద్యోగాల భర్తీ**

SBI

దేశ వ్యాప్తంగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచుల్లోని వివిధ విభాగాల్లో.. ఒప్పంద ప్రాతిపదికన ఖాళీగా ఉన్న స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ కింద మొత్తం 1146 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేయనుంది. మొత్తం పోస్టుల్లో వీపీ వెల్త్(ఎస్ఆర్ఎం) పోస్టులు 582, ఏవీపీ వెల్త్ (ఆర్ఎం) పోస్టులు 237, కస్టమర్ రిలేషన్‌షిప్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు 327 వరకు ఉన్నాయి. అర్హత కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ తేదీలోజనవరి 10వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఈ కింద చెక్ చేసుకోండి..

సంబంధిత పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణతతో పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్‌లో సూచించిన విధంగా పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి వివిధ విభాగాల్లోని పోస్టులను అనుసరించి 2025 మే 1వ తేదీ నాటికి 20 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీకి మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీకి ఐదేళ్లు, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు పదేళ్ల వరకు వయసులో సడలింపు ఉంటుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా జనవరి 10, 2026వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు. ఎలాంటి రాత పరీక్ష లేకుండానే విద్యార్హతలు, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

## ఈ ఏడాది రూపాయి దిశపై అనిశ్చితి కొనసాగుతోంది

అమెరికా విధించిన భారీ సుంకాల ప్రభావంతో గత ఏడాదిలో రూపాయి విలువ గణనీయంగా క్షణించింది. డాలరుతో పోలిస్తే సుమారు ఐదు శాతం పతనం నమోదై, గత మూడు సంవత్సరాల్లో ఇదే అత్యధిక తగ్గుదలగా నిలిచింది. ఆసియా దేశాల కరెన్సీల్లోనూ రూపాయి బలహీన ప్రదర్శన కనబరిచి, ఇటీవల జీవనకాల కనిష్ఠాన్ని తాకింది.భారత్ఉఅమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై స్పష్టత లేకపోవడమే రూపాయి కదలికలకు ప్రధాన కారణంగా మారింది. ఈ ఒప్పందం త్వరగా కుదరకపోతే, రూపాయి బలహీనత మరింత కొనసాగవచ్చని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. అంతర్జాతీయ వాణిజ్య పరిస్థితులు దేశీయ కరెన్సీపై ఒత్తిడిని పెంచుతున్నాయి.



ఈ పరిస్థితుల్లో భారత కేంద్ర బ్యాంకు జోక్యం కీలకంగా మారనుంది. గతంలో రూపాయి స్థిరీకరణకు పెద్దగా జోక్యం చేయలేదన్న అభిప్రాయం ఉంది. విదేశీ మారకపు నిల్వలు తగ్గడం, డాలరుకు పెరిగిన డిమాండ్ నేపథ్యంలో, అవసరమైతే రూపాయి మరింత పడిపోవడానికి అనుమతించే అవకాశముందని విశ్లేషకులు చెబుతున్నారు.ఈ ఏడాది రూపాయి భవిష్యత్తు పూర్తిగా వాణిజ్య ఒప్పందంపై ఆధారపడి ఉంటుందని అంచనా. ఒప్పందం కుదరకపోతే రూపాయి విలువ ఎనభై తొమ్మిది నుంచి తొంభై మూడు శ్రేణిలో ఉండవచ్చు. ఒప్పందం కుదిరితే ఎనభై ఏడు పాయింట్ ఐదు నుంచి ఎనభై ఎనిమిది వరకు పుంజుకునే అవకాశం ఉన్నా, అమెరికా సుంకాలను గణనీయంగా తగ్గించినప్పుడే దీన్ని నిజమైన సానుకూల పరిణామంగా చూడాలన్నది నిపుణుల అభిప్రాయం.

## కొత్త ఏడాదిలో కార్పొరేట్ రంగంలో ఉద్యోగాల వెల్లువ

కొత్త సంవత్సరంలో దేశీయ కార్పొరేట్ రంగం భారీ నియామకాల దిశగా అడుగులు వేస్తోంది. స్టాఫింగ్ సేవల సంస్థ అంచనాల ప్రకారం గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఉద్యోగాల సృష్టి గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. బృందాల విస్తరణ, క్యాంపస్ నియామకాల పునరుద్ధరణ, సంస్థల వ్యూహాత్మక లక్ష్యాలే దీనికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.విశ్లేషణల ప్రకారం 2026లో సుమారు కోటి నుంచి కోటి ఇరవై లక్షల వరకు ఉద్యోగాలు సృష్టించవచ్చని అంచనా. గత ఏడాది ఈ సంఖ్య తక్కువగా ఉండగా, ఇప్పుడు కొత్త నైపుణ్యాలపై పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా అన్ని విభాగాల్లోనూ నియామకాలు పెరుగుతున్నాయని మానవ వనరుల వర్గాలు చెబుతున్నాయి.ప్రముఖ సంస్థలు ఇప్పటికే భారీ నియామక ప్రణాళికలను ప్రకటించాయి. నైపుణ్య సేవల రంగంలో ఉన్న సంస్థలు క్యాంపస్ నియామకాలకు ప్రాధాన్యం ఇస్తూ వేల సంఖ్యలో ఉద్యోగులను తీసుకునేందుకు సిద్ధమవుతున్నాయి. డిజిటల్ కార్యకలాపాలు, సరఫరా వ్యవస్థలు, వ్యాపార విస్తరణ వంటి అంశాల్లో అవసరమైన నైపుణ్యాలపై దృష్టి పెట్టుతున్నాయి.వాహన తయారీ, వినియోగ ఉత్పత్తులు, ఆర్థిక సేవల రంగాల సంస్థలు భవిష్యత్‌కు అవసరమైన సాంకేతికతలు, పరిశోధన, కస్టమర్ సేవల విభాగాల్లో నియామకాలు పెంచుతున్నాయి. వైవిధ్యమైన శ్రామికశక్తి, మహిళల నాయకత్వం, ప్రస్తుత ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై పెట్టుబడులు కొనసాగిస్తామని చాలా సంస్థలు స్పష్టం చేయడంతో కొత్త ఏడాది ఉద్యోగార్థులకు ఆశాజనకంగా కనిపిస్తోంది.



## ఐటీ ఉద్యోగాలు మెట్రోల నుంచి చిన్న నగరాల వైపు

దేశీయ సమాచార సాంకేతిక రంగంలో ఉద్యోగ నియామక ధోరణి మారుతోంది. పెద్ద నగరాల్లో నియామకాలు తగ్గుతున్నప్పటికీ, రెండో మరియు మూడో శ్రేణి నగరాలకు సంస్థలు విస్తరిస్తున్నాయి. తాజా నియామక ప్రకటనలు ఐటీ రంగంలో మందగమనం కొనసాగుతున్నప్పటికీ, భౌగోళికంగా ఉద్యోగాల పంపిణీ మారుతున్నట్లు సూచిస్తున్నాయి.ప్రస్తుతం దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్న ఐటీ ఉద్యోగాల సంఖ్య గతంతో పోలిస్తే గణనీయంగా తగ్గింది. కొన్ని సంవత్సరాల క్రితం గరిష్ఠ స్థాయిలో ఉన్న నియామకాలతో పోలిస్తే ఇప్పుడు ప్రకటనలు బాగా క్షణించాయి. అంతర్జాతీయ అనిశ్చితి, సాంకేతిక వ్యయాల్లో కోతలు ఇందుకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.



ఈ ప్రతికూల పరిస్థితుల్లోనూ కొన్ని విభాగాల్లో ఆశాజనక సంకేతాలు

## ఈవీ బ్యాటరీలకు ప్రత్యేక గుర్తింపు వ్యవస్థ అమలు



విద్యుత్ వాహనాల వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బ్యాటరీల భద్రత, పారదర్శకత, రీసైక్లింగ్ పర్యవేక్షణ కోసం కేంద్ర రోడ్డు రవాణా శాఖ కొత్త విధానాన్ని ప్రతిపాదించింది. ప్రతి బ్యాటరీ ప్యాక్‌కు ఆధార్ తరహాలో ఇరవై ఒక అంకెల ప్రత్యేక గుర్తింపు సంఖ్యను కేటాయించి, తయారీ నుంచి వినియోగం, చివరకు రీసైక్లింగ్ వరకూ పూర్తి సమాచారాన్ని ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేయనున్నారు. ఈ సంఖ్య బ్యాటరీపై స్పష్టంగా కనిపించేలా ఉండాలి, మార్పులు జరిగితే కొత్త గుర్తింపు ఇవ్వాలి. వినియోగదారులు, అధికారులు ఆల్ఫాన్యూమరిక్ కోడ్, క్యూఆర్ కోడ్, సర్వర్ ఆధారిత డేటా ద్వారా వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం ద్వారా బ్యాటరీల పనితీరు, పర్యావరణ ప్రభావం, రెండోసారి వినియోగించే బ్యాటరీల నాణ్యతను కచ్చితంగా అంచనా వేయగలమని, ఇది ఈవీ రంగంలో విప్లవాత్మక మార్పుగా నిలుస్తుందని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి.

## భారత షేర్లకు స్థిర ఆర్థిక పునాది, విలువలపై హెచ్చరిక



భారత షేర్ల మార్కెట్ 2026లోకి అడుగుపెడుతున్న వేళ దేశీయ ఆర్థిక పరిస్థితులు స్థిరంగా ఉన్నాయని నివేదిక పేర్కొంది. సంస్థల బ్యాలెన్స్ షీట్లు మెరుగుపడటం, అనేక రంగాల్లో లాభాల పునరుద్ధరణ సంకేతాలు కనిపించడం మార్కెట్‌కు మద్దతుగా నిలుస్తున్నాయని విశ్లేషణ తెలిపింది.అయితే దీర్ఘకాలంగా కొనసాగిన మార్కెట్ ఎగబాకుడు, విస్తృత పునర్మూల్యాంకనం కారణంగా వృద్ధి, లాభాలపై ఉన్న ఆశావహ అంచనాలు ఇప్పటికే షేర్ ధరల్లో ప్రతిబింబించాయని హెచ్చరించింది. అందువల్ల ఇకపై మార్కెట్ లాభాలు పరిమితంగానే ఉండే అవకాశం ఉందని పేర్కొంది.ముందు కాలంలో సూచీల ఆధారిత లాభాలకన్నా, ప్రత్యేక సంస్థల పనితీరు, అమలు సామర్థ్యం కీలకంగా మారుతాయని నివేదిక స్పష్టం చేసింది. విస్తృత ఆర్థిక కథనాలకన్నా, సంస్థల ప్రాతిపదికలపై లోతైన పరిశోధన ఎక్కువ ఫలితాలు ఇస్తుందని అభిప్రాయపడింది.దేశ ఆర్థిక వ్యవస్థను పరిశీలిస్తే, పని వయస్సు జనాభా పెరుగుదల, ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణ, సంస్థల ఆర్థిక బలపాటుతో భారత్ మంచి స్థితిలో ఉందని నివేదిక తెలిపింది. విదేశీ పెట్టుబడులు ప్రస్తుతం తక్కువగా ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో వృద్ధి అవకాశాలు, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల మెరుగుదల దేశానికి అనుకూలంగా మారవచ్చని పేర్కొంది.

## భారతానికి కొత్త ఆశ వెనిజువెలా చమురు పరిణామాలు



వెనిజువెలాలో చమురు రంగం తీవ్ర సంక్షభంలో ఉండటంతో, అమెరికా పర్యవేక్షణలో పునర్వ్యవస్థీకరణ జరిగితే భారతానికి ఆర్థికంగా మరియు వ్యూహాత్మకంగా లాభాలు కలగవచ్చని నిపుణులు భావిస్తున్నారు. గతంలో భారత్ వెనిజువెలా నుంచి భారీగా చమురు దిగుమతులు చేసేది. ఆంక్షల కారణంగా ఈ వ్యాపారం నిలిచిపోయింది.భారత ప్రభుత్వానికి చెందిన ఓఎన్‌జీసీ విదేశ్ సంస్థ వెనిజువెలాలోని శాన్ క్రిస్టోబల్ చమురు క్షేత్రంలో భాగస్వామిగా ఉంది. అవసరమైన సాంకేతిక పరికరాలు అందుబాటులో లేకపోవడంతో ఉత్పత్తి బాగా తగ్గింది. సంస్థకు రావాల్సిన భారీ బకాయిలు కూడా ఇప్పటివరకు చెల్లించబడలేదు.ఆంక్షలు ఎత్తివేస్తే భారత సంస్థలు తమ పరికరాలను అక్కడికి తరలించి ఉత్పత్తిని వేగంగా పెంచగలవని అంచనా. కొత్త బావులు మరియు ఆధునిక సాంకేతికతతో చమురు ఉత్పత్తి మళ్లీ గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. దీనివల్ల నిలిచిపోయిన ఆదాయం తిరిగి పొందే మార్గం తెరుచుకుంటుంది.వెనిజువెలా నుంచి చమురు సరఫరా పునరుద్ధరితమైతే భారత్ మళ్లీ కీలక కొనుగోలుదారుగా మారనుంది. ఇది మధ్యప్రాచ్య దేశాలపై ఆధారాన్ని తగ్గించి, ప్రపంచ శక్తి మార్కెట్లలో భారత చర్చా శక్తిని మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు చెబుతున్నారు.

## గిగ్ పని నమూనాపై వివాదం ముదురుతోంది



గిగ్ పని విధానం వల్ల రైడర్లపై ఒత్తిడి లేదని ఎటర్నల్ సంస్థ సీఈఓ దీపిందర్ గోయల్ స్పష్టం చేశారు. సౌకర్యవంతమైన పని సమయాలు, సంక్షమ ప్రయోజనాల కారణంగా ఈ విధానం చాలామందికి నమ్మకమైన ఆదాయ మార్గంగా మారిందని తెలిపారు. డెలివరీ భాగస్వాముల ఆదాయం క్రమంగా పెరుగుతోందని, ప్రమాద బీమాకు భారీగా ఖర్చు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.తక్కువ సమయంలో డెలివరీలపై వస్తున్న విమర్శలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. గిగ్ వర్కర్ల సమ్మె నేపథ్యంలో పది నిమిషాల డెలివరీ సేవలను రద్దు చేయాలన్న డిమాండ్‌పై స్పందిస్తూ, ఈ విధానం రైడర్లపై అదనపు ఒత్తిడి కలిగించదని చెప్పారు. ఆదాయం, భద్రత అంశాలపై స్పష్టత ఇవ్వడానికి వరుసగా వ్యాఖ్యలు చేశారు.అయితే తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించింది. వేతనాల లెక్కల్లో ఇంధనం, నిర్వహణ ఖర్చులు తీసివేస్తే నికర ఆదాయం చాలా తక్కువగా ఉంటోందని యూనియన్ నేతలు తెలిపారు. సామాజిక భద్రతా పథకాలు, వేతనంతో కూడిన సెలవులు, హామీ ఉన్న ప్రమాద బీమా లేవని పేర్కొన్నారు.ఇటీవల డెలివరీ ఒత్తిడితో జరిగిన ప్రమాదానికి సమయానికి బీమా మద్దతు రాలేదని యూనియన్ ఆరోపించింది. రైడర్ల భద్రత, జీవనోపాధి సమస్యలపై సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరింది. గిగ్ పని విధానంలో ఉన్న లోపాలపై చర్చ అవసరమని స్పష్టం చేసింది.గిగ్ పని నమూనాపై వివాదం ముదురుతోందిగిగ్ పని విధానం వల్ల రైడర్లపై ఒత్తిడి లేదని ఎటర్నల్ సంస్థ సీఈఓ దీపిందర్ గోయల్ స్పష్టం చేశారు. సౌకర్యవంతమైన పని సమయాలు, సంక్షమ ప్రయోజనాల కారణంగా ఈ విధానం చాలామందికి నమ్మకమైన ఆదాయ మార్గంగా మారిందని తెలిపారు. డెలివరీ భాగస్వాముల ఆదాయం క్రమంగా పెరుగుతోందని, ప్రమాద బీమాకు భారీగా ఖర్చు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.తక్కువ సమయంలో డెలివరీలపై వస్తున్న విమర్శలకు కూడా ఆయన సమాధానం ఇచ్చారు. గిగ్ వర్కర్ల సమ్మె నేపథ్యంలో పది నిమిషాల డెలివరీ సేవలను రద్దు చేయాలన్న డిమాండ్‌పై స్పందిస్తూ, ఈ విధానం రైడర్లపై అదనపు ఒత్తిడి కలిగించదని చెప్పారు. ఆదాయం, భద్రత అంశాలపై స్పష్టత ఇవ్వడానికి వరుసగా వ్యాఖ్యలు చేశారు.అయితే తెలంగాణ గిగ్ వర్కర్స్ యూనియన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా విమర్శించింది. వేతనాల లెక్కల్లో ఇంధనం, నిర్వహణ ఖర్చులు తీసివేస్తే నికర ఆదాయం చాలా తక్కువగా ఉంటోందని యూనియన్ నేతలు తెలిపారు. సామాజిక భద్రతా పథకాలు, వేతనంతో కూడిన సెలవులు, హామీ ఉన్న ప్రమాద బీమా లేవని పేర్కొన్నారు.ఇటీవల డెలివరీ ఒత్తిడితో జరిగిన ప్రమాదానికి సమయానికి బీమా మద్దతు రాలేదని యూనియన్ ఆరోపించింది. రైడర్ల భద్రత, జీవనోపాధి సమస్యలపై సంస్థలు మరింత బాధ్యతగా వ్యవహరించాలని కోరింది. గిగ్ పని విధానంలో ఉన్న లోపాలపై చర్చ అవసరమని స్పష్టం చేసింది.

## వాహన పీఎల్ఐ పథకం పెట్టుబడులు వృద్ధి



వాహన రంగానికి ప్రభుత్వం ప్రకటించిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకం ద్వారా ఈ ఏడాది సెప్టెంబరు వరకు రూ.35,657 కోట్ల పెట్టుబడులు రావడం నమోదు అయ్యింది. మొత్తం విక్రయాలు రూ.32,879 కోట్లుగా నమోదవ్వగా, 48,974 ఉద్యోగాల సృష్టి కూడా ఈ పథకం ద్వారా జరిగింది.పథకం 2023ఉ24 నుండి 2027ఉ28 వరకు అమలులో ఉంటుంది. ఈ పథకం కింద ఇప్పటివరకు పెట్టుబడులు పెట్టని 10 సంస్థల బ్యాంక్ గ్యారెంటీలను ప్రభుత్వం ఇన్వోక్ చేయాలనుకుంటోంది. 2024ఉ25 ఆర్థిక సంవత్సరానికి ఐదు పెద్ద సంస్థలకు రూ.1,999.94 కోట్లు ప్రోత్సాహకంగా పంపిణీ చేయబడింది.ప్రోత్సాహకాలు విద్యుత్ వాహనాలకు ముఖ్యంగా ఇవ్వబడ్డాయి. 10,42,172 విద్యుత్ ద్విచక్ర వాహనాలు, 2,38,385 త్రిచక్ర వాహనాలు, 79,540 నాలుగు చక్ర వాహనాలు, 1,391 విద్యుత్ బస్సులు ఈ పథకం కింద లబ్ధిదారులైనట్లు ప్రభుత్వం తెలిపింది.వాహన, వాహన విడిభాగాల పరిశ్రమకు ప్రోత్సాహకాలకు రూ.25,938 కోట్లను కేటాయించారు. నవంబరు 30 వరకు 82 దరఖాస్తులను ఆమోదించారు. 2025 డిసెంబరు 31 వరకు మొత్తం రూ.2,321.94 కోట్ల ప్రోత్సాహకాలు పంపిణీ చేయబడ్డాయి.ఈ పథకం ద్వారా వాహన పరిశ్రమలో తయారీ సామర్థ్యం పెరగడమే కాక, నూతన ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి ప్రేరణ కల్పించబడింది. ప్రత్యేకంగా విద్యుత్ వాహనాల తయారీని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణహితమైన వాహన వర్గాన్ని విస్తరించడం, కాలుష్య నియంత్రణలో సహాయపడడం ప్రధాన లక్ష్యం అని అధికారులు తెలిపారు.పథకం కింద అందిస్తున్న ప్రోత్సాహకాలు పరిశ్రమలో పెట్టుబడులను ఆకర్షించడం, కొత్త నిపుణులను ఉద్యోగాల కోసం ప్రేరేపించడం, పరిశ్రమలో స్థిరమైన వృద్ధిని సాధించడం వంటి ఫలితాలను కూడా అందిస్తున్నాయి. దీని వల్ల భారతదేశంలో వాహన రంగం అంతర్జాతీయంగా కూడా పోటీ పడగల సామర్థ్యం పెరుగుతుంది.భవిష్యత్తులో పథకం కింద మరిన్ని కంపెనీలను ప్రోత్సహించడం, ఇంకా ఎక్కువ వాహన విభాగాలను పథకం ద్వారా కవర్ చేయడం ద్వారా దేశంలో వాహన పరిశ్రమ మరింత బలపడుతుందని విశ్లేషకులు చెబుతున్నారు.



# నైజీరియాలో నరమేధం

● తుపాకులతో గ్రామంలోకి వచ్చి కాల్పులు ● మార్కెట్, ఇళ్లకు నిప్పు పెట్టిన ఆగంతకులు
● 37 మంది చనిపోయారంటున్న స్థానికులు ● పలువురిని కిడ్నాప్ చేసారంటూ ఆగ్రహం
● అడవిలో నుంచి వచ్చి అరాచకం సృష్టించిన ఆగంతకులు

నైజీరియా : ఆఫ్రికా దేశం నైజీరియాలో దారుణం జరిగింది. ఉత్తర నైజీరియాలోని ఒక మారుమూల గ్రామంపై సాయుధులైన దుండగులు భీకర దాడి చేశారు. విచక్షణారహితంగా కాల్పుల్లో సుమారు 30 మంది గ్రామస్థులు మరణించారు. మరికొందరిని కిడ్నాప్ చేసి అడవిలోకి ఎత్తుకెళ్లారు. నైజర్ రాష్ట్రంలోని కసువాన్-దాజీ గ్రామంకలో శనివారం సాయంత్రం ఈ ఘోర ఘటన జరిగింది. ఊహించని ఈ దాడితో జనం ప్రాణభయంతో పరుగులు తీశారు. ప్రస్తుతం అక్కడ పరిస్థితి యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది.

అసలేం జరిగింది?

శనివారం సాయంత్రం బోర్గు స్థానిక ప్రభుత్వ పరిధిలోని కసువాన్-దాజీ గ్రామంపై దుండగుల ముఠా విరుచుకుపడింది. గ్రామంలోకి ప్రవేశించగానే జనంపై కాల్పులు మొదలుపెట్టారు. కనిపించిన వారిని కనిపించినట్లు కాల్చి చంపారు. అంతటితో ఆగకుండా గ్రామంలోని ఆస్తులను ధ్వంసం చేశారు. స్థానిక మార్కెట్కు నిప్పు పెట్టారు. అనేక ఇళ్లను దహనం చేశారు. దీంతో గ్రామం మంటల్లో చిక్కుకుంది.

మృతుల సంఖ్యపై గందరగోళం : మరణాల సంఖ్యపై పోలీసులు, స్థానికుల మధ్య భిన్న వాదనలు ఉన్నాయి. ఈ దాడిలో కనీసం 30 మంది గ్రామస్థులు మరణించారని పోలీసులు అధికారికంగా ప్రకటించారు. అయితే స్థానికులు మాత్రం మృతుల సంఖ్య 37కు పైగా ఉందని చెబుతున్నారు. చాలా మంది ఇంకా కనిపించడం లేదని, వారిని దుండగులు కిడ్నాప్ చేసి తీసుకెళ్లారని, దీంతో మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పోలీసుల తీరుపై ఆగ్రహం : ఈ ఘటన తర్వాత భద్రతా బలగాల స్పందనపై విమర్శలు వస్తున్నాయి. కిడ్నాప్ అయిన వారి కోసం గాలింపు చర్యలు చేపట్టామని, అధికారులను మోహరించామని నైజర్ రాష్ట్ర పోలీస్ అధికార ప్రతినిధి వాసియు అబియోడున్ ఒక ప్రకటనలో తెలిపారు. కానీ స్థానికులు మాత్రం పోలీసుల వాదనను కొట్టిపారేస్తున్నారు. ఆదివారం వరకు తమ గ్రామానికి ఒక్క భద్రతా అధికారి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు రక్షణ కరువైందని వాపోతున్నారు.

అడవి దారిలో ముప్పు : దుండగులు ఎక్కడి నుంచి వచ్చారనే దానిపై పోలీసులకు క్లారిటీ వచ్చింది. కబే జిల్లా వెంబడి ఉన్న ః నేషనల్ పార్క్ ఫారెస్ట్ః నుంచి దుండగులు గ్రామంలోకి చొరబడ్డారు. దాడి చేసిన తర్వాత మళ్లీ అడవిలోకే పారిపోయారు. నైజీరియాలో విశాలమైన అటవీ ప్రాంతాలు ఉండటంతో, వాటిని ఈ సాయుధ ముఠాలు తమ స్థావరాలుగా మార్చుకుంటున్నాయి. ప్రభుత్వ పర్యవేక్షణ, భద్రత తక్కువగా ఉండే మారుమూల గ్రామాలనే వీరు లక్ష్యంగా చేసుకుంటున్నారు.

గతంలో విద్యార్థుల కిడ్నాప్ : ఈ ప్రాంతంలో ఇలాంటి దాడులు జరగడం ఇదే తొలిసారి కాదు. తాజా దాడి జరిగిన కసువాన్-దాజీ గ్రామం, పపిరి కమ్యూనిటీకి సమీపంలోనే ఉంది. గత ఏడాది నవంబర్లో పపిరిలోని ఒక క్యాథలిక్ పాఠశాల నుంచి 300 మందికి పైగా విద్యార్థులను, టీచర్లను దుండగులు కిడ్నాప్ చేశారు. ఇప్పుడు మళ్లీ అదే ప్రాంతంలో నరమేధం జరగడం ఆందోళన కలిగిస్తోంది. ఆఫ్రికాలో అత్యధిక జనాభా కలిగిన నైజీరియాలో ఆధిపత్యం కోసం అనేక ముఠాలు అమాయక ప్రజలను బలి తీసుకుంటున్నాయి.

# వెనెజువెలా అయిపోయింది నెక్స్ట్ మీరే

● కొలంబియా అధ్యక్షుడికి ట్రంప్ వార్నింగ్! ● మెక్సికో, క్యూబాలపై కూడా బెదిరింపులకు దిగుతున్న అమెరికా
● అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తోన్న ట్రంప్ గవర్నమెంట్

వాషింగ్టన్ : వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికన్ సైన్యం నిర్బంధించి అమెరికాకు తరలించిన నేపథ్యంలో, యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో దేశాధినేతకు తీవ్ర హెచ్చరికలు పంపారు. కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో కూడా కొకైన్ను తయారు చేయించి అమెరికాకు అక్రమ రవాణా చేయిస్తున్నారని ఆరోపించారు.మదురో అరెస్టును లాటిన్ అమెరికా సార్వభౌమత్వంపై దాడి అని, వాషింగ్టన్ చర్యల వల్ల మానవతా సంక్షోభం సంభవిస్తుందని కొలంబియా అధ్యక్షుడు పెట్రో ఆరోపించటంతో ట్రంప్ ఈ హెచ్చరిక చేశారు. కొలంబియా డ్రగ్స్ ఉత్పత్తుల ల్యాబ్లపై దాడులు చేస్తామని ఇటీవల ట్రంప్ ప్రకటించారు. పశ్చిమార్ధగోళంలో తమ ఆధిపత్యమే ఉంటుందని తేల్చిచెప్పారు. చుట్టుపక్కల దేశాలన్నీ తమతో సఖ్యతగా ఉండాలని, అవి స్థిరత్వంతో ఉండాల్సిందేనని స్పష్టం చేశారు.మెక్సికో విషయంలోనూ ఏదో ఒకటి చేయనున్నట్లు ట్రంప్ హెచ్చరించారు. మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షెయిన్బామ్ మంచి మహిళే అయినా ఆమె తమ దేశాన్ని సరైన గాడిలో పెట్టలేకపోతున్నారని విమర్శించారు. మెక్సికోను డ్రగ్స్ ముఠాలు, కార్టెల్స్ పాలిస్తున్నాయని ట్రంప్ మండిపడ్డారు. అమెరికా సైన్యాన్ని పంపించి కార్టెళ్లను ఏరివేయాలా అని షీన్బామ్ను తాను చాలాసార్లు అడిగానని, కానీ ఆమె వద్దని చెబుతోందని ట్రంప్ అన్నారు. అటు క్యూబా తమ తదుపరి లక్ష్యం అవుతుందని అమెరికా విదేశాంగమంత్రి మార్కో రూబియో హెచ్చరించారు. ఇప్పుడు తాను ఒక వేళ క్యూబాలో ఉంటే తీవ్రంగా ఆందోళన చెందుతూ ఉండేవాడినని వివరించారు.

అమెరికా దురాక్రమణకు పాల్పడుతోంది!

అమెరికా వెనెజువెలా అధ్యక్షుడు మదురోను, అతని భార్యను బంధించడాన్ని క్యూబా, కొలంబియా, మెక్సికో తీవ్రంగా ఖండించాయి. ఆ దేశంపై యూఎస్ నిర్వహించిన దాడులు కచ్చితంగా దురాక్రమణ కిందకే వస్తాయన్నాయని పేర్కొన్నాయి. ట్రంప్ చర్యలతో తాము కూడా అప్రమత్తమయ్యామని, వెనెజువెలా సరిహద్దుల్లో సైన్యాన్ని మోహరిస్తున్నామని కొలంబియా దేశాధ్యక్షుడు గుస్తావో పెట్రో పేర్కొన్నారు. ఈ విషయంపై ఐక్యరాజ్య సమితి, ఓఏఎస్ (ఆర్గనైజేషన్ ఆఫ్ అమెరికన్ స్టేట్స్) వెంటనే సమావేశం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘిస్తున్న అమెరికా

లాటిన్ అమెరికా దేశాలు ఎప్పటి నుంచో అమెరికా సైనిక జోక్యాన్ని ఎదుర్కొంటున్నాయి. ఫిడెల్ కాస్ట్రోను పడగొట్టే లక్ష్యంతో క్యూబా బహిష్కృతుల నేతృత్వంలో జరిగిన 1961 బే ఆఫ్ పిగ్స్ దండయాత్రలోనూ అమెరికా పాత్ర ఉంది. అయితే అది విజయవంతం కాలేదు. ట్రంప్ రెండోసారి అధికార పగ్గాలు చేపట్టిన తర్వాత మాటవినని దేశాలను ఆర్థిక ఆంక్షలతో దారికి తెచ్చుకుంటున్నారు. కెనడాను సైతం తమ దేశంలో 51 రాష్ట్రంగా మారాలని సంచలన ప్రకటన చేశారు. డెన్మార్క్కు చెందిన గ్రీన్లాండ్ కావాలని, పనామాకు చెందిన పనామా కాలువ తమది కావాలని పట్టుబట్టారు. పాలస్తీనాకు చెందిన గాజాను సొంతం చేసుకుంటామని ప్రకటించి



వెనక్కితగ్గారు. బలంతోనే శాంతిని స్థాపిస్తామని అంటున్నారు. ట్రంప్ చర్యలను అనేక దేశాలు విమర్శిస్తున్నాయి. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించిస్తున్నారని మండిపడుతున్నాయి.

మదురో చేతికి సంకెళ్లు

మరోవైపు వెనెజువెలా అధ్యక్షుడు నికొలస్ మదురోను బంధించిన అమెరికా సైన్యం, న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్ఫోర్స్మెంట్ కేంద్రానికి (డీఈఏ) ఆయనను తరలించారు. మదురో చేతులకు సంకెళ్ల వేసి ఉన్న వీడియోను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ప్రస్తుతం మదురోను న్యూయార్క్లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది. అయితే దీనిని అత్యంత అసహ్యకరమైనది, భయానక పరిస్థితులు ఉన్న జైలుగా పిలుస్తారు. ఇక్కడ అపరిశుభ్ర వాతావరణం, సిబ్బంది కొరత, ఖైదీల మధ్య హింస, తరచూ విద్యుత్ అంతరాయాలు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. జైళ్లలో రద్దీ తగ్గించేందుకు 1990లలో ఈ కేంద్రాన్ని నిర్మించారు.



# ఫిబ్రవరి 3 వరకు స్టార్లింక్ ఉచిత ఇంటర్నెట్

● వెనెజువెలా ప్రజలకు మద్దతు ప్రకటించిన మస్క్ ● మదురో చేతికి బేడీల వీడియో వైరల్

వాషింగ్టన్ : పాలనాపరమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్న వెనెజువెలా ప్రజలకు అపర కుబేరుడు ఎలాన్ మస్క్ నైతిక మద్దతును ప్రకటించారు. తన కంపెనీ స్టార్ లింక్ ద్వారా ఆ దేశ ప్రజానీకానికి కొంతకాలం పాటు ఉచితంగా బ్రాడ్బ్యాండ్ ఇంటర్నెట్ సేవలను అందిస్తానని వెల్లడించారు. ఇప్పటికే వెనెజువెలాలో తమ ఉచిత ఇంటర్నెట్ సేవలు మొదలయ్యాయని, ఫిబ్రవరి 3 వరకు అవి కచ్చితంగా కొనసాగుతాయన్నారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేశారు. 2025 సంవత్సరం ఆరంభంలో డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడు అయ్యారు. మొదట్లో ట్రంప్నకు అత్యంత సన్నిహితంగా ఎలాన్ మస్క్ ఉండేవారు. ఃడిపార్ట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీః (డోజ్) అనే ప్రత్యేక ప్రభుత్వ విభాగాన్ని మస్క్ కోసం కొత్తగా ట్రంప్ ఏర్పాటు చేయించారు. దానికి సారథిగా మస్క్ను నియమించారు. కొన్ని నెలల తర్వాత పలు జాతీయ, అంతర్జాతీయ విధానాల విషయంలో ట్రంప్, మస్క్ మధ్య గ్యాప్ పెరిగింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు ట్రంప్ ప్రభుత్వం మిలిటరీ టార్గెట్లో ఉన్న వెనెజువెలా ప్రజలకు ఉచిత ఇంటర్నెట్ సేవలతో మస్క్ దన్నుగా నిలవడం గమనార్హం.

మదురో చేతికి బేడీల వీడియో వైరల్ : శనివారం (జనవరి 3న) తెల్లవారుజామున వెనెజువెలా రాజధాని నగరం కారకస్పై అమెరికా ఆకస్మిక గగనతల దాడులు చేసింది. కారకస్లోని దేశ అధ్యక్షుడి భవనంలోకి ప్రవేశించి, ప్రెసిడెంట్ నికోలస్ మదురో దంపతులను అదుపులోకి తీసుకుంది. అక్కడి నుంచి వారిని ప్రత్యేక విమానంలో న్యూయార్క్ నగరంలోని అమెరికా డ్రగ్స్ నిరోధక విభాగం కార్యాలయానికి తీసుకెళ్లారు. అమెరికాలోకి డ్రగ్స్ను స్మగ్లింగ్ చేస్తున్నారనే అభియోగాలతో మదురోపై కేసులు నమోదు చేశారు. నికోలస్ మదురో చేతికి బేడీలు వేసి ఉన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. విలేకరులు, అమెరికా డ్రగ్స్ నిరోధక విభాగం అధికారులకు మదురో హ్యాపీ న్యూ ఇయర్, గుడ్ నైట్ చెప్పడం వీడియోలో స్పష్టంగా కనిపించింది.

వెనెజువెలాకు తాత్కాలిక ప్రెసిడెంట్గా మహిళా నేత

ఈ సంచలన పరిణామం నేపథ్యంలో శనివారం రాత్రి వెనెజువెలా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ తానియా డీ ఆమెలియో కీలక ఆదేశాలు జారీ చేశారు. దేశ ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్వెజ్ను మదురో తాత్కాలిక రాజకీయ వారసురాలిగా ప్రకటించారు. దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణ కోసం తాత్కాలిక దేశాధ్యక్షురాలిగా సేవలు అందించాలని డెల్సీకి నిర్దేశించారు. టీవీలో దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ డెల్సీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికీ తమ దేశానికి అధ్యక్షుడిగా మదురోనే ఉన్నారని, ఆయన్ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను డిమాండ్ చేశారు.

ట్రంప్ తొలి టర్మ్లోనే ఈ ప్లాన్ వేశాం- కానీ : అమెరికా మాజీ ఎన్ఎస్ఏ

వెనెజువెలాలో అమెరికా ఆర్మీ తాజాగా నిర్వహించిన ఆపరేషన్పై అమెరికా మాజీ జాతీయ భద్రతా సలహాదారు(ఎన్ఎస్ఏ) జాన్ బోల్టన్ స్పందించారు. మదురోను వెనెజువెలా అధికార పీఠం నుంచి పక్కకు తప్పించే ప్లాన్ను ట్రంప్ తొలిసారి అమెరికా ప్రెసిడెంట్ అయినప్పుడే సమర్పించామని ఆయన తెలిపారు. అయితే నాటి అమెరికా సర్కారులోని కొంతమంది అధికారుల కారణంగా ఆ ప్లాన్పై ట్రంప్ అంతగా దృష్టిసారించ లేదన్నారు. వెనెజువెలాలోని భారీ చమురు నిక్షేపాలపై ఆనాడు ట్రంప్ బాగా ఆసక్తి చూపారని, కానీ మదురో అధికార పీఠాన్ని పెకిలించే ప్లాన్ను అమలు చేయలేకపోయారని జాన్ బోల్టన్ పేర్కొన్నారు. మదురోను అధికారం నుంచి తప్పించడానికి అమెరికా ఆర్థిక ఒత్తిడి మాత్రమే సరిపోదని ఆనాటి వెనెజువెలా విపక్షలు అభిప్రాయపడ్డాయన్నారు. ఇతర దేశాలపై అమెరికా సైన్యం దాడి చేయాలంటే, అమెరికా కాంగ్రెస్ ఆమోదం అవసరం. ఈ ఆమోదాన్ని పొందకుండానే వెనెజువెలాపై ట్రంప్ సర్కారు సైనిక చర్య నిర్వహించడం గమనార్హం.

# టార్గెట్ మదురో: ఆగస్టు నుంచే ప్లానింగ్..!

అమెరికా స్పెషల్ కమాండోలు వెనెజువెలాలోని కారకాస్లో చేపట్టిన ఆపరేషన్ ( ఆధునిక సైనిక చరిత్రలో గుర్తుండిపోతుంది. దీనికోసం అగ్రదేశ వ్యూహకర్తలు చాలా నెలల ముందే ప్రణాళిక సిద్ధం చేసుకొన్నారు. కరేబియన్ సముద్రంలో మాటువేసి అదను చూసి దాడి చేసి నికోలస్ మదురో ను అదుపులోకి తీసుకొన్నారు.

చిన్న బృందాలుగా సీఐఏ గూఢచారులు.. డ్రోన్లతో రెక్కీలు..

ఆగస్టులోనే అమెరికాకు చెందిన సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ (సీఐఏ)కి చెందిన గూఢచారుల చిన్న బృందం వెనెజువెలాలోకి ప్రవేశించింది. ఇది కారకాస్ చుట్టుపక్కల మదురో కదిలికలపై నిఘా వేసింది. మదురో కదలికలు బాగా తెలిసిన సన్నిహిత వ్యక్తి నుంచే సీఐఏ బృందం సమాచారం సేకరించింది. అదే సమయంలో ఓ స్టెల్త్ డ్రోన్ల దళం కూడా ఆ నగరంపై నిశ్శబ్దంగా సంచరిస్తూ.. మదురో తిరిగే ప్రదేశాలకు సంబంధించిన స్పష్టమైన మ్యాప్ను తయారు చేసింది. వెనెజువెలాలో అమెరికా దౌత్యకార్యాలయం కూడా లేకపోవడంతో.. సీఐఏ గూఢచారులకు ఈ మిషన్ పెనుసవాలే.

కెంటకీలో మదురో కాంపౌండ్ నమూనా..!

మరోవైపు డెల్టాఫోర్స్ కమాండోలు కూడా ఆపరేషన్ కోసం కెంటకీలోని స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్లో మదురో ( ఇంటి నమూనాను సృష్టించారు. దానిని ఆధారంగా చేసుకొని స్టీల్ డోర్లను అత్యంత వేగంగా బద్దలు కొట్టడాన్ని సాధన చేశారు.అయితే, ఇక్కడే అమెరికా దళాలకు ఓ చిక్కొచ్చి పడింది. అగ్ర రాజ్యంతో ఉద్రిక్తతల నేపథ్యంలో మార్చి మార్చి మదురో మొత్తం ఎనిమిది ప్రదేశాల్లో తిరుగుతున్నట్లు గుర్తించారు. ప్రతి రోజు సాయంత్రం వరకు అతడు ఎక్కడ ఉంటాడో కచ్చితంగా అమెరికా నిఘా వర్గాలు ఊహించలేకపోయాయి. డెల్టాఫోర్స్ సాధన చేసిన కాంపౌండ్లోనే అతడు ఉన్నట్లు ధ్రువీకరణ ఆపరేషన్కు తప్పనిసరిగా మారింది.

అప్పటి వరకు అమెరికా స్పెషల్ ఆపరేషన్ విమానాలు, సాయుధ డ్రోన్లు, ఎలక్ట్రానిక్ వార్ఫేర్ విమానాలు, సెర్చ్ అండ్ రెస్క్యూ హెలికాప్టర్లు, ఫైటర్జెట్లు, ఇతర దళాలను వెనెజువెలా తీరానికి భారీ ఎత్తున తరలిస్తోనే ఉంది.

మదురోకు పెద్దగా అనుమానం రాకుండా..

ఏకంగా వెనెజువెలా అధ్యక్షుడిపైనే తాము గురిపెట్టిన విషయం ఎక్కడా అనుమానం రాకుండా.. అమెరికా చర్యలు తీసుకొంది. సముద్రంలో డ్రగ్స్ బోట్ల పేరిట వరుసగా దాడులు చేస్తూ.. 115 మందిని మట్టుబెట్టింది. గత వారం వెనెజువెలాలో ఓ పోర్టుపై సీఐఏ డ్రోన్ దాడి చేపట్టింది. అదే సమయంలో మదురో అమెరికా ప్రభుత్వంతో డీల్ కుదుర్చుకోవాలనుకొన్నా.. అది విఫలమైంది. దీంతో ఆపరేషన్ తప్పనిసరి అన్న విషయం తేలిపోయింది.

డిసెంబర్లోనే ట్రంప్ నుంచి గ్రీన్ సిగ్నల్

కారకాస్లో తాజాగా చేపట్టిన దాడికి సంబంధించి 2025 డిసెంబర్లోనే ట్రంప్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. అయితే.. ఎప్పుడు చేయాలనేది నిర్ణయించే అధికారం పెంటగాన్, స్పెషల్ ఆపరేషన్స్ ప్లానర్కు వదిలేశారు.ఆపరేషన్ను నూతన సంవత్సరం, క్రిస్మస్ సెలవుల సమయంలో నిర్వహించాలని తొలుత భావించారు. ఆ సమయంలో ఎక్కువ మంది సైనిక, ప్రభుత్వ సిబ్బంది వెకేషన్లు, లీవ్లో ఉండటం కలిసొస్తుందని భావించారు. కానీ, చాలా సార్లు వాతావరణం అనుకూలించక వాయిదాపడింది. శుక్రవారం రాత్రి 10.46 నిమిషాలకు అధ్యక్షుడు ట్రంప్ నుంచి తుది ఆదేశాలు వెలువడ్డాయి. వాస్తవానికి సాయంత్రం 4.30 సమయంలోనే అమెరికా దళాలు కొన్ని ఆయుధాలను తొలివిడతలో ప్రయోగించేందుకు ఆదేశాలు అందాయి.

అమెరికా సైబర్ దళాలు వెనెజువెలాలోని కారకాస్లో విద్యుత్తు వ్యవస్థను దెబ్బతీసి ఉండొచ్చని ది పొలిటికో పత్రిక విశ్లేషించింది. ఈ దాడి వేళ యుద్ధ విమానాలు, హెలికాప్టర్లను గుర్తించకుండా ఈ చర్యలు చేపట్టి ఉండొచ్చని తెలిపింది. అమెరికా మాత్రం ఆ సమయంలో విద్యుత్తు నిలిచిపోవడానికి కారణాన్ని గోప్యంగా ఉంచింది.

20 మిలిటరీ బేస్లు.. యుద్ధ నౌకల నుంచి..

అమెరికా ఈ దాడి కోసం మొత్తం 20 బేస్లు, యుద్ధ నౌకల నుంచి 150 విమానాల దండును పంపించింది. వీటిల్లో ఫైటర్జెట్లు, బాంబర్లు, డ్రోన్లు ఉన్నాయి. ఈ దళాలు కారకాస్ వద్ద ఎయిర్ డిఫెన్స్ బ్యాటరీలను ధ్వంసం చేశాయి. అయితే అర్ధరాత్రి 2.01 సమయంలో అమెరికా హెలికాప్టర్లపై దాడి జరిగింది. దీనిలో డజను మంది సైనికులు గాయపడినట్లు ఆ దేశ సైనిక జనరల్ వెల్లడించారు.

మదురో కోసం ప్రత్యేకంగా నైట్ స్టాకర్స్..!

వెనెజువెలా అధ్యక్షుడిని బంధించి తరలించేందుకు మాత్రం 160వ స్పెషల్ ఆపరేషన్స్ ఏవియేషన్ రెజిమెంట్కు చెందిన యూనిట్ బయల్దేరింది. వీరు డెల్టాఫోర్స్ దళాల కోసం ప్రత్యేకంగా మార్పులు చేసిన ఎంహెచ్-60, ఎంహెచ్-47 హెలికాప్టర్లను నడిపారు. కేవలం హైరిస్క్ ఆపరేషన్ల కోసమే నైట్స్టాకర్స్ను అమెరికా వాడుతుంది. ఈ



యూనిట్కే కొన్ని నెలల నుంచి ఏకంగా వెనెజువెలా తీరం సమీపంలోనే శిక్షణ ఇవ్వడం గమనార్హం.

అగ్గి రాజేసింది చమురే!

ఇక డెల్టా ఫోర్స్ కమాండోలు మదురో కాంపౌండ్లో దిగగానే.. అక్కడి ఆపరేషన్ను ఫ్లోరిడాలోని 'మార్ ఎ లాగో' ఎస్టేట్లో ట్రంప్ నేరుగా వీక్షించడం మొదలుపెట్టారు. డెల్టా ఫోర్స్ కమాండోలు తొలుత పేలుడు పదార్థాలను వాడి కాంపౌండ్లోకి చొరబడ్డారు.

సేఫ్ రూమ్లోకి వెళ్లక ముందే..

అమెరికా కమాండోలు మదురో గదిలోకి ప్రవేశించగా.. ఆయన భార్యతో కలిసి ప్రత్యేకమైన స్టీల్రూమ్లోకి వెళ్లే యత్నం చేశారు. కానీ, అప్పటికే ఆ గదిపై పట్టు సాధించిన దళాలు మదురోను అడ్డుకొని అదుపులోకి తీసుకొన్నాయి. వాస్తవానికి ఆ స్టీల్ గది డోర్ చాలా భారీగా ఉండటంతో.. దానిని మూయడం మదురోకు కూడా సాధ్యం కాలేదని ట్రంప్ ప్రెస్ కాన్ఫరెన్స్లో వెల్లడించారు. ఆ కాంపౌండ్లోకి ప్రవేశించిన ఐదు నిమిషాల్లోనే మదురోను బంధించడం విశేషం. ఒక వేళ మదురో స్టీల్ రూమ్లో తనను తాను బంధించుకొంటే.. చర్చలు జరిపేందుకు ఎఫ్బీఐ హోస్టేజ్ నెగోషియేటర్ను కూడా డెల్టాఫోర్స్ తమ వెంట తీసుకొచ్చింది. కానీ, ఆ అవసరం రాలేదు. తెల్లవారుజామున 4.29 గంటలకు మదురో దంపతులను హెలికాప్టర్ ఎక్కించి యుద్ధ నౌక యూఎస్ఎస్ ఐవా జిమా వద్దకు తరలించారు. అక్కడి నుంచి గ్వాంటనామో బేలోని నౌకా స్థావరంలో ఉంచి 757 ప్రభుత్వ విమానంలో మదురో (చీఱశీశ్రీఱం మీఱఎబతీశీ) దంపతులను అమెరికాకు తరలించారు.

# వెనెజువెలాలో పరిస్థితులు ఆందోళనకరం

●ప్రజల శ్రేయస్సు, భద్రతకు మా మద్దతు: భారత్ ●వెనెజువెలాలో నెలకొన్న పరిణామాలపై స్పందించిన భారత్
● నిశితంగా పరిశీలిస్తున్నామని విదేశాంగ శాఖ వెల్లడి

న్యూఢిల్లీ : వెనెజువెలాలో జరుగుతున్న పరిణామాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని భారత్ తెలిపింది. అమెరికా దాడులు, తదితర పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని పేర్కొంది. వెనెజువెలా ప్రజల శ్రేయస్సు, భద్రతకు భారత్ తన మద్దతు కొనసాగిస్తుందని తాజాగా విడుదల చేసిన ప్రకటనలో వివరించింది.ఃవెనిజువెలాలో ఇటీవల జరిగిన పరిణామాలు తీవ్రమైన ఆందోళనకు కారణమవుతున్నాయి. పరిస్థితి ఎలా మారుతుందో మేం దగ్గరగా గమనిస్తున్నాం. వెనిజువెలా సంక్షభంలో భాగమైన అన్ని పక్షలు చర్చలు, దౌత్య మార్గాలను ఆశ్రయించాలి. వెనిజువెలా ప్రజల భద్రత, సంక్షమానికి భారత్ మద్దతు ఇస్తోంది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం నెలకొనేలా సమస్యలను సంభాషణల ద్వారా, శాంతియుతంగా పరిష్కరించుకోవాలని అన్ని పక్షలను కోరుతున్నాంః అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. కారకాస్లోని భారత రాయబార కార్యాలయం ప్రవాస భారతీయులతో సంప్రదింపులు జరుపుతోందని విదేశాంగ శాఖ పేర్కొంది. సాధ్యమైన సహాయాన్ని అందించేందుకు రాయబార కార్యాలయం సిద్ధంగా ఉందని తెలిపింది.

అనవసర ప్రయాణాలు వద్దు :భారతీయులకు విదేశాంగ శాఖ హెచ్చరిక జారీ చేసింది. వెనెజువెలాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో, శనివారం కీలక సూచనలు జారీ చేసింది. వెనెజువెలాకు అనవసర ప్రయాణాలు పూర్తిగా నివారించాలని భారతీయ పౌరులను కోరింది. అలాగే ఇప్పటికే అక్కడ ఉన్న భారతీయులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని సూచించింది. కారాకాస్లోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులో ఉండాలి తెలిపింది

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోర్స్ను వెంటనే విడుదల చేయాలని అమెరికాను చైనా కోరింది. వెనెజువెలా ప్రభుత్వాన్ని కూల్చివేసే ప్రక్రియను ఆపాలని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించాలని అమెరికాకు బీజింగ్ సూచించింది. అమెరికా చర్య అంతర్జాతీయ చట్టాలు, ప్రాథమిక నిబంధనలను, ఐరాస చార్టర్ సూత్రాల్ని స్పష్టంగా ఉల్లంఘించడమేనని చైనా విదేశాంగ శాఖ తెలిపింది. లాటిన్ అమెరికా, కరేబియన్ లలో శాంతి, భద్రతలకు ముప్పు కలిగించే అమెరికా ఆధిపత్య ప్రవర్తనను చైనా గట్టిగా వ్యతిరేకిస్తుందని పేర్కొంది. అమెరికా నిర్ణయాన్ని ప్రమాదకర ఉదాహరణగా అభివర్ణించిన ఐరాస సోమవారం భద్రతా మండలి సమావేశం కావాలని కోరింది.




## తమిళనాడు, బెంగాల్లో
# ఎన్డిఏదే విజయం

విశ్వాసం వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్షా



చెన్నై : త్వరలో తమిళనాడు, బంగాల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా విశ్వాసం వ్యక్తం చేశారు. ఆదివారం తమిళనాడులోని పుదుకోట్టైలో జరిగిన బీజేపీ ర్యాలీలో అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. హరియాణాలో వరుసగా మూడోసారి విజయం సాధించామని, ఇప్పుడు తమిళనాడు, బంగాల్ వంతు వచ్చిందని పేర్కొన్నారు.అధికార డీఎంకే ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని, ఃఅవినీతి మంత్రుల సైన్యంతో రాష్ట్రం పురోగమించగలదా?ః అని అమిత్ షా ప్రశ్నించారు. డీఎంకే వంశపారంపర్య పాలనను శాశ్వతంగా కొనసాగించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని, కానీ ఆ కల నెరవేరదని పేర్కొన్నారు. తమిళనాడులో కుటుంబ రాజకీయాలకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. మరోవైపు బీజేపీతో జతకట్టిన అన్నాడీఎంకే చీఫ్ ఎడప్పాడి కె.పళనిస్వామి కూడా ర్యాలీలో ప్రసంగించారు.

# ఛత్తీస్ గఢ్లో భారీ ఎన్ కౌంటర్

12 మంది మావోలు మృతి



సుక్మా : ఛత్తీస్గఢ్ సుక్మా జిల్లాలో శనివారం భారీ ఎన్కౌంటర్ జరిగింది. మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పుల్లో..12 మంది మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా బలగాలు కూంబింగ్ చేస్తుండగా.. మావోయిస్టులు ఎదురుపడ్డి కాల్పులు జరిపారని పోలీస్ ఉన్నతాధికారులు తెలిపారు. కాల్పుల్లో మరణించిన వారిలో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. సంఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి."సుక్మా జిల్లా కిష్టారామ్ ప్రాంతంలో సాయుధ మావోయిస్టులు ఉన్నారనే నిఘా సమాచారంతో..సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాం. డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ బృందం దక్షణ బస్తర్ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్లో ఉంది. శనివారం ఉదయం 5.00 గంటల నుండి డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ , మావోయిస్టుల మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇప్పటివరకు, సెర్చ్ ఆపరేషన్ సమయంలో ఎన్కౌంటర్ స్థలం నుండి 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఆటోమేటిక్ ఆయుధాలు కూడా స్వాధీనం చేసుకున్నాం" ఉ బస్తర్ ఐజీ పి.సుందర్రాజ్.

# డేరా బాబాకు మళ్లీ పెరోల్

● 6 ఏళ్లలో 15వ సారి బయటకి!
● అత్యాచారం, హత్య కేసుల్లో 20 ఏళ్ల శిక్ష
● డిల్లీ ఎన్నికల వేళ మరోసారి 40 రోజుల వెసులుబాటు
● జైలు కంటే ఆశ్రమంలోనే ఎక్కువ ఉంటున్నారంటూ విమర్శలు



న్యూఢిల్లీ : అత్యాచారం, హత్య వంటి తీవ్రమైన నేరాల్లో దోషిగా తేలి 20 ఏళ్ల జైలు శిక్ష అనుభవిస్తున్న డేరా సచ్చా సౌదా చీఫ్ గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్ మరోసారి జైలు నుంచి బయటకు వచ్చారు. తాజాగా ఆయనకు మరో 40 రోజుల పెరోల్ మంజూరు చేసింది హరియాణా ప్రభుత్వం. గడిచిన ఆరేళ్లలో (2020 నుంచి) ఆయనకు జైలు నుంచి తాత్కాలిక ఊరట లభించడం ఇది 15వ సారి కావడం గమనార్హం. అయితే రామ్ రహీమ్కు జైలు గేట్లు ఎప్పుడు కావాలంటే అప్పుడు తెరుచుకుంటున్నాయని సిక్కు నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

15వ సారి విడుదల, ఇదీ లెక్క : రోహ్తక్లోని సునారియా జైలులో శిక్ష అనుభవిస్తున్న రామ్ రహీమ్, తరచూ పెరోల్పై బయటకు వస్తున్నారు. ప్రస్తుతం 40 రోజుల పెరోల్ మంజూరైంది. గత ఏడాది ఆగస్టులో కూడా ఆయనకు 40 రోజుల పెరోల్ ఇచ్చారు. అంతకుముందు ఏప్రిల్లో 21 రోజుల బెయిల్పై బయటకు వచ్చారు. గత ఏడాది జనవరిలో 30 రోజుల పెరోల్ తీసుకున్నారు. ఇలా 2020 నుంచి ఇప్పటివరకు మొత్తం 15 సార్లు ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు.

గతంలో ఎన్నికల టైమింగ్లోనే : ఇప్పుడు ఎన్నికలు లేనప్పటికీ, గతంలో ఆయన విడుదలైన సమయాలను పరిశీలిస్తే, అవి కచ్చితంగా ఎన్నికల కోసమేనన్న విమర్శలు ఉన్నాయి. గత ఏడాది (2025) ఫిబ్రవరి 5న దిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలకు ముందు, జనవరిలో ఆయనకు 30 రోజుల పెరోల్ లభించింది. 2024 అక్టోబర్ 5న హరియాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. దానికి సరిగ్గా నాలుగు రోజుల ముందు (అక్టోబర్ 1న) ఆయన 20 రోజుల పెరోల్పై బయటకు వచ్చారు. 2022 ఫిబ్రవరిలో పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలకు కేవలం రెండు వారాల ముందు కూడా ఆయనకు మూడు వారాల బెయిల్ లభించింది. ఇలా కీలకమైన ప్రతి ఎన్నికల సమయంలోనూ ఆయన బయట ఉంటూ ఓటు బ్యాంకును ప్రభావితం చేశారనే ఆరోపణలు ఉన్నాయి.




మదురోను బంధించిన అమెరికా ఇప్పటికే ఆయనను న్యూయార్క్ను తరలించింది. న్యూయార్క్ నగరంలోని డ్రగ్ ఎన్ఫోర్స్మెంట్ కేంద్రానికి (డీఈఏ) మదురోను తరలించారు. మదురో చేతులకు సంకెళ్లతో ఉన్న దృశ్యాలను అమెరికా విడుదల చేసింది. అందులో మదురోను ఇద్దరు అధికారులు డీఈఏ తరలిస్తున్నట్లుగా ఉంది. తర్వాత మదురోను న్యూయార్క్లోని మెట్రోపాలిటన్ డిటెన్షన్ సెంటర్ (ఎండీసీ)కు తరలించనున్నట్లుగా తెలుస్తోంది.




# కమ్మేస్తున్న పొగమంచు

### గజగజా వణుకుతున్న జనం



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలుగు రాష్ట్రాల్లో చలి తీవ్రత పెరిగింది. మరోవైపు పొగ మంచు కమ్మేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. ఇక ఏపీలోని అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో చలి తీవ్రత పెరిగింది. పొగమంచు దట్టంగా అలుముకుంది. ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోతున్నాయి. మినుములూరు, అరకులో 8 డిగ్రీల ఉష్ణోగ్రత ఉండగాపాడేరు, చింతపల్లిలో తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 10 గంటలైనా మంచుతెరలు తొలగడం లేదు. తెలంగాణలోని ఆదిలాబాద్, పటాన్ చెరువు, రామగుండం, నిజామాబాద్, రాజేంద్రనగర్, హనుమకొండ, నల్గొండ, హైదరాబాద్, హయత్ నగర్, భద్రాచలం, దుండిగల్, హకీంపేట్, మహబూబ్ నగర్, ఖమ్మం ప్రాంతాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ జిల్లాలలో అక్కడక్కడా శీతల గాలులు వీచే అవకాశం ఉంది. రానున్న రెండు రోజుల్లో చలితీవ్రత కాస్త తగ్గనుంది. సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది.

# సంక్రాంతి కానుకగా రైతు భరోసా

- శాటిలైట్ మ్యాపింగ్‌తో అనర్హులకు చెక్
- సాగులో ఉన్న భూమికే ప్రాధాన్యం!




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణలోని అన్నదాతలకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. సంక్రాంతి పండుగ లోపే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ మేరకు వ్యవసాయ, ఆర్థిక శాఖలు తమ కసరత్తును ముమ్మరం చేశాయి. ఈసారి గతానికి భిన్నంగా.. కేవలం వాస్తవంగా సాగులో ఉన్న భూములకే పెట్టుబడి సాయం అందేలా ప్రభుత్వం సరికొత్త నిబంధనలను అమలు చేస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన రైతు బంధు పథకంలో అనేక లోపాలు ఉన్నట్లు ప్రస్తుత ప్రభుత్వం గుర్తించింది. సాగుకు పనికిరాని కొండలు, గుట్టలు, రియల్ ఎస్టేట్ వెంచర్లు, కమర్షియల్ ప్లాట్లకు కూడా గతంలో పంట పెట్టుబడి సాయం అందేవి. ఈ వృథాకు అడ్డుకట్ట వేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సింథటిక్ ఎపర్చర్ రాడార్ () శాటిలైట్ మ్యాపింగ్ సాంకేతికతను వాడుతోంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ పరిధిలో ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ శాటిలైట్ సర్వే సత్ఫలితాలను ఇవ్వడంతో, ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా దీని ఆధారంగానే అనర్హులను తొలగిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు ఈ నివేదికల ఆధారంగా నిజమైన రైతులను గుర్తిస్తున్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం రాష్ట్రంలో సుమారు 65 లక్షల మంది రైతులు ఈ పథకానికి అర్హులుగా తేలే అవకాశం ఉంది. ఎకరానికి రూ. 6 వేల చొప్పున పెట్టుబడి సాయాన్ని ప్రభుత్వం పంపిణీ చేయనుంది. ఈ యాసంగి సీజన్‌లో సుమారు కోటిన్నర ఎకరాలకు ఈ పథకం వర్తించనుండగా.. దీనికోసం సుమారు రూ. 9, వేల కోట్లు అవసరమవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేసింది. గత వానకాలం సీజన్‌లో 69.40 లక్షల మంది రైతులకు రూ. 8,744 కోట్లు పంపిణీ చేసిన ప్రభుత్వం.. ఈసారి నిబంధనల కఠినత వల్ల లబ్ధిదారుల సంఖ్యలో స్వల్ప మార్పులు ఉండవచ్చని భావిస్తోంది. కాగా, గత కొంత కాలంగా ప్రస్తుత యాసంగి సీజన్‌లో కూడా రైతు భరోసా ఎప్పుడు వేస్తారన్న విషయమై స్పష్టత లేకుండా గడిచింది. అయితే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను త్వరలోనే నిర్వహించాలన్న ఆలోచన నేపథ్యంలో ఈ సంక్రాంతికి రైతు భరోసా నిధులు ఇస్తారన్న ప్రచారం జరుగుతున్నది. ఏదేమైనా ఎన్నికలు ఉన్నప్పుడే రైతు భరోసా అన్నది కాంగ్రెస్ విధానమని స్పష్టంగా కనిపిస్తున్నది. రేవంత్ ప్రభుత్వం ఈ వైఖరిని విడనాడితే మంచిదని రైతు నిపుణులు చెబుతున్నారు. రైతులను రుణ విముక్తులను, వడ్డీ వ్యాపారుల వేధింపుల నుంచి కాపాడటానికి ఉద్దేశించిన ఈ గొప్ప పథకాన్ని ఎన్నికల కోసం వాడుకోకుండా నిరంతరం ఎన్నికలతో సంబంధం లేకుండా సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తేనే పథకం ఉద్దేశం నెరవేరుతుందన్న వాస్తవాన్ని గుర్తించాలని చెబుతున్నారు.

# తిరుమలలో వైభవంగా ప్రణయ కలహోత్సవం

- నిర్విఘ్నంగా వైకుంఠ ద్వార దర్శనాలు
- 12 గంటల్లోపు భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు పూర్తి



తిరుమల : తిరుమల శ్రీవారి ఆలయంలో ఆదివారం సాయంత్రం ప్రణయ కలహోత్సవం వేడుకగా జరిగింది. ప్రతి సంవత్సరం వైకుంఠ ఏకాదశికి సరిగ్గా ఆరో రోజు, అధ్యయనోత్సవంలో 17వ రోజు తిరుమలలో ప్రణయ కలహోత్సవం నిర్వహించడం ఆనవాయితీ.ఇందులో భాగంగా సాయంత్రం 4 గంటలకు శ్రీ మలయప్పస్వామివారు పల్లకి ఎక్కి మహాప్రదక్షిణ మార్గంలో స్వామి పుష్కరిణి వద్దకు వచ్చారు. ఇంతలో అమ్మవార్లు చెరొక పల్లకిపై అప్రదక్షిణంగా స్వామివారికి ఎదురుగా వచ్చి నిలుచున్నారు. పురాణ పఠనం జరుగుతుండగా అమ్మవార్ల తరఫున జియ్యంగార్లు పూలచెండ్లను స్వామివారిపై మూడుసార్లు విసిరి వేసారు. స్వామివారు బెదిరినట్లుగా నటించి తానేమి తప్పు చేయలేదని అమ్మవార్లను ప్రాధేయపడతారు.అనంతరం అమ్మవార్లు శాంతించి స్వామివారికి ఇరువైపులా చేరి కర్పూరహారతులు అందుకుని ఆలయానికి చేరుకున్నారు. ఆ తరువాత ఆస్థానం నిర్వహించారు. ఈ ఉత్సవంలో శ్రీ నమ్మాళ్వార్ రచించిన ఆళ్వార్ దివ్య ప్రబంధంలోని పాసురాలను నిందాస్తుతి శైలిలో అర్చకులు పారాయణం చేయడం ప్రత్యేకత.ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.అనంతరం టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి మీడియాతో మాట్లాడుతూ ప్రణయ కలహోత్సవాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. మరోవైపు ఆరో రోజు వైకుంఠ ద్వార దర్శనాలు నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయని చెప్పారు.ముఖ్యంగా ఐదోరోజు శనివారం అత్యధికంగా దాదాపు 89 వేల మందికి దర్శనం కల్పించినట్లు చెప్పారు. ఇందులో సర్వ దర్శనానికి విచ్చేసిన సామాన్య భక్తులకు ఏఐ టెక్నాలజీ సాయంతో క్యూలైన్లలోకి ప్రవేశించిన 12 గంటల్లోపే దర్శనం చేయించినట్లు పేర్కొన్నారు.అన్ని విభాగాలు సమన్వయంతో పని చేస్తూ ఎప్పటికప్పుడు క్యూలైన్ల నిర్వహణను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారని చెప్పారు.జనవరి 8వ తేది వరకు ఇదేవిధంగా భక్తులకు త్వరితగతిన దర్శనం కల్పించేందుకు అధికారులందరూ సమిష్టి కృషి చేస్తున్నారని తెలియజేశారు.

# కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి

### 70 కోట్ల బీసీలకు న్యాయం చేయని కేంద్ర ప్రభుత్వ వైఖరిపై మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ విమర్శ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : దేశ జనాభాలో దాదాపు 70 కోట్ల మంది ఉన్న వెనుకబడిన తరగతుల (బీసీలు) కోసం కేంద్ర ప్రభుత్వంలో ఇప్పటివరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయకపోవడం ఘోరమైన అన్యాయం అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు తగిన ప్రాధాన్యం, బడ్జెట్ కేటాయింపులు లేకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు.తెలంగాణ విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, బీసీల సంక్షేమం పేరుతో కేంద్రం మాటలకే పరిమితమవుతోందని, వాస్తవంగా అమలు చేసే విధానాలు మాత్రం కనిపించడం లేదన్నారు.క్రిమిలేయర్ పేరిట బీసీలపై అనేక ఆంక్షలు విధిస్తూ, అవకాశాలను కుదించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.

బీసీలకు తగిన బడ్జెట్ లేదు రాజకీయంగా నిర్లక్ష్యం బీసీల సంక్షేమానికి తగిన స్థాయిలో బడ్జెట్ కేటాయింపులు లేవని, కేంద్రం కావాలనే బీసీలను పక్కన పెట్టి పాలన సాగిస్తోందని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీలకు కేంద్ర మంత్రిత్వ శాఖ లేకపోవడం బీసీల పట్ల ప్రభుత్వ వైఖరిని స్పష్టంగా చూపుతోందన్నారు.అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలి బీసీల హక్కుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని, కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా, కులగణన లెక్కలను తక్షణమే బహిర్గతం చేయాలని, గణాంకాల ఆధారంగా బీసీలకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు.వేముల రామకృష్ణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే నిర్వహించాలని స్పష్టం చేశారు.ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు న్యాయం చేయకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర ఉద్యమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు.

బీసీలకు తీవ్ర నష్టం కలిగించే జీవో నంబర్ 46ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

**ఈ కార్యక్రమంలో**

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సత్యనారాయణ,జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ,నందగోపాల్, ఉదయ్, కృష్ణ వేణు, రాఘవేంద్ర తదితర బీసీ, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

**బీసీల హక్కుల కోసం పోరాటం తప్పదు**

బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఇక మౌనం వీడాలని, అవసరమైతే రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని నేతలు పిలుపునిచ్చారు.బీసీల రాజకీయ, సామాజిక, ఆర్థిక హక్కుల సాధన కోసం పోరాటం మరింత ఉధృతం అవుతుందని

### బీసీల లెక్క తేల్చరా

# ప్రతిపక్షాల మౌనం ఎందుకు?

- ఎంపీటీసీ-జడ్పీటీసీ ఎన్నికల్లో బీసీలకు ఎన్ని సీట్లు
- పార్టీ పరంగా వద్దే వద్దు..చట్టపరంగా అమలు చేయాలి
- మరోవైపు ఎంపీటీసీజడ్పీటీసీ ఎన్నికలకు పంచాయతీ రాజ్ శాఖ హడావుడి
- బీసీలపై అధికార పార్టీ వైఖరిపై మండిపడుతున్న బీసీలు
- సర్పంచ్ ఎన్నికల్లో 'సత్తా చాటాం' అంటున్న కాంగ్రెస్‌కు అసెంబ్లీ రద్దు చేసి ఎన్నికలకు వెళ్లే దమ్ముందా?
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గవ్వల భరత్ కుమార్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ రాజకీయాల్లో బీసీల అంశం మరోసారి కేంద్రబిందువుగా మారింది. ఒకవైపు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై స్పష్టత ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, మరోవైపు మాత్రం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు పంచాయతీ రాజ్ శాఖను సన్నద్ధం చేస్తూ రాజకీయ ప్రయోజనాల కోసం వేగం పెంచడం తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.దీని పై జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వల భరత్ కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్ల అంశంలో లెక్క తేల్చకుండా, మాట తప్పి మడమ తిప్పిన కాంగ్రెస్ వైఖరి మండి పడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఎక్కడికి పోయాయన్న ప్రశ్నలు ఇప్పుడు గల్లీ నుంచి గద్దె వరకు వినిపిస్తున్నా...అధికార పార్టీకి కనువిప్పు కలగటం లేదని ఎద్దేవా చేశారు.బీసీల జనాభా లెక్కలు, చట్టబద్ధత, కేంద్రానికి పంపాల్సిన బిల్లులు అంటూ నెలల తరబడి నాన్చుతున్న ప్రభుత్వం, ఎంపీటీసీజడ్పీటీసీ ఎన్నికల విషయంలో మాత్రం అత్యంత ఉత్సాహంగా వ్యవహరించడం వెనుక రాజకీయ స్వార్థమే అని భరత్ కుమార్ మండిపడ్డారు. ఓట్ల కోసం ఎన్నికల నిర్వహణలో మాత్రం అత్యుత్సాహం చూపుతున్నారని ఆరోపించారు. ఇదేనా కాంగ్రెస్ చెప్పుకునే 'సామాజిక న్యాయం' అని నిలదీశారు. సర్పంచ్ ఎన్నికల్లో

**సత్తా చాటామన్న కాంగ్రెస్ నిజమేనా?**

సర్పంచ్ ఎన్నికల్లో కొద్ది స్థానాల్లో వచ్చిన ఫలితాలను చూపిస్తూ 'ప్రజలు మాతోనే ఉన్నారు' అని కాంగ్రెస్ నేతలు గొప్పలు చెప్పుకోవడం రాజకీయ వర్గాల్లో హాస్యాస్పదంగా మారింది అన్నారు.అసలు ఆ ఎన్నికల్లో బీసీ వ్యతిరేక ఓటు స్పష్టంగా కనిపించిందన్న నిజాన్ని కాంగ్రెస్ కావాలనే విస్మరిస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాల్సిన ప్రతిపక్షాలు కూడా ఈ విషయంలో స్పష్టమైన పోరాటం చేయలేకపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీల రిజర్వేషన్ల అంశంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టాల్సిన సమయంలో, ప్రతిపక్షాలు కేవలం ప్రకటనలకే పరిమితమవుతున్నాయని ఆరోపించారు.

ప్రస్తుతానికి బీసీలు మౌనంగా ఉన్నారనే భావనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే అది పెద్ద రాజకీయ తప్పిదమేనని హెచ్చరించారు. రాబోయే ఎన్నికల్లో బీసీ వ్యతిరేకులకు తగిన గుణపాఠం తప్పదని గవ్వల భరత్ కుమార్ హెచ్చరించారు.

# లూయిస్ బ్రెయిలీ ఎంతో గొప్ప వ్యక్తి

- అంధుల భవిష్యత్తుకు బాటలు వేసిన లూయిస్
- 16 ఏళ్లుగా ఆయన స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః లూయిస్ బ్రెయిలీ ఎంతో గొప్ప వ్యక్తి అని, ఆయన చూపిన దారి ఎంతో మంది అంధుల భవిష్యత్తు బంగారు మయంగా మారిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. లూయిస్ బ్రెయిలీ జన్మదినం సందర్భంగా ఆయన స్ఫూర్తితో గత 16ఏళ్లుగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోంది స్వచ్ఛంద సంస్థ..త్రిశూల్ ప్రొప్రైటర్ వెంకటేశ్ గౌడ్, సంఘ సేవకులు వెంకట్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత రామ్మోహన్, డివిన్ సేవా సమితి వ్యవస్థాప అధ్యక్షులు డివిన్ నర్సింగ్ తదితరులు గత పదహారు ఏళ్లుగా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించి..పలువురిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.చూపు లేని లక్షలాది మంది జీవితాలకు చదువు, ఆత్మవిశ్వాసం, స్వావలంబనను అందించిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ. ఆయన ఆవిష్కరించిన 'బ్రెయిలీ లిపి' ప్రపంచవ్యాప్తంగా చూపులేని వారికి అక్షరజ్ఞానం అందిస్తూ మానవ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయింది.1809 జనవరి 4న ఫ్రాన్స్‌లోని కూవ్రే గ్రామంలో జన్మించిన లూయిస్ బ్రెయిలీ, గుర్రపు జీనులు తయారు చేసే సైమన్-రెనే బ్రెయిలీ కుమారుడు. మూడేళ్ల వయసులో తండ్రి వర్క్‌షాప్‌లో ఆడుకుంటూ పదునైన ఆల్ పరికరంతో ఒక కన్ను దెబ్బతింది. అప్పట్లో సరైన వైద్యం అందకపోవడంతో ఇన్ఫెక్షన్ రెండో కంటికీ వ్యాపించి, ఐదేళ్లకే పూర్తిగా చూపు కోల్పోయారు.

చూపు కోల్పోయినా లూయిస్ విద్యాభ్యాసంపై వెనక్కి తగ్గలేదు. పదేళ్ల వయసులో పారిస్‌లోని రాయల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ బ్లైండ్ యూత్‌లో స్కాలర్‌షిప్‌తో చేరారు. అప్పట్లో ఉపయోగంలో ఉన్న ఉబ్బెత్తు అక్షరాల పద్ధతి (హాయీ సిస్టమ్) చదవడానికి క్లిష్టంగా ఉండటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. 1821లో ఫ్రెంచ్ సైనిక అధికారి చార్లెస్ బార్బియర్ రూపొందించిన 12 చుక్కల 'నైట్ రైటింగ్' విధానాన్ని గమనించిన లూయిస్, దానిని మరింత సరళంగా మార్చారని వారు కొనియాడారు.

# సమాజంలో కుల వివక్షతను రూపుమాపాలి

### ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం జాతీయ చైర్మన్ వడ్లమూరి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః సమాజంలో నేటికీ కుల వివక్షత కొనసాగడం ధారుణమని, దీనిని రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం జాతీయ ఛైర్మన్ వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపునిచ్చారు. ఆదివారం హిమాయత్ నగర్ లో జరిగిన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులుగా పోటీచేస్తున్న పి అశోక్ కుమార్ గెలిపించాలని పిలుపునిస్తూ ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ ఫోరం తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ తీర్మానం చేయడం జరిగిందని ఫోరం రాష్ట్ర అధ్యక్షురాలు ఎం దశకుమారి తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఫోరం జాతీయ చైర్మన్, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పాల్గొని మాట్లాడుతూ భారతీయ న్యాయ వ్యవస్థ లో నేటికీ కుల వర్ణన వివక్షత పనిచేయడం అత్యంత ధారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. జ్యుడీషియల్ వ్యవస్థలో ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ పట్ల వివక్షత అణచివేత ప్రదర్శిస్తున్నారని, న్యాయ విభాగంలో ప్రభుత్వపరంగా ఎస్సీ ఎస్టీలకు చెందాల్సిన పలు జ్యుడీషియల్ ఆఫీసర్ పోస్టులు, జడ్జీలు దక్కనీయకుండా ఆధిపత్య వర్గం అడ్డుకుంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయవాదుల మీద జరుగుతున్న దాడులు హత్యాకాండలో బలవుతున్నది మెజార్టీ ఎస్సీ ఎస్టీ అడ్వకేట్లని ప్రకటించారు. ఎస్సీ ఎస్టీ అడ్వకేట్ల సంక్షేమం, వారి హక్కులు భవిష్యత్తు పట్ల మనువాద ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన అవకాశాలు రానీయకుండా జ్యుడీషియల్ వ్యవస్థలో కుల దురంహాకార కుల అహంకార వర్గం అణచివేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కోర్టులోను న్యాయవ్యవస్థలోను బార్ కౌన్సిల్లో కూడా అన్యాయం జరుగుతుందన్నారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని సీఎం రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ జూనియర్ న్యాయవాదులకు నెలకు రూ.10 వేల ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ న్యాయవాదులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని పెన్షన్ ఇన్సూరెన్స్ సదుపాయం, ఆరోగ్య బీమా, హెల్త్ కార్డులను ఐదు లక్షలకు పెంచాలని,ఎస్సీ ఎస్టీ న్యాయవాదులకు డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో అవకాశం కల్పించాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , ఎస్సీ ఎస్టీ కేసులలో35 బిఎన్ఎస్ఎస్ పోలీసు స్టేషన్ బైల్ ఇవ్వరాదని కోరారు. ఈ సమావేశంలో ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి రాజలింగం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, డి గోవర్ధన్, గౌరవ అతిథులు అంబేద్కర్ లాయర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షులు సామ్రాట్ నరేందర్, ఫోరం చీఫ్ అడ్వైజర్ డా. బి ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.




# నక్కపల్లిలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- 54 మందికి రూ.29 లక్షల, 90 వేల 593 రూపాయల చెక్కులు అందజేసిన హోం మంత్రి అనిత
- 76 మంది టిడిపి కార్యకర్తలను సత్కరించిన మంత్రి
- అడ్డురోడ్డు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన మంత్రి అనిత



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో మేజర్ న్యూస్ :- నక్కపల్లి మండలంలోని మంత్రి క్యాంప్ కార్యాలయం వద్ద హోం మంత్రి వంగలపూడి అనిత సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పాయకరావుపేట నియోజకవర్గ పరిధిలోని 54 మందికి సుమారు రూ 29 లక్షల, 90 వేల 593 రూపాయల విలువైన చెక్కులను మంత్రి అందజేశారు. అనంతరం నక్కపల్లిలోని హోం మంత్రి అనిత నివాసం వద్ద నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కార్యకర్తలకు సన్మాన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా 76 మంది కార్యకర్తలను మంత్రి ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమం అనంతరం కార్యకర్తలతో కలిసి ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ,అడ్డరోడ్ జంక్షన్‌ను రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 16 నెలలుగా ఎన్డీఏ ప్రభుత్వ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. రేపు రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ సీఎం రమేష్ పాయకరావుపేట నియోజకవర్గానికి రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయనున్నామని, పాయకరావుపేట నియోజకవర్గంలో సుమారు 25 వేల మందికి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేయనున్నట్లు వెల్లడించారు. అలాగే రేపు ఉచితంగా 2600 మంది పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గత పాలనలో గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు.



# 9న పవన్ పిఠాపురం రాక...



పిఠాపురం: కాకినాడ జిల్లా పిఠాపురంలో సంక్రాంతి సంబరాలు మొదలు కానున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురంలో సంబరాలు అంబరాన్నంటేలా చేయాలని ప్రణాళికను సిద్ధం చేస్తున్నారు. ఈనెల 9,10,11 తేదీల్లో సంబరాలు ఉంటాయని అధికారులు స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో ఈనెల 9,10,11 తేదీల్లో అత్యంతవైభవోపేతంగా సంక్రాంతి సంబరాలు జరగనున్నాయి. ఇందుకోసం కళాకారుల నిర్వాహణకు, ఛార్జీలకు రూ.4.80 లక్షలు విడుదల చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర యువజనసర్వీసులు క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఈ సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఈ బాధ్యతలను కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ అపూర్వ భరత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. పిఠాపురం పాతబస్టాండు వద్ద రాజీవ్ గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో వేడుకలను నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. గోపూజ, భోగిపండ్లు వేసే వేడుక, ఫ్యాన్సీ డ్రస్, పిండి వంటలు, రంగ వల్లుల పోటీలు నిర్వహిస్తారు. పట్టు, వ్యవసాయ, ఉద్యానవన, మత్స్యశాఖ, పశుసంవర్ధక, ఐసీడీఎస్ శాఖలు కార్యక్రమాల నిర్వాహణలో ప్రధాన పాత్ర పోషించనున్నాయి. మొత్తం 27 కళారూపాలు, ఇతర ప్రాంతాల నుండి 300 మంది కళాకారులు ఈ వేడుకల్లో పాలుపంచుకోనున్నారు. సంక్రాంతి సంబరాల నిర్వాహణకు పోలీసు శాఖ నుండి 250 మంది బందోబస్తు నిర్వహించనున్నారు. జిల్లా అధికారుల పర్యవేక్షణలో అన్ని సక్రమంగా జరగాలని, ఫ్లెక్సిల ప్రొటో కాల్ వివాదాలు లేకుండా చేయాలని ఇప్పటికే డీఆర్వో వెంకట్రావు స్పష్టం చేశారు.

**పట్టణమంతా వెలుగులు.. 9న పవన్‌రాక**

మూడు రోజుల పాటు ప్రతీ దుకాణానికి ప్రత్యేక లైటింగ్ ఏర్పాటు చేయడానికి చాంబర్ ఆఫ్ కామర్స్ సంఘం నాయకులు సహకరిస్తున్నట్లు అధికారులకు తెలిపారు. పిఠాపురం దూళ్ల సంత నుండి, ఉప్పాడ బస్టాండు, పాదగయ జంక్షన్ వరకూ వెలుగులు విరజిమ్మనున్నాయి. ఈనెల 9న పవన్ పిఠాపురం రానున్నారు. ఉదయం మంగళగిరి నుండి ప్రత్యేక విమానంలో రాజమండ్రి అక్కడ నుండి హెలికాప్టర్‌లో పిఠాపురం ఆర్ ఆర్ బిహెచ్ ఆర్ క్రీడా ప్రాంగణంలో ఉన్న హెలిప్యాడ్ వద్దకు పవన్ చేరుకుంటారు. ఓబిఎస్‌లో ఏర్పాటు చేసిన సంక్రాంతి సంబరాల్లో పాల్గొంటారు. అదే రోజు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారు. అనంతరం ఆయన కాకినాడ రంగరాయ మెడికల్ కళాశాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారు. ఈమేరకు ప్రభుత్వం పవన్ టూర్ షెడ్యూల్ విడుదల చేసింది.

# కలర్స్

LIFE IS A RAINBOW




**వైభవంగామాతృ భాషపై మమకారం పెంచేలా... తెలుగు వైభవం చాటిచెప్పిన మహనీయులను గుర్తుకు తెచ్చుకునేలా.. మన సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా.. ఆంధ్రా సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో గుంటూరు శివారులో గల శ్రీ సత్యసాయి స్పిరిచ్యువల్ సిటీ ప్రాంగణంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ అధ్యక్షతన జరుగుతున్న ఈ సభలను శ్రీనివాస కల్యాణంతో ప్రపంచ తెలుగు మహాసభలకు శ్రీకారం చుట్టారు. తెలుగు భాషాభిమానులు , వేలాదిగా తరలి వచ్చిన ఈ సభల గురించి ఓ సారి పరికిస్తే..**









60 దేశాలకు పైగా విదేశీ ప్రతినిధులు, తెలుగు పండితులు, కళాకారులు, చలనచిత్ర, సాహిత్య, సాంస్కృతిక వ్యక్తులు పాల్గొన్నారు. వీరిలో మారిషస్, మలేషియా, శ్రీలంక, ఫిజీ, అమెరికా, బ్రిటన్, కెనడా, రష్యా మొదలైన దేశాల నుంచి వచ్చిన ప్రతినిధులు తెలుగు భాషపై అభిమానాన్ని వ్యక్తం చేశారు. . ఈ మహాసభల ద్వారా తెలుగు సాంస్కృతిక విలువలను ప్రపంచానికి చాటడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. తెలుగు సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పేలా జరిగి ఛాయాచిత్ర ప్రదర్శన కనుల పండువ చేసింది. ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పమిడిఘంటం శ్రీనరసింహ, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రఘురాం, విశ్వయోగి విశ్వంజీ, తానా మాజీ అధ్యక్షులు తోటకూర ప్రసాద్ తదితరులు తెలుగు మహాసభలకు హాజరయ్యారు. ఆధ్యాత్మిక వేదికలో కన్నుల పండువగా, వైభవంగా జరిగిన శ్రీనివాస కల్యాణాన్ని వీక్షంచేందుకు భక్తులు తరలివచ్చారు.

అనంతరం సభలో మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్ మాట్లాడారు. ప్రపంచంలో 50 దేశాల్లో తెలుగు మాట్లాడేవారు ఉన్నారని గోకుల్ చెప్పారు. తెలుగు మహాసభలు.. భాష, నాగరికతను మాత్రమే కాకుండా.. ఆధ్యాత్మిక వారసత్వాన్ని నిర్వహించుకునే విధంగా ఉన్నాయన్నారు. తెలుగు మహాసభల నిర్వహణ ఆంధ్ర సారస్వత పరిషత్తు దూరదృష్టికి నిదర్శనం అని చెప్పారు. తెలుగు భాష సంస్కృతిని ప్రాంతీయ వారసత్వాన్ని ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిపారన్నారు. భారత్‌లో తెలుగు మూడో అత్యధిక మంది మాట్లాడే భాషగా ఉందన్నారు.

: **వేయి మంది కవులతో కవి సమ్మేళనం :** శ్రీ జాషువా ఌ కరుణశ్రీ వేదికపై వేయి మంది కవులతో మన అమరావతి కి, తెలుగు తల్లికి ఆంధ్ర మేవ జ : తే అని తపియిస్తూ కవితా నీరాజనం.

**సాహితీ సదస్సుల యజ్ఞం**కవి శ్రీనాధ వేదికపై తెలుగు సాహిత్యంలోని అతిరథ మహా రథులైన రచయితలు, కవులు పాల్గొనగా నిర్వహించ బోతున్న 20 తెలుగు సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక, ఆధ్యాత్మిక సదస్సులు.

**అవధాన వైభవం :** ప్రతి రోజూ సాయంత్రం 7.30 లకు శ్రీ కొప్పరపు ఌ తిరుపతి వేంకట కవుల కు నీరాజనా మహా అవధానులచే శ్రీ శ్రీనాధ మహాకవి వేదికపై అష్టావధాన కార్యక్రమాలు.

**200 మంది గాయకుల తో చలన చిత్ర గాన నీరాజనం :** శ్రీ ఘంటసాల ఌ ఎస్.పీ.బాలు వేదికపై ప్రముఖ గాయనీ గాయకులచే తెలుగు తల్లికి కరోకె మాధ్యమంలొ చలన చిత్ర గీతాల గ్గాన నీరాజనం

**ఆధ్యాత్మిక వేదిక దివ్య సౌరభం :**శ్రీ తూము నరసింహదాసు ఆధ్యాత్మిక వేదికపై చిదంబరం శ్రీ నటరాజ శివ గామి కళ్యాణం, శ్రీ శ్రీనివాస కళ్యాణం, శ్రీ ఘటీ వల్లీ దేవ సేన సుబ్రహ్మణ్య కళ్యాణముల నిర్వహణ, ప్రాచీన సనాతన ధర్మ పీఠాధిపతుల దివ్య సందేశాలు, ప్రముఖ కళాకారులచే ఆధ్యాత్మిక భక్తి గీతాల గానం, నృత్య ప్రదర్శనలు, ప్రముఖులచే ప్రవచన కార్యక్రమాలు.

**నాద నీరాజనం:** ప్రముఖ కర్ణాటక సంగీత గురువులు మోదు మూడి సుధాకర్ నేతృత్వంలో 108 మంది సంగీత విద్వాంసులచే తెలుగు వాగ్గేయ కారుల కృతులతో మన దివ్య అమరావతి గాన నీరాజనం.

**ప్రాంగణంలో తెలుగు తేజాలు :** జానపద కళలు తప్పేట గుళ్ళు, గరగలు, కోలాటం, కర్ర సాము ప్రాంగణ మంతా ప్రదర్శనలు. సంచార జాతుల కళా కారుల ప్రదర్శనలు.

**అద్భుత ప్రత్యేక ఆకర్షణలు:** శ్రీ రస రాజు రచనతో, డా.గజల్ శ్రీనివాస్ సంగీత , గానంతో తెలుగు వైభవం రూపొందించిన తెలుగు తోరణం, తెలుగు గడ్డపై విలసిల్లుతున్న మన పురాతన దేవాలయాల

**తెలుగు భాష పరిరక్షణకు నడుం బిగించాలి:**తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాష తెలుగును తప్పని సరిగా నేర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కోరారు. కొందరు తెలుగు భాషను విస్మరిస్తూ ఆంగ్ల భాషను ప్రోత్సహిస్తున్నారని ఇది సరికాదన్నారు. గుంటూరులో రెండో రోజు జరిగిన మూడో ప్రపంచ తెలుగు మహా సభల్లో పాల్గొని జస్టిస్ జయసూర్య ప్రసంగించారు. ఆంగ్లభాషను నేర్చోకోవచ్చు కానీ మాతృభాష తెలుగును ఎప్పటికీ విస్మరించకూడదని సూచించారు. మాతృభాష తెలుగును అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఆయన తెలుగు భాష పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

**మారిషస్ దేశం అందరికీ ఆదర్శంగా:** తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని జనసేన ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గుంటూరులో కొనసాగుతోన్న మూడో ప్రపంచ తెలుగు మహా సభల్లో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటున్నా మార్పు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**రాష్ట్రప్రభుత్వం తెలుగుకు వెలుగు :**సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇద్దరూ తెలుగు భాషాభిమానులేనని మాతృబాష అభివృద్ధికి మరింత చర్యలు తీసుకుంటారని విశ్వాసం తనకుందన్నారు. మారిషస్ దేశంలో తెలుగు భాషా అభివృద్ధి కోసం అక్కడి దేశాధ్యక్షుడు అనేక చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. తెలుగు భాష సహా తెలుగువారి ఆచార వ్యవహారాలు, సంస్కృతి సాంప్రదాయాలను మారిషస్ దేశం గౌరవిస్తుందన్నారు. మారిషస్ దేశం వారి మాతృ భాష పరిరక్షణలో అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్న మండలి బుద్ధప్రసాద్ మారిషస్లో ఒకటి నుంచి పీజీ వరకు తెలుగు భాషను నేర్పే అవకాశం కల్పించారన్నారు. మారిషస్ను ఆదర్శంగా తీసుకుని రాష్ట్రప్రభుత్వం తెలుగుకు వెలుగు కల్గించాలన్నారు.

**5వ తేదీన రేవంత్ రెడ్డి :** జనవరి 5వ తేదీన జరిగే ముగింపు వేడుకలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్నారు. ఈ మహాసభల్లో ప్రపంచ తెలుగు సమాఖ్య అనుబంధ సంస్థల ప్రతినిధుల సమావేశం, వాణిజ్య, పారిశ్రామిక వేత్తల సదస్సులు జరగనున్నాయి. విదేశా ల్లో ఉన్న తెలుగు సంఘాల నాయకులు కూడా ఈ మహాసభల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వస్తున్నారు. ఈ మహాసభల్లోనే 10 మందికి బిజినెస్ యాచీవర్ అవార్డులు ఇవ్వనున్నారు. రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో పాటుగా మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రెండు రాష్ట్రాలకు చెందిన మంత్రులు హాజరవుతున్నారు.

**సినీ ప్రముఖుల రాక :** ఇక.. సినీరంగం నుంచి చిరంజీవి, బాలకృష్ణ, జయప్రద, జయసుధతోపాటు దర్శకుడు రాఘవేంద్రరావు, మురళీమోహన్, ఇతర ప్రముఖులు హాజరవుతున్నారు. వివిధ రంగాల్లో అగ్ర స్థానాల్లో కొనసాగుతున్న తెలుగు ప్రముఖులను ఈ మహా సభలకు ఆహ్వానించారు. ఈ సమావేశాల్లో తెలుగు భాష ఔన్నత్యం కోసం తీసుకునే నిర్ణయాలు, చేసే తీర్మానాలు భవిష్యత్ కు గేమ్ ఛేంజర్ గా నిలుస్తాయని నిర్వాహకులు చెబుతున్నారు. ఈ మూడు రోజులు పలు కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు.

–గొట్టిపాటి నాగేశ్వరరావు
బ్యూరో ప్రతినిధి – ఒంగోలు
70360 00444



## మళ్లీ పుస్తకాలవైపు

ష్ట్ర శాసనసభ ఉపసభాపతి కె. రఘురామకృష్ణంరాజు సభకు అధ్యక్షత వహించారు. ఎలక్ట్రానిక్ తెరలపై పుస్తకాలను చదవడం ఇబ్బందికరమైంది అందుకే నిజమైన పాఠకులంతా మళ్లీ పుస్తకాలవైపు మళ్లుతున్నారని కె. రఘురామకృష్ణంరాజు అన్నారు. త్వరలో టికెట్టుకొనైనా పుస్తక మహొూత్సవాలకు హాజరయ్యే స్థాయిలో పుస్తకాల పట్ల ఆదరణ పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో పుస్తకమహొూత్సవానికి స్థలం కేటాయించే అంశాన్ని సానుకూలంగా పరిశీలించేలా తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రంథాలయాలను పునరుజ్జీవింపజేయాలని, ప్రభుత్వాలకున్న పరిమితులను అర్థం చేసుకుంటూ, ఈ పనికి రాష్ట్రంలోని భాషాభిమానులూ, పుస్తకప్రియులంతా నడుంకట్టాలని పిలుపునిచ్చారు.





## ఉగాదికి మారిషస్‌లో జాతీయ సెలవు



ఃఃమారిషస్‌లో ఉగాదిని తెలుగు సంస్కృతి, సంప్రదాయాలతో జరుపుకుంటాం. ఉగాదికి మారిషస్‌లో జాతీయ సెలవుగా ప్రకటించాం. భాష, సంస్కృతి కాపాడటం ప్రతి దేశ బాధ్యతే కాదు అత్యవసరం కూడా. 50 దేశాల్లో తెలుగును మాట్లాడుతున్నారు. మారిషస్ సంస్కృతిలో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు అంతర్భాగం. మారిషస్‌లో తెలుగును తృతీయ భాషగా గుర్తించాం. ఏపీ అవతరణ దినోత్సవాన్ని మారిషస్‌లోనూ జరుపుకుంటారు. మారిషస్‌లో తెలుగు సాహిత్యం, భాష ప్రోత్సాహానికి చంద్రబాబు కృషి చేశారు. తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న చంద్రబాబును అభినందిస్తున్నానుఃః అని మారిషస్ అధ్యక్షుడు ధరమ్‌బీర్ అన్నారు. మారిషస్ అధ్యక్షుడు ‹తెలుగు మా హృదయ భాష, విదేశాల్లో కూడా దాని మధురత్వం మమ్మల్ని ఆకట్టుకుంటుంది‹ అని చెప్పగా, అమెరికా నుంచి వచ్చిన పండితుడు ‹ప్రపంచవ్యాప్తంగా తెలుగు మా గుర్తింపు, దాని సాహిత్యం మా ఆత్మవృత్తి‹ అని పేర్కొన్నారుతెలుగు భాష సంస్కృతి ప్రవాసుల అంతర్భాగంలో ఉందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఉగాది పండుగకు ఎంత ప్రాముఖ్యం ఉంటుందో, మారిషస్‌లో కూడా అంతే ప్రాముఖ్యం ఉందని ధరమ్ బీర్ గోకుల్ పేర్కొన్నారు. అక్కడి ప్రజలు కూడా ఎంతో వైభవంగా ఉగాదిని నిర్వహించుకుంటారని, మారిషస్‌లో సెలవు దినంగా ఉందని చెప్పారు.



## ప్రపంచ తెలుగు మహాసభల్లో పలువురికి సన్మానం

గుంటూరులోని మూడో ప్రపంచ తెలుగు మహాసభల్లో పలువురు ప్రముఖులను ఘనంగా సన్మానించారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉంటూ తెలుగువారి కోసం సేవలందిస్తున్న పలువురుని పురస్కారాలతో సత్కరించారు. వారణాసిలో నాలుగు తరాలుగా తెలుగు వారికి విశిష్ట సేవలందిస్తున్న వేమూరి వెంకట సుందరశాస్త్రికి పూర్ణ కుంభ పురస్కారం అందజేశారు. అనంతపురానికి చెందిన ప్రవాస భారతీయుడు తాళంకి శ్రీధర్ చేస్తున్న సేవలను గుర్తించి ఆయనకి పూర్ణకుంభ పురస్కారం అందజేశారు. శాసనసభ సభాపతి అయ్యన్నపాత్రుడు చేతుల మీదుగా వీరు పురస్కారాలు అందుకున్నారు. . తెలుగు మహాసభల సందర్భంగా మారిషస్ అధ్యక్షుడు ధరమ్ బీర్ గోకుల్‌కు ఆంధ్ర సారస్వత పరిషత్ భారతమిత్ర అవార్డును ప్రకటించింది. ఈ అవార్డును ఉత్తరాఖండ్ ఆదిశంకరాచార్య పీఠం ఉత్తరాధికారి, గజల్ శ్రీనివాస్ అవార్డును అందజేశారు.

# సచిన్ రికార్డుకు చేరువలో రూట్




యాషెస్ 2025 ఐదవ టెస్టులో సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ (ఎస్సిజి)లో అర్ధ సెంచరీ సాధించడం ద్వారా జో రూట్ సచిన్ టెండూల్కర్ రికార్డుకు చేరువయ్యాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మ్యాచ్ మొదటి రోజున తన 67వ టెస్ట్ అర్ధ సెంచరీని నమోదు చేశాడు. ఇంగ్లండ్ జట్టుకు ప్రారంభం తడబాటుగా ఉంది, 13వ ఓవర్ ముగిసే సమయానికి వారు 57/3 స్కోరుతో నిలిచారు.అయితే, రూట్ మరియు బ్రూక్ నాలుగో వికెట్కు పటిష్టమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పి, వికెట్లు పడకుండా అడ్డుకున్నారు. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచిపోయే ముందు నాలుగో వికెట్కు 154 పరుగులు జోడించారు. ఈ ఇద్దరూ కొన్ని ఉత్కంఠభరితమైన పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ, వారి అజేయ భాగస్వామ్యం ఆట సాగే కొద్దీ ఇంగ్లండ్కు విషయాలను సులభతరం చేసింది.ఈ భాగస్వామ్యంలో రూట్ 103 బంతుల్లో ఎనిమిది బౌండరీలతో సహా 72 పరుగులు చేశాడు. ఈ క్రమంలో, టెస్ట్ క్రికెట్లో అత్యధిక అర్ధ సెంచరీల సచిన్ టెండూల్కర్ రికార్డు దిశగా అతను ఒక అడుగు వేశాడు. టెండూల్కర్ సుదీర్ఘ ఫార్మాట్లో 68 అర్ధ సెంచరీలు సాధించగా, 35 ఏళ్ల రూట్ టెస్ట్ క్రికెట్లో తన 67వ అర్ధ సెంచరీని నమోదు చేశాడు. నాలుగో వికెట్ భాగస్వామ్యంలో కీలక పాత్ర పోషించిన బ్రూక్ ప్రస్తుతం 78 పరుగులతో బ్యాటింగ్ చేస్తున్నాడు.గత మ్యాచ్తో పోలిస్తే ఇంగ్లండ్ మరియు ఆస్ట్రేలియా జట్లు తమ స్క్వాడ్లో ఒక్కో మార్పు చేశాయి. ఇంగ్లండ్ తరఫున గస్ అట్కిన్సన్ స్థానంలో మాథ్యూ పాట్స్ రాగా, ఆస్ట్రేలియా జట్టులో జై రిచర్డ్సన్ స్థానంలో బ్యూ వెబ్స్టర్ను తీసుకున్నారు.1888 తర్వాత తొలిసారిగా స్పిన్నర్ లేకుండా ఆడుతున్న ఆస్ట్రేలియా పిచ్ స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుని, రెండు జట్లు కూడా తమ ప్లేయింగ్ ఎలెవన్లో స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండా బరిలోకి దిగాయి. 1888 తర్వాత సిడ్నీ క్రికెట్ గ్రౌండ్లో ఆస్ట్రేలియా స్పెషలిస్ట్ స్పిన్నర్ లేకుండా ఆడటం ఇదే తొలిసారి.



# దేశీయ క్రికెట్కు విలువ లేదా?



సాధారణంగా ఏ దేశ క్రికెట్లో అయినా దేశవాలీ ప్రదర్శనల ఆధారంగా ఆటగాళ్లకు జాతీయ జట్టు అవకాశాలు వస్తుంటాయి. అయితే ప్రస్తుతం భారత్లో పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. దేశవాలీ టోర్నీల్లో శతక్కొట్టుడు కొట్టి, పరుగుల వరద పారించినా జాతీయ జట్టు అవకాశాలు రావు. బ్యాటింగ్ ఆధిపత్యం నడుస్తున్న జమానాలో చచ్చీ చెడి వికెట్లు తీసినా పట్టించుకునే నాథుడే లేడు. తాజాగా న్యూజిలాండ్తో వన్డే సిరీస్ కోసం ఎంపిక చేసిన భారత జట్టును చూస్తే ఈ విషయం సుస్పష్టమవుతుంది. ప్రస్తుతం దేశంలో దేశవాలీ వన్డే టోర్నీ విజయ్ హజారే ట్రోఫీ జరుగుతుంది. ఈ టోర్నీలో కర్ణాటక ఆటగాడు దేవదత్ పడిక్కల్ 5 మ్యాచ్లో ఏకంగా నాలుగు సెంచరీలు చేశాడు. అయినా అతనికి టీమిండియాలో చోటు దక్కలేదు.మరో యువ బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ పరిస్థితి కూడా ఇంచుమించు ఇదే. లిస్ట్–ఏ ఫార్మాట్లో ఇతగాడు ఇరగదీస్తాడు. తాజాగా విజయ్ హజారే ట్రోఫీలోనూ ఓ సెంచరీ చేశాడు. అయినా ఇతనికి కూడా టీమిండియాలో చోటు దక్కలేదు. రుతురాజ్ విషయంలో మరింత విడ్డూరమైన విషయం ఏంటంటే.. ఇటీవల జరిగిన సౌతాఫ్రికా వన్డే సిరీస్లో అద్భుతమైన సెంచరీ చేసినా మొండిచెయ్యే ఎదురైంది.అద్భుత ప్రదర్శనలు చేస్తున్న మరో ఆటగాడు ధృవ్ జురెల్. ఇతగాడు కూడా విజయ్ హజారే ట్రోఫీలో చెలరేగిపోతున్నాడు. మరో యంగ్ బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ పరిస్థితి కూడా ఇదే. తాజాగా జరిగిన ఓ మ్యాచ్లో సుడిగాలి శతకం బాదాడు. వీహెచ్టీలో సత్తా చాటుతున్న దేశీయ టాలెంట్ గురించి అయితే చెప్పక్కర్లేదు. అనామక బ్యాటర్లు అద్భుతంగా రాణిస్తూ సెంచరీల మీద సెంచరీలు చేస్తున్నారు. కాస్తోకూస్తో అనుభవం ఉండి, గుర్తింపు ఉన్న ఆటగాళ్లకే అవకాశాలు లేనప్పుడు వీరు టీమిండియా బెర్తు ఆశించడం అత్యాశే అవుతుంది.బౌలింగ్ విషయానికొస్తే.. బ్యాటర్లు రాజ్యమేలే జమానాలో చచ్చీ చెడీ వికెట్లు తీస్తున్న టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీకి సెలెక్టర్లు మరోసారి మొండిచెయ్యి చూపారు. షమీ పూర్తి ఫిట్నెస్తో అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నా, సెలెక్టర్లు అతన్ని కరుణించడం లేదు. షమీ విషయంలో ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతుందన్నది జగమెరిగిన సత్యం.దేశవాలీ టోర్నీల్లో అద్భుతమంగా రాణిస్తూ టీమిండియా బెర్తు దక్కించుకోలేకపోతున్న షమీ లాంటి బౌలర్లు చాలామంది ఉన్నారు. ఉత్తర్ప్రదేశ్ స్పిన్నర్ జీషన్ అన్సారీ, మహారాష్ట్ర పేసర్ రామకృష్ణ ఘోష్, ఆంధ్రప్రదేశ్ మీడియం పేసర్ సత్యనారాయణ రాజు లాంటి వారు ప్రస్తుతం జరుగుతున్న వీహెచ్టీలో చెలరేగి బౌలింగ్ చేస్తున్నా, టీమిండియా బెర్త్ దక్కలేదు.ఇక్కడ ఓ ప్రశ్న ఉత్పన్నమవ్వవచ్చు. ఉన్నది 11 బెర్తు, ఎంతమందికి అవకాశాలు ఇస్తారని చాలామంది అడగవచ్చు. ఈ ప్రశ్నకు ఎవరి వద్ద సమాధానం ఉండదు. అయితే ఇలా జరుగుతూపోతే మాత్రం దేశీయ క్రికెట్లో సత్తా చాటాలన్న తపన ఆటగాళ్లలో చచ్చిపోయే ప్రమాదం ఉంది. ఏదైనా ప్రత్యామ్నాయం చూపకపోతే దేశీయ క్రికెట్కు విలువే లేదు. ఇప్పటికే దేశీయ క్రికెట్ నామమాత్రంగా మారిందని విశ్లేషకులు అనుకుంటున్నారు. ఎవరి దృష్టిలోనో పడి, ఐపీఎల్ అవకాశాలు వస్తే.. వచ్చి అక్కడ కూడా రాణిస్తేనే టీమిండియా అవకాశాలు వస్తాయన్నది జగమెరిగిన సత్యం.ఇలా ఐపీఎల్ ప్రదర్శనల ఆధారంగా టీమిండియా బెర్త్ దక్కించుకోవడమన్నది అందరికీ సాధ్యపడదు. ఏదో హర్షిత్ రాణా లాంటి వారిని మాత్రమే ఇలాంటి అదృష్టాలు వరిస్తాయి. హర్షిత్ రాణా ప్రస్తావన వచ్చింది కాబట్టి ఈ విషయాన్ని చర్చించక తప్పదు. ప్రస్తుతం వీహెచ్టీలో రాణిస్తున్న పేస్ బౌలర్లు హర్షిత్కు ఏ విషయంలో తీసిపోతారు. వారికంటే హర్షిత్కు ఉన్న అదనపు అర్హతలు ఏంటి..? దీనికి సమాధానం భారత సెలెక్టర్ల వద్ద కానీ, టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ వద్ద కానీ ఉండదు. మొత్తంగా దేశీయ క్రికెట్కు విలువే లేకుండా సగటు భారత క్రికెట్ అభిమాని అభిప్రాయం.

# టీ20 వరల్డ్ కప్కు బంగ్లాదేశ్కు భారత్ నో



బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ) ఆదివారం జరిగిన సమావేశం తర్వాత టీ20 ప్రపంచ కప్ కోసం జట్టు భారత్కు వెళ్లకూడదని నిర్ణయించిందని బంగ్లాదేశ్ యువజన, క్రీడా సలహాదారు ఆదివారం ధృవీకరించారు. బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహమాన్ను ఐపీఎల్ నుండి తప్పించిన నేపథ్యంలో, తమ మ్యాచ్లను భారత్ నుండి శ్రీలంకకు మార్చాలని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ)కి ఒక లేఖ పంపినట్లు కూడా ఆయన తెలిపారు.ꞔప్రపంచ కప్ ఆడటానికి బంగ్లాదేశ్ భారత్కు వెళ్లదు, ఈ రోజు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ఈ నిర్ణయం తీసుకుంది. భారత క్రికెట్ బోర్డు యొక్క తీవ్ర మతతత్వ విధానాల నేపథ్యంలో తీసుకున్న ఈ నిర్ణయాన్ని మేము స్వాగతిస్తున్నాము,ꞔ అని బంగ్లాదేశ్ యువజన, క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ తన ఫేస్బుక్ పోస్ట్లో రాశారు.గత నెల అబుదాబిలో జరిగిన వేలంలో బిడ్డింగ్ యుద్ధం తర్వాత రూ. 9.20 కోట్లకు కొనుగోలు చేసిన బంగ్లాదేశ్ ఎడమచేతి వాటం పేసర్ను, షారుఖ్ ఖాన్ సహ యాజమాన్యంలోని ఐపీఎల్ ఫ్రాంచైజీ కోల్కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బీసీసీఐ ఆదేశాల మేరకు విడుదల చేసింది.శనివారం అంతకుముందు, ఆసిఫ్ నజ్రుల్ మాట్లాడుతూ, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్లో ఆడేందుకు భారత్కు వెళ్లేటప్పుడు బంగ్లాదేశ్ జాతీయ జట్టు సురక్షితంగా భావించలేదని అన్నారు.ꞔక్రీడా మంత్రిత్వ శాఖకు బాధ్యత వహించే సలహాదారుగా, ఈ మొత్తం విషయాన్ని లిఖితపూర్వకంగా తెలియజేసి, ఐసీసీకి వివరించాలని నేను క్రికెట్ కంట్రోల్ బోర్డును ఆదేశించాను. ఒక బంగ్లాదేశ్ క్రికెటర్ ఒప్పందం ఉన్నప్పటికీ భారతదేశంలో ఆడలేకపోతే, అప్పుడు బంగ్లాదేశ్ జాతీయ జట్టు ప్రపంచ కప్ ఆడటానికి భారత్కు వెళ్లేటప్పుడు సురక్షితంగా భావించలేదని బోర్డు స్పష్టం చేయాలి,ꞔ అని ఆయన తన ఫేస్బుక్ పేజీలో రాశారు.ꞔబంగ్లాదేశ్ ప్రపంచ కప్ మ్యాచ్లను శ్రీలంకలో నిర్వహించాలని అధికారికంగా అభ్యర్థించాలని కూడా నేను బోర్డును ఆదేశించాను,ꞔ అని ఆయన ఇంకా రాశారు. బంగ్లాదేశ్ నాలుగు లీగ్ మ్యాచ్లు కోల్కతాలో వెస్టిండీస్తో (ఫిబ్రవరి 7), ఇటలీతో (ఫిబ్రవరి 9), ఇంగ్లాండ్తో (ఫిబ్రవరి 14) జరగనున్నాయి, ఆ తర్వాత చివరి మ్యాచ్ ముంబైలో నేపాల్తో (ఫిబ్రవరి 17) జరగనుంది.నెలల క్రితం కుదిరిన అవగాహన ప్రకారం, భారత్ తన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో ఇప్పటికే శ్రీలంకలోని ఒక తటస్థ వేదికలో ఆడనుంది. భారత్, బంగ్లాదేశ్ మధ్య ఖఅస్త్రవం సంబంధాల కారణంగా ఈ రెండు దేశాల మధ్య మ్యాచ్ కూడా ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొనే అవకాశం ఉంది.అనేక మంది విద్యార్థులు మరణించిన ఆందోళనల సమయంలో జరిగిన ప్రాణాంతక అణచివేతలో తన పాత్ర ఉందనే ఆరోపణలపై మాజీ ప్రధాని షేక్ హసీనాకు ఒక ట్రిబ్యునల్ మరణశిక్ష విధించిన తర్వాత ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. కెకెఆర్ను రెహమాన్ను విడుదల చేయమని ఆదేశించడానికి గల ప్రస్తుత రాజకీయ పరిస్థితిని బిసిసిఐ స్పష్టంగా ఎత్తి చూపకపోయినా. చుట్టూ జరుగుతున్న దాని వల్ల ఈ చర్యకు దారితీసిందని వారు పేర్కొన్నారు. హసీనా బహిష్కరణకు గురైనప్పటి నుండి హిందువులు హింసాత్మక దాడులకు గురవుతున్నారు. బంగ్లాదేశ్లో ఐపిఎల్ ప్రసారం నిలిపివేయబడుతుందా?బంగ్లాదేశ్లో ఐపిఎల్ ప్రసారం నిలిపివేయబడిందని నిర్ధారించుకోవాలని బంగ్లాదేశ్ సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ (ఐ అండ్ బి) సలహాదారుని కోరినట్లు నజ్రుల్ చెప్పారు. ꞔబంగ్లాదేశ్లో ఐపిఎల్ ప్రసారం కూడా నిలిపివేయబడిందని నిర్ధారించుకోవాలని నేను సమాచార మరియు ప్రసార సలహాదారుని అభ్యర్థించాను.ꞔబంగ్లాదేశ్ క్రికెట్, క్రికెటర్లు లేదా బంగ్లాదేశ్ను అవమానించే ఏ పరిస్థితిని మేము ఎట్టి పరిస్థితుల్లోనూ సహించము. ꞔదాస్యం చెప్పిన రోజులు ముగిశాయిꞔ అని ఆయన అన్నారు. ఢాకాలో జరిగిన మాజీ ప్రధాని ఖలీదా జియా అంత్యక్రియలకు భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరైన తర్వాత పరిస్థితులు ఇంత మలుపు తిరిగాయని బిసిబి కారిడార్లలో కొంత అపనమ్మకం ఉంది.ꞔసానుకూల భావన ఉన్నందున బిసిబి భారత బంగ్లాదేశ్ పర్యటన షెడ్యూల్ను ప్రకటించింది, కానీ ఇప్పుడు ముస్తాఫిజుర్ ఒప్పందం ఎందుకు రద్దు చేయబడిందనే దానిపై భారత బోర్డు నుండి అధికారిక నిర్ధారణ పొందాలిꞔ అని బిసిబి వర్గాలు పిటిఐకి తెలిపాయి.ꞔఇప్పటివరకు బిసిబి అధికారికంగా బిసిబికి ఏమీ తెలియజేయలేదు. అధికారిక కమ్యూనికేషన్ తర్వాత మాత్రమే బిసిబి తదుపరి చర్యను నిర్ణయిస్తుందిꞔ అని ఆ వర్గాలు తెలిపాయి.

# హెచ్ ఐ ఎల్లో డ్రాగన్స్ శుభారంభం



హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్) పురుషుల విభాగంలో నిరుటి రన్నరప్ హైదరాబాద్ తుఫాన్స్ ఆట ఈ సీజన్లో ఓటమితో మొదలైంది. టోరీ?నలో తమిళనాడు డ్రాగన్స్ శుభారంభం చేసింది. శనివారం హోరాహోరీగా జరిగిన తొలి మ్యాచ్లో డ్రాగన్స్ షూటౌట్లో 4ఉ2తో హైదరాబాద్ తుఫాన్స్ను గెలుపొందింది. తమిళనాడు గోల్కీపర్ ప్రిన్స్ దీప్ సింగ్ షూటౌట్లో పాదరసంలా స్పందించాడు. దీంతో హైదరాబాద్ స్ట్రయికర్లు కొట్టిన రెండు గోల్స్ను సమర్థంగా అడ్డుకొని తమిళనాడును గెలిపించాడు. అతని ప్రదర్శన వల్లే డ్రాగన్స్ ఒక బోనస్ పాయింట్ను కూడా పొందింది. అంతకుముందు నిరీ?ఇత సమయం ముగిసే సమయానికి 3ఉ3తో స్కోరు సమమైంది. హైదరాబాద్ స్ట్రయికర్ అమన్దీప్ లక్రా (12, 18వ నిమిషాల్లో) రెండు గోల్స్తో రాణించినా... చివరకు ఫలితం నిరాశపరిచింది. ఆట మొదలైన నాలుగు నిమిషాలకే తమిళనాడు బోణీ కొట్టింది. ఉత్తమ్ సింగ్ (4వ ని.) గోల్ కొట్టి జట్టును ఆధిక్యంలో నిలిపాడు. తర్వాత మరో ఐదు నిమిషాలకే థామస్ సార్జెంట్ (9వ ని.) గోల్ చేయడంతో డ్రాగన్స్ ఆధిక్యం కాస్తా 2ఉ0తో రెట్టింపైంది. అయితే కేవలం మూడు నిమిషాల వ్యవధిలోనే హైదరాబాద్ ఈ ఆధిక్యానికి గండి కొట్టింది. అమన్దీప్ (12వ ని.) గోల్ చేయడంతో తుఫాన్స్ 1ఉ2తో తొలి క్వార్టర్ను ముగించింది. మళ్లీ రెండో క్వార్టర్ మొదలైన మూడు నిమిషాలకే అతనే గోల్ సాధించి స్కోరును 2ఉ2తో సమం చేశాడు. తర్వాత మూడో క్వార్టర్లో తమిళనాడు తరఫున కార్తీ సెల్వం (32వ ని), హైదరాబాద్ జట్టులో ఆర్థర్ డి స్లూవెర్ (37వ ని.) చెరో గోల్ చేయడంతో ఈ క్వార్టర్లోనూ ఇరుజట్లు 3ఉ3తో సమవుజ్జీలుగా నిలిచాయి. ఆఖరి క్వార్టర్లో ఇటు తుఫాన్స్, అటు డ్రాగన్స్ గోల్ కోసం చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. దీంతో ఫలితం తేల్చేందుకు పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇందులో 4ఉ2తో పైచేయి సాధించిన డ్రాగన్స్ తొలి మ్యాచ్లోనే బోణీ కొట్టింది. నేడు జరిగే తొలి మ్యాచ్లో సూర్మ హాకీ క్లబ్తో శ్రాచి బెంగాల్ టైగర్స్... రెండో మ్యాచ్లో కళింగ లాన్సర్స్తో రాంచీ రాయల్స్ తలపడతాయి.పెనాల్టీ కార్నర్ను గోల్గా మలిచింది. సూర్మ 1ఉ0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ మరుసటి నిమిషంలోనే పైపర్స్ లోరా రియెరా (13వ ని.) గోల్ స్కోరు 1ఉ1తో సమం చేసింది. ఆ తర్వాత పైపర్స్ క్రీడాకారిణిలు జ్యోతి సింగ్ (18వ ని.), సునెలిత టొప్పో (58వ ని.) చెరో ఫీల్డ్ గోల్ చేసి ఎస్జీ పైపర్స్ను గెలిపించారు. రాంచీ: మహిళల హాకీ ఇండియా లీగ్ (హెచ్ఐఎల్)లో సూర్మ హాకీ క్లబ్ పేలవ ప్రదర్శన కొనసాగుతోంది. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్లాడిన సూర్మ అమ్మాయిల జట్టు అన్నింటా ఓటమినే మూటగట్టుకుంది. శనివారం జరిగిన తాజా పోరులో సూర్మ హాకీ క్లబ్ 1ఉ3తో ఎస్జీ పైపర్స్ చేతిలో పరాజయం చవిచూసింది.తర్వాత మూడో క్వార్టర్లో తమిళనాడు తరఫున కార్తీ సెల్వం (32వ ని), హైదరాబాద్ జట్టులో ఆర్థర్ డి స్లూవెర్ (37వ ని.) చెరో గోల్ చేయడంతో ఈ క్వార్టర్లోనూ ఇరుజట్లు 3ఉ3తో సమవుజ్జీలుగా నిలిచాయి. ఆఖరి క్వార్టర్లో ఇటు తుఫాన్స్, అటు డ్రాగన్స్ గోల్ కోసం చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. దీంతో ఫలితం తేల్చేందుకు పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇందులో 4ఉ2తో పైచేయి సాధించిన డ్రాగన్స్ తొలి మ్యాచ్లోనే బోణీ కొట్టింది. నేడు జరిగే తొలి మ్యాచ్లో సూర్మ హాకీ క్లబ్తో శ్రాచి బెంగాల్ టైగర్స్... తొలి క్వార్టర్లోనే సూర్మ క్లబ్ ప్లేయర్ పెన్ని స్క్విబ్ (12వ ని.) పెనాల్టీ కార్నర్ను గోల్గా మలిచింది. సూర్మ 1ఉ0తో ఆధిక్యంలోకి వెళ్లింది. కానీ మరుసటి నిమిషంలోనే పైపర్స్ లోరా రియెరా (13వ ని.) గోల్ స్కోరు 1ఉ1తో సమం చేసింది. ఆ తర్వాత పైపర్స్ క్రీడాకారిణిలు జ్యోతి సింగ్ (18వ ని.), సునెలిత టొప్పో (58వ ని.) చెరో ఫీల్డ్ గోల్ చేసి ఎస్జీ పైపర్స్ను గెలిపించారు. నేడు (ఆదివారం) జరిగే మ్యాచ్లో శ్రాచి బెంగాల్ టైగర్స్తో రాంచీ రాయల్స్ తలపడుతుంది.

# డెర్బీలో బార్కా విజయం



డాని ఓల్మో మరియు రాబర్ట్ లెవాండోవ్స్కీ చివరి గోల్స్ చేయడంతో బార్సిలోనా శనివారం ఎస్పాన్యోల్తో జరిగిన మ్యాచ్లో 2–0 తేడాతో విజయం సాధించి లా లిగాలో ఏడు పాయింట్ల ఆధిక్యంలో నిలిచింది. ఛాంపియన్స్ తమ నగర ప్రత్యర్థుల కంటే ఎక్కువగా రాణించారు మరియు 86వ నిమిషంలో ఓల్మో ఇంటిదారి పట్టే ముందు తన మాజీ జట్టుతో జరిగిన డెర్బీ పోరులో వారిని నిలబెట్టినందుకు గోల్ కీపర్ జోన్ గార్సియాకు కృతజ్ఞతలు తెలిపారు. బార్కా వరుసగా తొమ్మిదవ లీగ్ విజయాన్ని సాధించడంతో పాటు వరుసగా ఐదు విజయాలతో ఎస్పాన్యోల్ పరుగును ముగించడంతో ఫెర్మిన్ లోపెజ్ లెవాండోవ్స్కీకి రెండవ గోల్ చేయడంతో ఓల్మో గోల్ సృష్టించాడు. ꞔమనం (లా లిగా కోసం) ఫేవరెట్లా ఉన్నామో లేదో నాకు తెలియదు... కానీ మనం మంచి డైనమిక్లో ఉన్నాము మరియు రియల్ మాడ్రిడ్పై మనకు ఆధిక్యం ఉంది మరియు ఆ ప్రయోజనాన్ని నిలుపుకోవడమే మా లక్ష్యంꞔ అని లోపెజ్ అన్నారు. ఐదవ స్థానంలో ఉన్న మనోలో గొంజాలెజ్ జట్టు, =జణజు స్టేడియంలో సాధారణంగా జరిగే స్పైకీ పోరు నుండి కనీసం ఒక పాయింట్ను పొందే అర్హత కలిగి ఉంది, ఇద్దరు బార్కా ప్రత్యామ్నాయాల నుండి చివరి గోల్స్ సాధించడానికి ముందు.ఆదివారం జరిగిన మ్యాచ్లో రియల్ బెటిస్తో జరిగిన మ్యాచ్లో రెండవ స్థానంలో నిలిచిన రియల్ మాడ్రిడ్ జట్టు ఆతిథ్యం ఇచ్చింది.30 సంవత్సరాలకు పైగా వేసవిలో బార్కాకు బయలుదేరిన తొలి ఆటగాడిగా ఎస్పాన్యోల్ అభిమానులు గార్సియాకు ప్రత్యేకించి ప్రతికూల స్వాగతం పలికారు.బార్కా స్టాపర్ను రక్షించడానికి ఆతిథ్య జట్టు గోల్స్ వెనుక భారీ భద్రతా వలలను వేలాడదీసింది, అభిమానులు ఎలుకల చిత్రాలతో కూడిన బ్యానర్లను అతనిపై ఊపుతూ ఉండగా, ప్రక్షేపకాల నుండి అతనిని రక్షించడానికి ప్రయత్నించారు.ఆగ్రహం మధ్య, గార్సియా రెండు కీలకమైన మొదటి అర్ధభాగం జోక్యాలను చేశాడు, ఇది విరామ సమయంలో జట్లను సమం చేసింది.ꞔజోన్ అద్భుతమైనవాడు, గొప్ప గోల్ కీపర్. తన పాత అభిమానులతో ఆడుతూ, అతను గొప్ప ఆటను ఆడాడు మరియు క్లీన్ షీట్ పొందాడుꞔ అని ఓల్మో మోవిస్టార్తో అన్నారు.ꞔఅతను మాకు చాలా ఇస్తాడు – అతను మాకు దానిని ఇస్తున్నాడు మరియు అతను మాకు చాలా ఎక్కువ ఇస్తాడు, నాకు ఖచ్చితంగా తెలుసు.ꞔ– సబ్స్ సెటిల్ గేమ్ –ఉద్రిక్తమైన మొదటి అర్ధభాగంలో కొన్ని స్పష్టమైన అవకాశాలు ఉన్నాయి, బార్కా దాడులు ప్రమాదకరంగా మారడానికి ముందు తగ్గించబడ్డాయి మరియు ఉత్తమ ఓపెనింగ్లు ఎస్పాన్యోల్కు పడిపోయాయి.బార్కా హై లైన్ వెనుక స్ట్రైకర్ రాబర్టో ఫెర్నాండెజ్ వన్–ఆన్–వన్ గా వచ్చాడు, కానీ గార్సియా అతని షాట్ను బ్లాక్ చేసి, తన సహచరుడు గెరార్డ్ మార్టిన్ను పెరే మిల్లా ఫాలో–అప్లోకి నెట్టడం ద్వారా అద్భుతంగా మెరుగుపరిచాడు.తర్వాత గార్సియా మిల్లా హెడర్ను దూరంగా ఉంచడానికి అద్భుతమైన సేవ్ చేశాడు, అది అతని నెట్ వెనుకకు వెళ్లే అవకాశం ఉన్నట్లు అనిపించింది.గత సీజన్లో గోల్ కీపర్ అద్భుతమైన ప్రదర్శనలు ఎస్పాన్యోల్ను అగ్రస్థానంలో నిలబెట్టడానికి సహాయపడ్డాయి, కానీ ఛాంపియన్లు వచ్చినప్పుడు, అతను నగరం అంతటా అరుదుగా తీసుకునే కదలికను చేశాడు.గార్సియా స్థానంలో వచ్చిన మార్కో డిమిట్రోవిక్ రెండవ అర్ధభాగం ప్రారంభంలో జూల్స్ కౌండే హెడర్ నుండి చక్కని సేవ్ చేశాడు. సేఫ్కి నెట్టాడు.కౌండే లైన్ నుండి నిష్క్రమించాడు మరియు ఎస్పాన్యోల్ హన్సి ఫ్లిక్ జట్టును ఇబ్బంది పెట్టడంతో గార్సియా ఫెర్నాండెజ్ నియర్–పోస్ట్ డ్రైవ్ను తిప్పికొట్టాడు.

సినిమా

# 2025 టాలీవుడ్ రౌండప్

## 2025లో తెలుగు దర్శకులకు పోటీ ఇచ్చిన కోలీవుడ్ దర్శకులు












**సౌత్ సినిమాలు ఆకట్టుకుంటున్నాయి**

**ప్రతి సంవత్సరం సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో సినిమాలో ఎన్నో సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. ఈ ఏడాది చిన్న బడ్జెట్ నుంచి పెద్ద బడ్జెట్ వరకు వేల సినిమాలు రిలీజ్ అయ్యాయి. అందులో కోలీవుడ్ లోనే దాదాపు 500కి పైగా సినిమాలు వచ్చాయి. ఈ సినిమాల ఆధారంగా, ఉత్తమ కథ, విమర్శల ఆధారంగా ఉత్తమ దర్శకుల జాబితాలో చోటు దక్కించుకున్న వారి గురించి చూద్దాం.**

### లోకేష్ కనగరాజ్ కు స్టార్ ఇమేజ్..

ఈ ఏడాది తమిళ ఇండస్ట్రీ నుంచి దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్నాడు లోకేష్ కనగరాజ్. ఆయన దర్శకత్వంలో రజనీకాంత్ నటించిన కూలీ ఈ ఏడాది అత్యధిక వసూళ్లు సాధించిన తమిళ చిత్రంగా రికార్డు సృష్టించింది. ఇది బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లతో ఇండియన్ సినిమాలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. లోకేష్ నెక్స్ట్ టాలీవుడ్ స్టార్ హీరోతో సినిమా చేసే ప్రయత్నం చేస్తున్నాడు. ఈరకంగా పాన్ ఇండియాకు వెళ్లాలని ప్లాన్.

### అశ్వంత్ మారిముత్తు

తమిళంతో పాటు తెలుగులో కూడా ఈ దర్శకుడు తన ప్రతిభ చూపించాడు. ఓ మై కడవులే చిత్రంతో అశ్వంత్ మారిముత్తు మంచి గుర్తింపు పొందారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన డ్రాగన్ విమర్శకుల ప్రశంసలతో పాటు, బాక్సాఫీస్ వద్ద రూ.152 కోట్లు వసూ లు చేసి 4వ స్థానంలో నిలి చింది.

### కీర్తీశ్వరన్

సూరరై పోట్రుతో దర్శకు డిగా మారిన కీర్తీశ్వరన్ తీసిన డ్యూడ్ యువతను ఆకట్టు కుంది. ప్రేమకథా చిత్రంగా వ చ్చిన ఈ సిని మా రూ.100 కో ట్లు వసూలు చేసి, అత్యధిక వసూళ్ల జాబితాలో 7వ స్థానం పొందింది. ఈ రకంగా కీర్తీశ్వరన్ టాప్ డైరెక్ట ర్లలో స్థానం సంపా దించాడు.

### అభిషన్ జీవింత్

శశికుమార్, సిమ్రాన్ కాంబోలో వచ్చిన టూరిస్ట్ ఫ్యామిలీ కుటుంబ ప్రేక్షకు లను ఆకట్టుకుంది. తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం రూ.90 కోట్లు వసూలు చేసి ఈ ఏడాది ఉత్తమ చిత్రంగా నిలిచింది. ఈసినిమా దర్శకుడు అభిషన్ జీవింత్‌కు కోలీవు డ్‌లో భారీగా డిమాండ్ పెరిగింది. టాలీవుడ్ నుంచి కూడా నానీ అతనికి అవకాశం ఇచ్చాడని టాక్.

### రాజేశ్వర్ కాళీసామి

ఈ జాబితాలో తర్వాతి స్థానంలో కుటుంబస్థన్ దర్శకుడు రాజేశ్వర్ కాళీసామి ఉన్నారు. మధ్యతరగతి జీవితం ఆధారంగా తీసిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలతో పాటు, బాక్సాఫీస్ వద్ద మంచి విజయం సాధించింది.



## సాయిపల్లవిని ఇబ్బంది పెట్టిన ఘటన

దక్షిణాదిన ఎదురేలేని స్టార్‌గా వెలిగిపోతోంది సాయిపల్లవి. వరుసగా బ్లాక్ బస్టర్ హిట్స్‌లో నటిస్తోంది. అసలు జయాపజయాలతో పని లేని నటిగా వరుస అవకాశాలు అందుకుంటోంది. తనదైన నటన, అద్భుత డ్యాన్సింగ్ స్కిల్‌తో ఇప్పటికే పరిశ్రమలోకి వేవ్స్ పంపిన సాయి పల్లవి ఇటీవల వరుసగా పాన్ ఇండియన్ సినిమాల్లో అవకాశాలు అందు కుంటోంది. ముఖ్యంగా నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న 'రామాయణం'లో సీతాదేవి పాత్రలో అవకాశం అందుకుంది ఈ భామ. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ శ్రీరాముడిగా నటిస్తున్నారు. దీంతో పాటు మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ కుమారుడు జునైద్ ఖాన్ సరసన నటించిన రొమాంటిక్ డ్రామా 'మేరే రహో' విడుదలకు సిద్ధమైంది. సాయిపల్లవి మరోసారి క్లాసిక్ మూవీతో ఫ్యాన్స్‌ని అలరించనుంది. అయితే సాయిపల్లవి సిని మాకి 'దురంధర్' బిగ్ బ్రేక్స్ వేసాడని గుసగుస వినిపిస్తోంది. నిజానికి 'మేరే రహే' చిత్రాన్ని గత ఏడాది డిసెంబర్ 12న విడుదల చేయాలని ప్లాన్ చేసారు. కానీ అనూహ్యంగా వాయిదా పడింది. దీనికి కారణం రణ్ వీర్ సింగ్ నటించిన 'దురంధర్' అద్భుతంగా ఆడుతుండటమే. ఈ చిత్రం విడుదలై కొన్ని వారాల పాటు అద్భుత వసూళ్లను సాధించిన సంగతి తెలిసిందే. అదే సమయంలో కార్తీక్ ఆర్యన్ రొమాంటిక్ కామెడీ కూడా విడుదలైంది. దీంతో ఇది సరైన సమయం కాదని భావించి అమీర్‌ఖాన్ బృందం ఈ చిత్రాన్ని తరవాత విడుదల చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. ఆమిర్ ఖాన్ ప్రొడక్షన్స్ నిర్మించిన ఈ చిత్రం ఇప్పుడు 2026 వేసవిలో విడుదల కానుంది. పరిశ్రమలోని ప్రముఖులు జూలై రిలీజ్ సరైన ఆలోచన అని సూచిస్తున్నారు. 'మేరే రహో' మూవీ చిత్రీకరణ సహా పోస్ట్ ప్రొడక్షన్ పూర్తయింది. ఏప్రిల్ 2025 నాటికి టాకీ చిత్రీకరణ ముగిసింది. ఈ ప్రాజెక్ట్ మార్కెటింగ్ బాధ్యతలను స్వయంగా ఆమిర్ ఖాన్ చూసుకుంటున్నారు. ట్రేడ్ ప్రకారం.. రిలీజ్ తేదీని వాయిదా వేయడం వెనక అమీర్ కీలక పాత్ర పోషించారు. డిసెంబర్ చాలా ఒత్తిడితో కూడిన సమయం. దురంధర్ అద్భుతంగా ఆడుతోంది. కార్తీక్ సినిమా కూడా వచ్చింది.

## 2025లో టాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చిన కొత్త దర్శకులు

**కోర్టు' సినిమాతో దర్శకుడి ఈ ఏడాది పరియమైయ్యాడు రామ్ జగదీష్. మార్చిలో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్స్‌ను సాధించడంతో పాటుగా, విమర్శకుల ప్రశం సలూ అందుకుంది. పోక్సో యాక్ట్ నేపథ్యానికి ప్రేమకథను జోడించి, చక్కని సినిమా కథ చెప్పాడు రామ్‌జగదీష్. రోషన్, శ్రీదేవి జంటగా నటించిన ఈ సినిమాలో, ప్రియదర్శి లాయ ర్‌గా మరో ప్రధాన పాత్రలో నటించాడు.**



'లిటిల్‌హార్ట్స్' సినిమాతో దర్శకుడిగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు సాయిమార్తాండ్. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్ మౌళి తనూజ్, శివానీ నాగరంలు ఈ చిత్రంలోని హీరో హీరోయిన్స్ రోల్స్ చేశారు. యూత్‌ఫుల్ లవ్‌స్టోరీగా రూపొందిన ఈ సినిమా నేటి యువతరాన్ని బాగా అలరించింది.

తెలంగాణ నేపథ్యంతో రూపొందిన 'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాతో సాయిలు కంబాటి దర్శకుడిగా తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయం అయ్యాడు. అఖిల్‌రాజ్, తేజస్విరావు ఈ చిత్రంలో హీరో హీరోయిన్లుగా నటించారు. వాస్తవ సంఘటనల ఆధారంగా, ఓ విషాద ప్రేమకథగా ఈ సినిమా కథ తెరకెక్కింది. ఈ కథ ఆడియన్స్‌ను మెప్పించింది

'దండోరా' సినిమాతో మురళీకాంత్ దర్శకుడిగా పరిచయం అయ్యారు. కులవివక్ష, కులాంతర వివాహం వంటి అంశాల నేపథ్యంతో రూపొందిన ఈ సినిమా ఈ డిసెంబరులో విడుదలై, మంచి విజయాన్ని అందుకుంది. శివాజీ, నందు, నవదీన్, రవికృష్ణ, మణికా చిక్కాల, రాధ్య, బింధు మాధవి ఈ చిత్రంలోని ఇతర ప్రధాన పాత్రల్లో నటించారు.

ఆదిసాయికుమార్ హీరోగా నటించిన మైథలాజికల్ థ్రిల్లర్ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు యుగంధర్ ముని. ఈ డిసెంబరులో విడుదలైన ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించింది.

కెర్యాంప్ సినిమాతో ఆడియన్స్‌ను అలరించి, మంచి హిట్ అందుకున్న దర్శకుడు జైన్స్ నాని. కిరణ్ అబ్బవరం, యుక్తీ తరేజా ఈ చిత్రంలోని హీరో హీరోయిన్స్‌గా నటించారు. అయితే జైన్స్ నానికి ఈ చిత్రం దర్శకుడిగా తొలి మూవీ.

శ్రీకాంత్ తనయుడు రోషన్ హీరోగా చేసిన 'ఛాంపియన్' సినిమాతో దర్శకుడి పరియమై, ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశాడు దర్శకుడు ప్రదీప్ అద్వైతం. ఈ చిత్రంతో అనస్వర రాజన్ హీరోయిన్‌గా తెలుగు చిత్రపరిశ్రమకు పరిచయమైయ్యారు.

'ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో' సినిమాతో ఆడియన్స్‌ను అలరించారు దర్శకుడు రాహుల్ శ్రీనివాస్. తిరువీర్, టీనా శ్రావ్య హీరో హీరోయిన్లుగా నటించిన ఈ సినిమా ప్రేక్షకులను మెప్పించింది. విలేజ్ బ్యాక్‌డ్రాప్, రెండు ప్రేమకథల మేళవింపు వంటి అంశాలతో ఈ సినిమాను చక్కగా తీశాడు దర్శకుడు రాహుల్ శ్రీనివాస్

ఇంకా ఈ ఏడాది విడుదలైన 'రామం రాఘవం'తో ధన్‌రాజ్, సిద్దు జొన్నలగడ్డ 'తెలుసు కదా' చిత్రంతో నీరజా కోన, రవితేజ మాస్ జాతరతో భాను భోగవరపు, 'దిల్ రుబా'తో విశ్వకరుణ్, ప్రియదర్శి 'ప్రేమంటే..'తో నవనీత్ శ్రీ రామ్, రాజ్‌తరుణ్ 'పాంచ్ మినార్'తో రామ్ కదు ముల, అల్లరి నరేశ్ '12ఏ రైల్వే కాలనీ' చిత్రంతో నాని కాసరగడ్డ , పతంగ్ సినిమాతో ప్రణీత్ ప్రత్తిపాటి వంటివారు ఈ ఏడాది దర్శకులుగా తెలుగు చలన చిత్ర పరిశ్రమకు దర్శకులుగా పరిచయమై ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేశారు.

## 2026 లో లేడీ సూపర్ స్టార్

గత ఏడాది లేడీ సూపర్ స్టార్ టెస్ట్ అనే ఒకే ఒక్క చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. కానీ ఆ సినిమా అంచనాలు అందుకోలేదు. మాధవన్ , మీరాజాస్మిన్ లాంటి స్టార్లు ఉన్నా? ఎప్పుడు రిలీజ్ అయిందో? ఎప్పుడు థియేటర్ల నుంచి వెళ్లిందో కూడా తెలియదు. అంతకు ముందు ఏడాది కూడా నయనతార బియోండ్ ది ఫెయిరీ టేల్ చిత్రం ఒక్కటే రిలీజ్ అయింది. ఈ సినిమా గురించి జనాలకు తెలియకుండానే నిష్క్రమించింది. ఇలా 2024-25 రెండేళ్ల కాలంలో రెండు సినిమాలతోనే కనిపించింది.



కానీ 2026 లో మాత్రం అన్ని లెక్కలు సరిచేసే ప్రణాళికతోనే బరిలోకి దిగుతుంది.

రెండు..కాదు మూడు కాదు. ఏకంగా తొమ్మిది సినిమాలతో అమ్మడు రప్ఫాడించబోతుంది. ఈ సంక్రాంతికి మనశంకర వరప్రసాద్ గారుతో ఆరంభిస్తుంది. ఇందులో మెగాస్టార్ చిరంజీవికి జోడీగా కనిపిస్తుంది. ఈ సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పాల్సిన పనిలేదు. అనీల్ స్కెచ్ వర్కౌట్ అయిందంటే? బాక్సాఫీస్ వద్ద 500 కోట్లు ఖాయమే. అలాగే పాన్ ఇండియా స్టార్ యశ్ నటిస్తోన్న టాక్సిక్ లో కీలక పాత్ర పోషించింది. ఈ చిత్రాన్ని ఏకంగా గ్లోబల్ స్థాయిలోనే రిలీజ్ చేస్తున్నారు. దీనిలో భాగంగానే కన్నడతో పాటు ఇంగ్లీష్ లోనూ తెరకెక్కించారు. భారీ అంచనాల మధ్య మార్చిలో ఈ సినిమా రిలీజ్ అవుతుంది. ఆ తర్వాత నయన్ ప్రధాన పాత్రలో తెరకెక్కుతోన్న 'ముకుత్తు అమ్మన్ 2' రిలీజ్ అవుతుంది. ఇందులో అమ్మోరు పాత్రలో నయన్ కనిపించనుంది. లేడీ సూపర్ స్టార్ నుంచి రాబోతున్న మరో లేడీ ఓరియేంటెడ్ చిత్రమిది. ఈ సినిమాపై కోలీవుడ్ లో మంచి అంచనాలే ఉన్నాయి. తెలుగులోనూ తప్పక అనువాదమయ్యే చిత్ర మిది. అలాగే 'మన్నాఘాటీ సిన్స్ 1960లోనూ నయన్ లీడ్ రోల్ పోషి స్తోంది. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయింది. త్వరలోనే రిలీజ్ తేదీని ప్రకటిస్తారు.

## 2025 ఫస్ట్ మూవీ ఫ్లాప్ అయినా సెకండ్ మూవీతో హిట్

**పవన్ కళ్యాణ్ తెరపై రెండేళ్ల తర్వాత కనిపిస్తున్నాడంటే ఫ్యాన్స్‌కు పూనకాలే కాదు భారీ అంచనాలుంటాయి. ఓపెనింగ్స్ నుండి కలెక్షన్స్ వరకు తమ హీరో రికార్డ్స్ తిరగరాస్తాడని ఆశగా ఎదురు చూసిన వాళ్ల ఎక్స్పెక్టేషన్స్‌పై దెబ్బేసింది హరి హర వీరమల్లు. డీలా పడిపోయిన అభిమానుల ఆశలకు విత్ ఇన్ టూ మంత్స్‌లో ఊపిరిపోశాడు పవర్ స్టార్. ఓజీతో పాత ఫ్లాప్ లెక్కల్ని సరిచేసిన పవన్.. తన కెరీర్‌లో ఆల్ టైం హయ్యెస్ట్ గ్రాసర్ మూవీగా రికార్డ్ క్రియేట్ చేశాడు. అంతేకాదు..ఈ ఏడాది టాలీవుడ్ హయ్యెస్ట్ గ్రాసర్ చిత్రంగా ఓజీని నిలిపాడు పవన్.**




తన పేరులోని మొదటి అక్షరాన్ని సినిమాలకు పెట్టుకుని హిట్స్ కొట్టడం అలవాటు చేసుకున్నాడు కిరణ్ అబ్బవరం. గత ఏడాది కతో ట్రాక్ ఎక్కిన కిరణ్.. ఈ ఏడాది వచ్చిన దిల్రుబాతో డిజాస్టర్ చూశాడు. మళ్లీ కె సెంటిమెంట్‌నే నమ్ముకుని వచ్చిన కె ర్యాంప్‌తో గట్టెక్కేశాడు ఈ రాయలసీమ కుర్రాడు. ఈ ఏడాది ఫస్టాఫ్‌లో భైరవం ఫ్లాప్ చూసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కూడా సెకండాఫ్‌లో వచ్చిన కిష్కింధపురితో లెక్కలు సరిచేయడమే కాదు.. ఆరేళ్ల పాటు గాడి తప్పిన కెరీర్‌ను పట్టాలెక్కించాడు.

ఏడేళ్ల తర్వాత ఇండస్ట్రీలోకి రీ ఎంట్రీ తీసుకున్న మంచు మనోజ్ హీరోగా కన్నా విలన్‌గా సక్సెస్ అయ్యాడు. భైరవం ఫ్లాప్ అయినా .. మిరాయ్‌తో డాడీ మార్క్ విలనీజాన్ని చూపించి గూస్ బంప్స్ తెప్పించాడు మనోజ్. శంభాలతో సాలిడ్ కంబ్యాక్ ఇచ్చిన ఆది సాయి కుమార్ ఈ ఏడాది షణ్ముఖ్‌తో ఫ్లాప్స్ నుండి గట్టెక్కడమే కాదు.. పుష్కరకాలం తర్వాత ఓ మాసివ్ హిట్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక త్రిగుణ్ కూడా జిగేల్ అనే మూవీతో మెరుపులు చూపించలేకపోయినా.. ఈషాతో ఎట్టకేలకు ఓ సక్సెస్ చూడగలిగాడు. మొత్తానికి ఈ హీరోలందరు.. 2025లో ఫస్ట్ సినిమాతో ఫ్లాప్ మూటగట్టుకున్నప్పటికీ.. సెకండ్ మూవీతో హిట్స్ అందుకుని.. హ్యాపీనెస్‌తో 2026లోకి అడుగు పెడుతున్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044